

మెట్‌పల్లిలో ఆందోళన చేస్తున్న పోస్టల్ ఉద్యోగులు

గ్రామీణ తపాలా ఉద్యోగుల ఆందోళన


- పూర్తిస్థాయి ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్
- 8గంటల పని, పింఛన్ సౌకర్యం కల్పించాలి

- మెట్‌పల్లి/మల్యాల 3

www.andhrajyothy.com

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



20

జగిత్యాల

గురువారం | 17-8-2017



అధికారులు కావలెను...

ప్రజలకు సత్వర సేవలందించాలన్న ఆలోచనతో రాష్ట్ర ప్రభుత్వం నూతన జిల్లాలను ఏర్పాటు చేసి పది నెలలు గడిచింది. వర్క్‌టూ అర్డర్‌పై ఉద్యోగులను పంపింది. ఒక్కొక్కటి చొప్పున రోజుకో కీలక పోస్టు ఖాళీ అవుతోంది. అక్కడున్న అధికారులకే ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగిస్తున్నారు. రేపోమాపో బదిలీలు జరుగుతాయని భావించిన ఉద్యోగులు వర్క్ టూ అర్డర్ పైనే కాలం వెల్లదీస్తున్నారు. కొందరు పని ఒత్తిడి తట్టుకోలేక సెలవులపై వెళ్తున్నారు. ఇంకొందరు బదిలీలు చేయించుకుంటున్నారు. జిల్లాలో కీలక శాఖలకు అధికారులు కరువై సకాలంలో పనులు జరుగక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

- జిల్లాలో కీలక పోస్టులు ఖాళీ
- జిల్లా ఏర్పాటు నుంచి పూర్తిస్థాయి డీఆర్వో లేరు
- ఇన్‌చార్జి జాయింట్ కలెక్టర్‌గా మెట్‌పల్లి సబ్‌కలెక్టర్
- మూడు శాఖల అదనపు బాధ్యతలు మోస్తున్న ఆర్డీఓ
- నేటికీ వర్క్ టూ అర్డర్‌పైనే పని చేస్తున్న ఉద్యోగులు
- పని ఒత్తిడితో ఇబ్బందులు
- సకాలంలో సేవలందక ప్రజల ఇక్కట్లు

ఆంధ్రజ్యోతి, జగిత్యాల

9

ఒకే టీకా రెండు వ్యాధుల నివారణ

ఒకే టీకాతో తట్టు, రుబెల్లా వ్యాధులను నివారించేందుకు గురువారం నుంచి పిల్లలకు ఎంఆర్ టీకా ఇవ్వనున్నారు. 9నెలల నుంచి 15 సంవత్సరాల వయస్సు గల వారికి టీకా తప్పనిసరిగా ఇప్పించాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులు పేర్కొంటున్నారు.

- జిల్లాలో 2,52,193 చిన్నారుల గుర్తింపు
- అందుబాటులో 24,640 ఎంఆర్ వాయిల్స్
- 2,151 టీంలతో ప్రత్యేక శిబిరాలు
- నేటినుంచి తట్టు, రుబెల్లాపై టీకా కార్యక్రమాలు

- జగిత్యాల టౌన్ 9





టీకా మందు

విధుల్లో నిర్లక్ష్యంపై కలెక్టర్ ఆగ్రహం



మధ్యాహ్న భోజనం పరిశీలిస్తున్న కలెక్టర్

- ఇద్దరు ఉద్యోగులను సస్పెండ్ చేయాలని ఆదేశం
- మరో ఇద్దరికి నోటీసులు
- సారంగాపూర్ మండలంలో ఆకస్మిక తనిఖీ

- సారంగాపూర్ 3

గ్రీన్‌డేలో పాల్గొనని అధికారులపై చర్యలు

- పలువురు ఉద్యోగులకు నోటీసులు

20

పాలీహౌస్ వ్యవసాయాన్ని ప్రొత్సహిస్తున్నాం..

● శ్రీధర్‌రావు, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి, రాజన్న సిరిసిల్ల



ఇంటర్వ్యూ

సిరిసిల్ల రూరల్ : జిల్లాలో పాలీహౌస్ వ్యవసాయాన్ని చేయాలని, రైతులను ప్రొత్సహించడంతో పాటు కూరగాయలు, వివిధ పంటలపై అవగాహన కల్పిస్తున్నామని జిల్లా ఉద్యానవనశాఖ అధికారి శ్రీధర్‌రావు ఆంధ్రజ్యోతికి ఇచ్చిన ఇంటర్వ్యూలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 16 పాలీహౌస్ కేంద్రాలు మంజూరు కాగా అందులో 15 ఫాలీహౌస్ కేంద్రాలలో కూరగాయలు, వివిధ రకాల పంటలతో పాటు పూలసాగులను కొనసాగుతున్నాయి. తక్కువ ఖర్చుతో ఏర్పాటు చేసుకునే వాకింగ్ టెన్నల్స్, షెడ్ నెట్ హౌసెస్‌లను ప్రారంభించేందుకు ప్రభుత్వం ప్రణాళికలు తయారు చేసిందని అన్నారు. ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు వచ్చిన వెంటనే జిల్లాకు కేటాయించి టార్గెట్‌ను పూర్తి చేస్తామని పేర్కొన్నారు.

ఆంధ్రజ్యోతి : జిల్లాలో పాలీహౌస్ వ్యవసాయం కొనసాగుతుందా ?

శ్రీధర్‌రావు:జిల్లా వ్యాప్తంగా 17పాలీహౌస్ కేంద్రాలు మంజూరు కాగా అందులో 15 కేంద్రాలు పనిచేస్తున్నాయి. మిగతారెండు నిర్మాణ దశలో ఉన్నాయి.

ఆంధ్రజ్యోతి : పాలీహౌస్‌లలో ఏపంటలను సాగుచేస్తున్నారు ?

శ్రీధర్‌రావు :జిల్లాలో ఏర్పాటు చేసినఫాలీహౌస్ కేంద్రాల్లో జబ్బర, కీరదోస, జక్రీన్‌లతో పాటు వివిధ రకాల పూలసాగు చేస్తున్నారు. జబ్బరసాగు మూడు సంవత్సరాలు ఉంటుంది. కీర దోస ఆరునెలలు, జక్రీన్‌లు నాలుగునెలల పాటుసాగు చేస్తారు.

ఆంధ్రజ్యోతి :పాలీహౌస్ నిర్మాణాలకు సబ్సిడీ అందిస్తున్నారా ?

శ్రీధర్‌రావు : పాలీహౌస్ నిర్మించుకునేందుకు ముందుకు వచ్చే రైతులకు రూ. 25 లక్షల 32 వేల మంజూరు చేస్తారు. ఇందులో ఓసీ, బీసీలకు 75 శాతం సబ్సిడీ ఉండగా ఎస్సీ, ఎస్టీలకు వంద శాతం సబ్సిడీ ఉంటుంది. పావుఎకరం నుంచి పది ఎకరాలు ఉన్న రైతులు అర్హులు.

ఆంధ్రజ్యోతి : పాలీహౌస్‌ల కోసం దరఖాస్తులు వచ్చాయా ?

శ్రీధర్‌రావు: పాలీహౌస్‌ల కోసం దరఖాస్తులు చేసుకోవాలని ప్రభుత్వం ప్రకటించకపోవడంతో రైతులు ఎవరూ కూడా దరఖాస్తులు చేసుకోలేదు. గతసంవత్సరం మంజూరైన ఆరు పాలీహౌస్‌లలో కొన్ని నిర్మాణాలు పూర్తికాలేదు. అవి పూర్తయిన తరువాతనే కొత్తవాటిని మంజూరు చేస్తాం. అవసరమున్న రైతులు పట్టాదారు పాసుపుస్తకం,ఆధార్‌కార్డు, రెండు ఫొటోలతో దరఖాస్తు ఫారాలను పూరించి కార్యాలయంలో అందజేయాలి. గ్రామ సభలో తీర్మానం చేసి ఎంపిక చేస్తాం.

ఆంధ్రజ్యోతి : నిర్మాణాల సామగ్రిని అందిస్తున్నారా ?

శ్రీధర్‌రావు:ప్రభుత్వం పాలీహౌస్‌ల నిర్మాణాల కోసం 12 కంపెనీ లను ఎంపిక చేసింది. రైతులు మంజూరు సమయంలో ఎంపిక చేసిన కంపెనీవాళ్లకు భూమిని చూపించడంతో పాటు భూసార, నీటి పరీక్షలు చేపించాలి. కంపెనీవాళ్లే షెడ్డులను నిర్మించి అందిస్తారు.

ఆంధ్రజ్యోతి : కొత్త పథకాలు ప్రారంభమయ్యాయా ?

శ్రీధర్‌రావు : పాలీహౌస్‌ల నిర్మాణాలకు అధిక వ్యయం అవుతోంది. వాటి స్థానాల్లో తక్కువ ఖర్చుతో షెడ్డులను నిర్మించేందుకు వాకింగ్ టెన్నల్స్, షెడ్ నెట్ హౌస్‌ల పథకాలను ప్రారంభించింది. ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన వెంటనే రైతుల నుంచి దరఖాస్తులను స్వీకరిస్తాం.

కొట్టేయ్.. పర్‌ఫ్యూమ్



- యువతను ఆకర్షిస్తున్న స్ప్రేలు
- మార్కెట్‌లోకి వందల్లో బ్రాండ్‌లు
- స్టేటస్ సింబల్‌గా మారిన పర్‌ఫ్యూమ్స్
- యువతను ఆకట్టుకునే విధంగా కంపెనీల పోటీ



ఆంధ్రజ్యోతి, సిరిసిల్ల : 'పర్‌ఫ్యూమ్ కొట్టు కోవడంతోనే అమ్మాయిలు పరుగున వస్తారు...'.ఇదీ టీవీల్లో వచ్చే ఫేమస్‌యాడ్. ఇంకొన్ని గ్యాస్ లేని స్ప్రేలు మార్కెట్లో యువతను ఆకర్షిస్తున్నాయి. ఇలా మార్కెట్‌లో వందలాది రకాల పర్‌ఫ్యూమ్‌లతో యువతను ఆకట్టుకోవడానికి కంపెనీలు పోటీ పడుతున్నాయి. దానికి అనుగుణంగానే యువకులు కూడా నలుగురిలో ప్రత్యేకంగా, నచ్చే విధంగా ఉండాలనే తాపత్రయంలో పర్‌ఫ్యూమ్‌లపై మొగ్గు చూపుతున్నారు. గతంలో పట్టణాలకే పరిమితమైన పర్‌ఫ్యూమ్‌ల అమ్మకాలు ఇప్పుడు గల్లీల్లో ఉండే దుకాణాల్లో కూడా లభిస్తున్నాయి. అమ్మాయిలు, అబ్బాయిలకు వేర్వేరుగా కూడా పర్‌ఫ్యూమ్ స్ప్రేలు లభిస్తున్నాయి. కాలేజీ యువతనే కాకుండా రోజువారీగా పనిచేసుకునే వారు కూడా పర్‌ఫ్యూమ్‌లపై మొగ్గు చూపుతున్నారంటే ఎంతగా క్రేజ్ పడుతున్నారో అర్థమవుతోంది.

లైఫ్ స్టైల్

పలు రకాల బాడీ స్ప్రేలు....



పర్‌ఫ్యూమ్‌లు చిన్న సైజు నుంచి పెద్ద సైజుల వరకు లభిస్తున్నాయి. రూ.90 నుంచి రూ.500 ధరల్లో మార్కెట్లో దొరుకుతున్నాయి. యాక్స్, పాగ్, డేన్వర్, యంగేజ్, డెలివర్, నిజియా, టెంప్టేషన్ ఫార్క్ ఎవెన్యూ, యాక్టివిటీ, కెఎస్, సంతూర్, ఈవా, లేయర్ షాట్, బొట్లాగర్ల్, గుడ్ మార్నింగ్, సిక్రేట్, రీ బాక్, ఓజోన్, డేవోచ్, థౌంజడ్ ఇలా మార్కెట్‌లోకి యువతను ఆకర్షించే విధంగా పర్ ఫ్యూమ్‌ల అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి. ప్రతి పర్‌ఫ్యూమ్ అమ్మకాల్లో ఐదు నుంచి పదిరకాల వరకు ప్లేవర్స్ లభించడం విశేషం.




ఫర్‌ఫ్యూమ్‌లు



● అన్ని వర్గాలవారు కొనుగోలు చేస్తున్నారు...

- బుస్స పవన్, సూపర్ మార్కెట్



పర్‌ఫ్యూమ్‌లు యువతే కాకుండా అన్నివర్గాల ప్రజలు ప్రస్తుతం కొనుగోలు చేస్తున్నారు. పర్‌ఫ్యూమ్‌ల ధరల విషయంలో ఎక్కువ ఉన్నా జనం వెనుకాడడం లేదు. పర్‌ఫ్యూమ్‌లలో అనేక రకాల ఫ్లేవర్స్‌ను అడుగుతున్నారు. అన్ని రకాల కంపెనీల పర్‌ఫ్యూమ్‌లను అందుబాటులో ఉంచుతున్నాం. ప్రత్యేకంగా యువతకు నచ్చే విధంగా కంపెనీలు కూడా మార్కెట్‌లోకి పర్‌ఫ్యూమ్‌లను విడుదల చేస్తున్నాయి.

పర్‌ఫ్యూమ్ ఉత్సాహాన్ని కలిగిస్తుంది....

- ఎస్‌కె అహ్మద్, ఉద్యోగి



పర్‌ఫ్యూమ్ ఉత్సాహాన్ని కలిగిస్తుంది. పర్‌ఫ్యూమ్ ప్లేవర్స్ అకర్షణీయంగా ఉండడమే కాకుండా ఉత్సాహాన్ని కూడా కలిగిస్తాయి. జనంలోకి వెళ్లినపుడు ప్రత్యేక ఆకర్షణీయంగా ఉంటుంది.

కోరుట్ల సాయి ఆలయ సమాచారం



నిత్య పూజలు:

ప్రతిరోజు ఉదయం గం.5.30 నిమిషాలకు కాగడ హారతి, 6.30కు సాయినాథునికి అభిషేకం, 7.45 నిమిషాలకు ఉదయం హారతి, ఉదయం 8 గంటల నుంచి భక్తులకు దర్శనం, 11.30 నిమిషాలకు మహానివేదన, మధ్యాహ్నం 12 గంటలకు హారతి, సాయంత్రం 6 గంటలకు సంధ్యాహారతి, 6.30 నిమిషాలకు దర్శనం, రాత్రి 8 గంటలకు శేజహారతి

సంవత్సరంలో నిర్వహించే ప్రత్యేక మహోత్సవాలు..

- చైత్ర శుద్ధ నవమి శ్రీరామ నవమి వేడుకలు
- వైశాఖ బహుళ అష్టమి రోజు ఆలయ వార్షికోత్సవం
- ఆషాఢ పౌర్ణమి(గురుపౌర్ణమి)రోజు వ్యాస పౌర్ణమి వేడుకలు
- ఆశ్వీజ శుద్ధ ఏకాదశి(దసరా మరుసటి రోజు) బాబా పుణ్యతిథి
- మార్గశిర పౌర్ణమి రోజు దత్త జయంతి
- మాగ పౌర్ణమి రోజు సత్యనారాయణ స్వామి వ్రతాలు

ఆలయంలో ఆర్జిత సేవలు, టికెట్ల వివరాలు

పల్లకి సేవ - రూ.100, అర్చన - రూ.20
అభిషేకం - 100, శ్రీసత్యనారాయణ స్వామి వ్రతం - రూ.500
సాయిబాబా స్వామి వ్రతము - రూ.500
టెంకాయల ముడుపు, విడుపు -రూ. 200
పెద్ద వాహన పూజ - రూ.150
ద్విచక్ర వాహన పూజ - రూ. 50
ప్రత్యేక దర్శనము - రూ.30

- కోరుట్ల

ఆర్టీసీలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయాలి

● గొట్టె శంకర్, ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడు



ఉద్యోగి వాయిస్

సిరిసిల్ల టౌన్ : రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను వెంటనే భర్తీచేయాలి. ఆర్టీసీ కార్మికులకు ఏప్రిల్ నుంచి రావాల్సిన కొత్త పే స్కేల్‌ను వెంటనే అమలు చేయాలి. కార్మికులకు పనిభారంతో పాటు డిపోలోని అధికారుల ఒత్తిడి రోజురోజుకు పెరుగుతోంది. దీంతో కార్మికులు మానసిక, శారీరక ఒత్తిడిలకు గురవుతున్నారు.కేఎంపీఎల్ పేరిట అధికారులు కార్మికులను వేధిస్తున్నారు. కాంట్రాక్ట్ విధానాన్ని రద్దు చేయాలి. ఖాళీగా ఉన్న ఉద్యోగాలను వెంటనే భర్తీచేసి కార్మికులపై ఒత్తిడి తగ్గించాలి. డబుల్ డ్యూటీలకు డబుల్ వేతనాలు చెల్లించాలి. ఆర్టీసీలోని అద్దె బస్సులను రద్దు చేసి ప్రభుత్వమే కొత్త బస్సులను కొనుగో లు చేసి సంస్థ అభివృద్ధికి పాటుపడాలి. గుర్తింపు ఉన్న కార్మిక సంఘాల నాయకులకు ఆర్టీసీ అధికారులు వత్తాసు పలుకుతున్నారు. గుర్తింపు పొందిన కార్మికసంఘం నాయకులకు డిపో స్థాయి నుంచి మొదలు పెడితే హెడ్ ఆఫీసు వరకు ఆర్టీసీ అధికారులు వత్తాసు పలకడం మంచి పరిణామం కాదు. ఆర్టీసీ అధికారులు కార్మికుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి. పని విధానంలో పక్షపాత ధోరణిని విడనాడి ఆర్టీసీ అభివృద్ధికి కృషి చేయాలి.

విధుల్లో నిర్లక్ష్యంపై కలెక్టర్ ఆగ్రహం



అంగన్‌వాడీ సెంటర్‌ను తనిఖీ చేస్తున్న కలెక్టర్

సారంగాపూర్ : మండలంలో కలెక్టర్ డాక్టర్ శరత్ బుధవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. విధుల్లో నిర్లక్ష్యం వహించిన ఇద్దరు ఉద్యోగులను సస్పెండ్, మరో ఇద్దరికి నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. రంగపేటలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉన్న త పాఠశాలలో చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ కనబరచి ప్రత్యేక తరగతులు సబ్జెక్టుల వారిగా ప్రత్యేక తరగతులు నిర్వహించాలని ఉపాధ్యాయులను కోరారు. డిజిటల్ క్లాస్ నిర్వాహణపై అసహనం వ్యక్తం చేశారు. నెలవారి కార్యచరణ రూపొందించి దాని ప్రకారం తరగతులు చేపట్టాలన్నారు. అనంతరం గ్రామంలో గల అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేశారు. నిర్వాహణపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గర్భిణీలకు పౌష్టికా హారం అందజేయకపోవడం, రికార్డుల నిర్వాహణ సక్రమంగా లేకపోవడం అంగన్‌వాడీ టీచర్‌ను సస్పెండ్ చేయాలని ఆదేశించారు. పిల్లలకు సరఫరా చేస్తున్న కోడిగుడ్లను పరిశీలించారు. అనంతరం గ్రామంలో చేపడుతున్న డబుల్ బెడ్ రూం ఇళ్ల నిర్మాణాలను పరిశీలించి పనుల్లో వేగం పెంచాలన్నారు. అనంతరం సారంగాపూర్ ప్రాథమిక ఆరో గ్య కేంద్రాన్ని తనిఖీ చేసి గైర్హాజరు అయిన సీనియర్ అసిస్టెంట్ పురుషోత్తంను సస్పెండ్ చేయాలని ఆదేశించారు. విధులకు హాజరై ఆరోగ్య కేంద్రంలో లేని ల్యాబ్ టెక్నీషియన్ జలజ, ఏఎన్ఎం విజయలక్ష్మిలతో తాకీదు జారీ చేయల్సిందిగా ఆదేశించారు. మందుల డబ్బాలను రోగులు కూర్చుండే కూర్చీలలో పెట్టడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నిర్వాహణ సక్రమంగా ఉండాలని ఆరోగ్య కేంద్రంలో మొక్కలు నాటి పరిశుభ్రతను పాటించాలని కమ్యూనిటీ హెల్త్ ఆర్గనైజర్‌ను అడిగి తెలుసుకున్నారు. అలాగే కస్తూర్బా బాలికల పాఠ శాలకు వెళ్లి విద్యార్థులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు పట్టుదల, ఏకాగ్రతతో చదవాలని లక్ష్యం ఉన్నతంగా ఏర్పరచు కుని లక్ష్యసాధన కోసం నిరంతరం కృషి చేయాలని విద్యార్థులకు సూచించారు. పాఠశాల ఆవరణలో మొక్కలు నాటాలని కోరారు.

అంగన్‌వాడీ కార్యకర్తల ఇష్టారాజ్యం

- విధులకు డుమ్మా - తెరచుకోని కేంద్రం
- పట్టించుకోని అధికారులు

గొల్లపల్లి : గొల్లపల్లి మండలంలోని పలువురు అంగన్‌వాడీ కార్యకర్తలు ఆడిందే ఆట పాడిందే పాటగా కొనసాగుతుంది. విధులు సక్రమంగా నిర్వహించకుండా కేంద్రాలను, చిన్నారులను గాలికొదిలేసి తమ సొంత పనుల్లో నిమగ్నమవుతున్నారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తూ ఇష్టారాజ్యాంగా వ్యవహరిస్తున్నారు. సంబంధిత ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపంతోనే కార్యకర్తలు కేంద్రాలను మూసివేసి సొంత పనులపై వెళ్తూ విధులకు యథేచ్ఛగా డుమ్మా కొడుతున్నప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోవటం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. దీంతో చిన్నారులు ప్రీ ప్రైమరీ విద్యకు దూరమవుతున్నారనే ఆరోపణలతో పాటు ప్రభుత్వ ఆశయానికి తూట్లు పొడుస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గొల్లపల్లి మండలం మల్లన్నపేట గ్రామంలో స్త్రీ శిశు మహిళ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కోడ్ నెం. 217 అనే నెంబర్ గల అంగన్‌వాడీ కేంద్రంను బుధవారం కార్యకర్త, ఆయాలు మూసివేసి తమ సొంత పనులపై వెళ్లడంతో రోజంతా కేంద్రం మూసివేసి తాళం వేలాడుతూ కనిపించింది. తరచుగా ఇలాంటి సంఘటనలు చోటుచేసుకుంటున్న సంబంధిత అధికారులు పట్టించుకోవటం లేదని చిన్నారుల తల్లిదండ్రులు వాపోతున్నారు. ఇదే కాకుండా మండలంలోని పలు అంగన్‌వాడీ కేంద్రాల కార్యకర్తలు సమయపాలన పాటించటం లేదని, ఉదయం వచ్చి మధ్యాహ్నం వరకే కేంద్రాలను మూసివేసి చేతులు దులుపుకుంటున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. సంబంధిత అధికారులు చర్యలు చేపట్టి కేంద్రాలను సక్రమంగా నిర్వహించేలా చూడాలని గ్రామస్థులు కోరుతున్నారు.



తిర్మలాపూర్‌లో తెరచుకోని అంగన్‌వాడీ కేంద్రం



మల్లన్నపేటలో తాళం వేసి ఉన్న అంగన్‌వాడీ క్రేందం

శాఖాపరమైన చర్యలు తీసుకుంటాం..



అంగన్‌వాడీ కేంద్రంను మూసి వేసి విధులకు డుమ్మా కొట్టిన కేంద్రం నిర్వాహకులపై శాఖ పరమైన చర్యలు తీసుకుంటాం. కార్యకర్త, ఆయాగాని ఏలాంటి ముందస్తు సమాచారం ఇవ్వలేదు. లీవ్ కూడా పెట్టలేదు. కార్యకర్తలు విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం.

- ఐసీడీఎస్ సూపర్‌వైజర్ మణెమ్మ

గ్రామీణ తపాల ఉద్యోగుల ఆందోళన



మల్యాలలో నిరసన తెలుపుతున్న ఉద్యోగులు

మల్యాల : గ్రామీణ తపాల ఉద్యోగులు బుధవారం నుంచి నిరవధిక సమ్మె చేపట్టారు. గ్రామీణ తపాల ఉద్యోగులకు 8గంటల పని కల్పించి సివిల్ సర్వేంట్ హోదా కల్పించడం, ఢిల్లీ క్యాట్ ప్రిన్సిపాల్ బెంచ్, మద్రాస్ బెంచ్‌ల తీర్పు ప్రకారం పింఛన్ సౌకర్యం కల్పించడం, టార్గెట్ పేరుతో వేధించడం ఆపివేయాలని, తదితర డిమాండ్‌లతో నిరవధిక సమ్మె చేపట్టారు. ఈ మేరకు బుధవారం మల్యాలలోని తపాల కార్యాలయం ఎదుట గ్రామీణ తపాల ఉద్యోగులు తమ డిమాండ్ల సాధనకు నినదించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ డివిజన్ గ్రామీణ తపాల ఉద్యోగుల ఆర్గనైజింగ్ సెక్రటరీ బొజ్జ నర్సయ్య, ఇంతియాజ్ అహ్మద్ ఖాన్, రజాక్, చాంద్, ప్రసాద్ పాల్గొన్నారు.

● మెట్‌పల్లిలో....

మెట్‌పల్లి: పట్టణంలోని చావిడి చౌరస్తా సమీపంలో గల ప్రధాన తపాల కార్యాలయ వద్ద బుధవారం గ్రామీణ తపాల ఉద్యోగులు ఆందోళన చేశారు. తపాల కార్యాలయ ప్రధాన గేటు వద్ద బైఠాయించారు. తమ డిమాండ్లను పరిష్కరించాలంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడారు. గ్రామీణ తపాల ఉద్యోగులందరికి పెన్షన్ సౌకర్యం కల్పించాలన్నారు. టార్గెట్ పేరిట వేధింపులు మానుకోవాలన్నారు. కమలేష్ చంద్ర కమిటీ సూచించిన సవరణలతో కూడిన నివేధికను అమలు చేయాలన్నారు. గ్రామీణ తపాల ఉద్యోగులను పూర్తిస్థాయి తపాల ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు రాజేశ్, భూమయ్య, రామ్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి యంత్ర ప్రతిష్ఠాపన



పూజ చేస్తున్న సంఘం సభ్యులు

గొల్లపల్లి : మండల కేంద్రంలోని ఆర్యవైశ్య సంఘం భవనం వెనుక శ్రీవాసవీ మాత కన్యకాపరమేశ్వరీ అమ్మవారి ఆలయ నిర్మాణాకి ఆర్య వైశ్య సంఘం మండల, పట్టణ శాఖ ఆధ్వర్యంలో శంఖుస్థాపన, యంత్ర ప్రతిష్టాపనోత్సవ కార్యక్రమాలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రానికి చెందిన నంబియార్ నర్సింహ్మాచార్యులు, నంబియార్ ప్రహ్లాద చార్యుల వేధమంత్రోఛ్చరణల మధ్య శ్రీ వాసవీ మాత కన్యకాపరమేశ్వరి అమ్మవారికి భూమి పూజ చేసిన అనంతరం హోమం, యంత్ర ప్రతిష్ఠాపన కార్యక్రమాలను భక్తిప్రపత్తులతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్య వైశ్య సంఘం మండల, పట్టణ శాఖ అధ్యక్షుడు బొల్లం రమేష్, చాడ వెంకటరమణ, మార్కెట్ డైరెక్టర్లు చాడ సత్తయ్య, అనంతుల భూమయ్య, మండల, పట్టణ శాఖల ప్రధాన కార్యదర్శులు రేణికుంట రాజేశం, వెలిచాల బుచ్చయ్య, కోశాధికారి గంగారాం, నాయకులు ఎర్ర సంపత్, వీరేశం, సకినాల సాంభయ్య పాల్గొన్నారు.

నేరెళ్లలో అధికారుల విచారణ

జగిత్యాల టౌన్(ధర్మపురి) : జిల్లాలోని ధర్మపురి మండలంలోని నేరెళ్లలో బుధవారం పౌరసరఫరాల శాఖ అధికారులు విచారణ చేపట్టారు. గ్రామంలో ఇటీవల ఇండి యన్‌గ్యాస్ ఏజన్సీ యాజమాన్యం వినియోగదారుల వద్ద నిర్ణీత ధరల కన్నా ఎక్కువ మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్నారని జిల్లా ఇన్‌ఛార్జి జాయింట్ కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. దీంతో స్పందించిన ఇన్‌ఛార్జి జాయింట్ కలెక్టర్ నేరెళ్ల గ్రామంకు పౌరసరఫరాల శాఖ అధికా రులు వెళ్లి విచారణ చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు. దీంతో సహాయ పౌరసరఫరాల అధికారులు స్వామి కుమార్, రవికాంత్, సత్యనారాయణ, మాధవిల బృంధం గ్రామంలో పర్యటించింది. ఇంటింటికి వెళ్లి విచారణ చేపట్టారు. రూ. 40నుంచి 100 వరకు అదనంగా వసూలు చేసినట్లు గుర్తించారు. అనంతరం వారు మాటాడుతూ వినియోగదారులు చెప్పిన విషయాలను రికార్డు చేశామని సంబంధిత ఏజన్సీపై ఉన్నతాధికారులకు నివేదిక సమర్పించి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.



నేరెళ్లలో విచారణ చేపడుతున్న అధికారులు

మద్యం పట్టివేత

మల్యాల : స్వాతంత్ర్య దినోత్సవం రోజు మద్యం విక్రయిస్తున్న వ్యక్తిని అరెస్ట్ చేసి అతని వద్ద రూ. 3వేల మద్యంను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై నీలం రవి తెలిపారు. కొండగట్టు వద్ద మంగళవారం మద్యం అమ్ము తున్న షేర్ల ఎల్లయ్య వద్ద రూ. 3వేల 28లిక్కర్ బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. బుధవారం కోర్టులో హాజరు పర్చినట్లు ఆయన తెలిపారు.

ఘాట్ రోడ్ నిర్మాణం పూర్తి చేయాలి

కొడిమ్యాల: నల్లగొండ ఘాట్ రోడ్ నిర్మాణం పూర్తి చేయించాలని కోరుతు బుధవారం బీజేపీ జిల్లా ఓబీసీ ఉపాధ్యక్షుడు అ క్కపెల్లి రవీందర్ దేవాదాయ శాఖ రీజినల్ జాయింట్ కమిషనర్కు వినతి పత్రం పంపినట్లు తెలిపారు. నాలుగు సంవత్సరాల క్రితం గుట్టపైకి వేసిన రోడ్ పూర్తి కాకపోవటంతో భక్తులు ఇబ్బందిపడుతున్నారన్నారు. ఘాట్ నిర్మాణానికి ఉపసభాపతి పద్మాదేవేందర్‌రెడ్డి నిధులను మంజూరు చేస్తానని చెప్పి నా ఇంత వరకు మంజూరు చేయలేదన్నారు.

పాఠశాల తనిఖీ

కొడిమ్యాల: సూరంపేట పాఠశాలను బుధవారం మండ ల ప్రత్యేక అధికారి రాజేందర్ అకస్మికంగా తనిఖీ చేశారు. ఆయన వెంట తహసీల్దార్ రవీందర్‌రావు, ఎంపీడీవో రమేష్, అధికారులు ఉన్నారు.

నత్తనడకన మిషన్ భగీరథ పనులు

- ఇంటి ముందు పైపులు
- రహదారి పైన పైపులు
- ఇబ్బంది పడుతున్న జనం

బుగ్గారం: బుగ్గారం మండలంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మిషన్ భగీరథ పనులు నత్తనడకన సాగుతుండటంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ప్రధాన రహదారి వెంట తవ్విన కందకాల్లో కొన్ని చోట్ల ఇప్పటికి పైపులు వేయలేదు. మండల కేంద్రానికి వచ్చే రహదారి పైన మిషన్ భగీరథ పైపులు రోజులు గడుస్తున్న పైపులు అలాగే ఉండటంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ముఖ్యంగా మూలమలుపులో పైపులు వేయడంతో రాత్రి వేళల్లో వచ్చే ప్రయాణికులకు పైపులు కనిపించక వాహనాలు అదుపుతప్పి ప్రమాదం జరిగే అవకాశం ఉందని ప్రయాణికులు భయంతో ఆందోళన



రోడ్డుపై వేసిన మిషన్ భగీరథ పైపులు

చెందుతున్నారు. మండల కేంద్రంలో 15రోజుల క్రితం ఇళ్ల ముందు నుంచి పైపులైన్ వేయడానికి పనులు మొదలు పెట్టారు. దీనిలో భాగంగా కందకాలు తవ్వకుండానే పైపులు తెచ్చి ఇళ్ల ముందు వరుసగా ఉంచారు. ప్రజలు తమ పనులు చేసుకోవడానికి ఇబ్బంది పడాల్సిన పరిస్థితి నెలకొంది. కందకాలతో పొలాల వద్ద, పైపులతో ఇళ్ల దగ్గర తమకు ఇబ్బందులు



ఇళ్ల ముందు వేసిన మిషన్ భగీరథ పైపులు

తప్పడం లేదని గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇళ్ల ముందు రోజులు గడుస్తున్న వేసి ఉన్న పైపులు అలాగే ఉండటంతో గ్రామ ప్రజలు ఇబ్బంది పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అభివృద్ధి పనులను తామంతా స్వాగతిస్తున్నామని ఇళ్ల ముందు పైపులు ఇలా ఎన్ని రోజులు ఉంటాయని ప్రశ్నిస్తున్నారు.

త్వరగా పూర్తి చేయాలి..

పెద్దనవేణి క్రిష్ణయాదవ్, గ్రామస్థుడు



రోజులు తరబడి మిషన్ భగీరథ పనులు కొనసాగుతుండటంతో ఇబ్బంది అవుతుంది. పశువులు, బైకులు వారి ఇంటి వద్దకు రావాలంటే ఇబ్బందులు తప్పడం లేదు.అధికారలు, నాయకులు ఎవరూ దీని గురించి పట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పనులు త్వరగా పూర్తి చేసి తాగు నీటిని అందించాలి.

రోడ్డు మూలమలుపు వద్ద ఉన్న పైపులు తీసివేయాలి..

జంగ శ్రీనివాస్, గ్రామస్థుడు



మండల కేంద్రానికి వచ్చే వివిధ గ్రామాల ప్రయాణికులు రోడ్డు మూలమలుపు ప్రదేశాలలో ఉన్న భగీరథ పైపులు రాత్రి వేళల్లో కనిపించడం లేదు. రోడ్డుపై పైపులు ఉండటంతో ఎదురెదురుగా వచ్చే వాహనాలకు రోడ్డు సరిపడక ఎదురుగా వచ్చే వాహనం ఆగాల్సి వస్తుంది.

ఉప సర్పంచ్‌పై అవిశ్వాసం నోటీస్



ఎంపీడీవోకు వినతి పత్రం అందిస్తున్న సభ్యులు

కొడిమ్యాల: తిప్పయ్యపల్లి గ్రామ ఉప సర్పంచ్ గట్ల మల్లారెడ్డి గ్రామాభివృద్ధికి సహకరించడంలేదని అతనిని ఉప సర్పంచ్ పదవి నుంచి తొలిగించుటకు అవిశ్వాసం పెట్టుటకు అనుమతివ్వాలని కోరుతూ బుధవారం కొడిమ్యాల ఎంపీడీవో రమేష్‌కు వినతి పత్రం అందించారు. తోటి పాలక వర్గ సభ్యులతో అనుచితంగా వ్యవహరిస్తూ అక్రమాలకు పాల్పడుతున్నాడని ఆరోపణలతో కూడిన వినతి పత్రంలో పెర్కొన్నారు. అవిశ్వాసం చేయాలని కోరిన వారిలో అక్కెనపెల్లి నాంపెల్లి, బాసం అయిలమ్మ, అనుప రాజమణి, జెట్టి స్రవంతి, బొక్కెన పద్మ, సంకిటి తిరుపతిరెడ్డి, జెట్టి మధు, నాయకులు బాసం పర్షరాములు, బొక్కెన నర్సయ్య ఉన్నారు.

రైతుల సంక్షేమానికి పెద్దపీఠ



చెక్కులు పంపిణీ చేస్తున్న చైర్మన్ నారాయణరెడ్డి

గొల్లపల్లి : గొల్లపల్లి సింగిల్‌విండో పరిధిలోని రైతుల సంక్షేమానికి పెద్దపీఠ వేస్తూ ఆ దిశగా పాలకవర్గం కృషి చేస్తుందని చైర్మన్ ముస్కు నారాయణరెడ్డి అన్నారు. బుధవారం సింగిల్‌విండో కార్యాలయంలో 11 మంది రైతులకు 25,90,000 విలువైన చెక్కులను ఆయన పంపిణీ చేసి మాట్లాడారు. ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు దీర్ఘ, స్వల్పకాలిక రుణాల కింద 3.5 కో ట్లు రైతులకు పంపిణీ చేశామన్నారు. కార్యక్రమంలో సీఈవో రాంసుధాకర్ రావు, డైరెక్టర్లు లక్ష్మన్ రావు, శంకర్, మోహన్, రైతులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఈశ్వర్‌పై చర్యలు తీసుకోవాలి

గొల్లపల్లి : బాధ్యతాయుతమైన పదవిలో ఉంటూ పంద్రాగస్ట్ సందర్భంగా బూట్లతో జాతీయ జెండాను ఆవిష్కరించి జాతిని అవమానించిన ప్రభుత్వ చీఫ్ విప్ కొప్పుల ఈశ్వర్ పై చర్యలు తీసుకోవాలని నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ జాడి బాల్‌రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం ఆయన ఫోన్‌లో మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవాల్లో ఈశ్వర్ బూట్లను విడవకుండానే జాతీయపతాకాన్నిఎగురవేసి భారతీయులనుఅవమానించారన్నారు.

నిరుపేద కుటుంబానికి నగదు, బియ్యం అందజేత

గొల్లపల్లి : శ్రీరాములపల్లె గ్రామంలో చిర్ర సరిత అనే నిరుపేద మహిళ కుటుంబానికి గ్రామానికి చెందిన పలవురు దాతలు మానవాతా హృదయంతో స్పందించి 3 వేల నగదుతో పాటు వంద కిలోల బియ్యంను బుధవారం అందజేసి తమ ఉదారతను చాటుకున్నారు. సరితకు ముగ్గురు పిల్లలు అయిన తర్వాత ఆమె భర్త వారిని ఒంటరిగా వదిలేసి పత్తాలేకుండా పోవటంతో పిల్లలను అష్టకష్టాలు పడుతూ పోషిస్తోంది. దీనికి స్పందించిన గ్రామానికి చెందిన ఎల్‌ఐసీ ఏజెంట్ ఏలేటి స్వామిరెడ్డి, కిష్టంపాట రమేష్ రెడ్డి,హెచ్‌ఎం గంగనర్సయ్య, స్టాఫ్ తలోకొంత వేసుకుని నిరుపేదకుటుంబానికిఅందజేశారు.

విద్యార్థులకు నోట్‌బుక్కులు, వస్తుసామాగ్రి పంపిణీ

గొల్లపల్లి : అబ్బాపూర్, చిల్వాకోడూర్ ఎస్సీ కాలనీలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు హైదరాబాద్‌కు చెందిన జీ.వీ. అనిల్ కుమార్, అబ్బాపూర్ గ్రామానికి చెందిన ఎంబీఏ విద్యార్థి గోలి సిద్దార్థ విద్యార్థులకు నోట్‌బుక్కులు, పెన్నులు, పెన్సిల్లు, స్కేల్స్, ఎరైజర్స్, షార్పనర్స్ తదితర సామగ్రిని బుధవారం వితరణ చేశారు. సర్పంచ్ చిట్యాల సురేష్,హెచ్‌ఎంరత్నాకర్ దాతలను అభినందించారు. హెచ్‌ఎం తిరుపతి, కౌశిక్ కుమార్ పాల్గొన్నారు.

ఎంఈవో జమునాదేవికి ఘన సన్మానం

గొల్లపల్లి : మల్లన్నపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల హరిత మిత్ర అవార్డుకు ఎంపికైన సందర్భాన్ని పురస్కరించుకుని పాఠశాల హెచ్‌ఎం, ఎంఈవో జమునాదేవిని మండలంలోని హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు ఎంఆర్‌సీ భవనంలో బుధవారం ఘనంగా సన్మానించారు.

ఈత మొక్కల పంపిణీ



మొక్కలను పంపీణీ చేస్తున్న ఎస్సై

పెగడపెల్లి: పెగడపెల్లిలో బుధవారం ఎస్సై వెంకట్‌రెడ్డి గీతా కార్మీకులకు ఈత మొక్కలను పంపీణీ చేసారు. దోమలకుంట, సుద్దపెల్లి, లింగాపూర్, అయితుపెల్లి గ్రామాల గీత కార్మికులకు 6వేల ఈత మొక్కలను అందించారు. కార్యక్రమంలో గీత సంఘాల నాయకులు, ఏఎస్సై పోచయ్య, పోలీస్ సిబ్బంది ప్రవీణ్, శేఖర్ పాల్గొన్నారు.

గ్రామైఖ్య సంఘ భవనం ప్రారంభం

మల్యాల : ముత్యంపేటలో 7లక్షల వ్యయంతో నిర్మించిన గ్రామైఖ్య సంఘ భవనంను బుధవారం ప్రారంభించారు. భవనానికి సుమారు గుంటన్నర భూమిని గ్రామానికి చెందిన రిటైర్డ్ హెచ్‌ఎం. నరసింహారెడ్డి విరాళంగా ఇచ్చారు. మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ 2లక్షలు, ఎమ్మెల్యే శోభ 4లక్షలు, గ్రామ పంచాయతీ 1లక్ష నిధులతో నిర్మించారు. సర్పంచ్ సామ భాస్కర్ రెడ్డి, ఎంపీటీసీ ఏనుగు రాజిరెడ్డి, స్వశక్తి మహిళలు పాల్గొన్నారు.

కొనసాగుతున్న విగ్రహ ప్రతిష్టాపనోత్సవం

వెల్గటూర్: స్థంభంపెల్లి గ్రామంలో శ్రీ అభయాంజనేయ స్వామి, శివ పంచాయతన, నవగ్రహ, ధ్వజ స్థంభ ప్రతిష్టాపనోత్సవాలు రెండో రోజైన బుధవారం వైభవంగా కొనసాగాయి. నేడు విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం ఉన్నందున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని సర్పంచ్ పొడేటి లక్ష్మి రవి, ఎంపీటీసీ రాంచందర్ గౌడ్ కోరారు.



హోమంలో పాల్గొన్న భక్తులు

మీజిల్స్ రుబెల్లా వ్యాక్సిన్ పంపిణీని విజయవంతం చేయాలి

-జిల్లా ఉప వైద్యాధికారి డా. ముస్కు జైపాల్ రెడ్డి

గొల్లపల్లి : జిల్లాలో ఐదు వారాల పాటు 9 నెలల నుంచి 15 సంవత్సరాల మధ్య వయస్సున్న చిన్నారులకు వేసే మీజిల్స్ (దద్దు ర్లు), రూబెల్లా పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా ఉప వైద్యాధికారి డా. ముస్కు జైపాల్ రెడ్డి కోరారు. గురువారం నుంచి జిల్లా వ్యాప్తంగా మీజిల్స్ రూబెల్లా పంపిణీ కార్యక్రమాన్ని వైద్యారోగ్యాశాఖ ఆధ్వర్యంలో చేపట్టనున్నట్లు, జిల్లా వ్యాప్తంగా 2,35,000 మంది చిన్నారులకు ఈ వ్యాక్సిన్ పంపిణీ చేయటం లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు తప్పనిసరిగా ఈ వ్యాక్సిన్ వేయించాలని, దీని వల్ల ఏలాంటి సైడ్ ఎఫెక్ట్ పిల్లల్లో రావని పేర్కోన్నారు. ఈ అవకాశాన్ని తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకుని మీజీల్స్ రుబెల్లా రహిత జిల్లాగా తీర్చిదిద్దటానికి సహకరించాలని ఈ సందర్భంగా సూచించారు.

నేడు మీజిల్స్ రుబెల్లా వాక్సినేషన్



ముస్కు జైపాల్ రెడ్డి

వెల్గటూర్: వెల్గటూర్, చెగ్యాం, కిషన్‌రావు పేట గ్రామాలలో నేడు మీజిల్స్ రుబెల్లా వాక్సినేషన్ వేయనున్నట్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యుడు వెంకటేష్ పేర్కొన్నారు. 9 నెలల చిన్నారుల నుంచి 15 సంవత్సరాల వయసు వారు ఈ వాక్సినేషన్ వేయించుకోవచ్చని తెలిపారు. వాక్సినేషన్ చాలా సురక్షితం, శక్తి వంతమైనదని పేర్కొన్నారు. ఉచితంగా వేసే ఈ వాక్సినేషన్ వేయించుకొని తట్టు వ్యాధి నుంచి రక్షించుకోవాలని అన్నారు.

ప్రారంభోత్సవానికి ముస్తాబైన సింగిల్ విండో భవనం

పెగడపల్లి : మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ భవనం, డీసీసీబీ బ్యాంకు భవనం ప్రారంభోత్సవానికి ముస్తాబైంది. మండల కేంద్రంలో దాదాపు 40ఏళ్ల క్రితం నిర్మించిన సహకార సంఘ భవనాన్ని సంఘ కార్యకలాపాలతో పాటు, బ్యాంకు లావాదేవీలకు సైతం వినియోగిస్తుండగా, పాత భవనం ఇరుకుగా ఉందనే ఉద్దేశ్యంతో అన్ని హంగులతో కొత్త భవన నిర్మాణం చేపట్టారు. కింది భాగం గ్రౌండ్ ఫ్లోర్‌లో కో ఆపరేటివ్ బ్యాంకు భవనానికి కేటాయించగా, పై అంతస్థులో సహకార శాఖ కార్యాలయానికి ఉపయోగం అయ్యే రీతిలో అన్ని హంగులతో నిర్మాణం పూర్తి చేశారు. బ్యాంకుతో పాటు ఏటీఎం ఏర్పాటుకు సైతం అదనంగా ఒక గది నిర్మాణం పూర్తి చేసి భవనానికి లోపల బయట కలర్లు వేసి ప్రారంభోత్సవానికిగాను మంత్రి హరీష్‌రావు సమయం కోసం ఎదురుచూస్తున్నారు. వారం



ముస్తాబైన సింగిల్ విండో భవనం

పదిరోజుల్లో మంత్రి హరీష్‌రావు చేతులమీదుగా ప్రారంభోత్సవం చేయనున్నట్లు సంఘ చైర్మన్ ఓరుగంటి రమణారావు తెలిపారు. నూతన భవనం ప్రారంభం అయితే బ్యాంకు ఖాతాదారులతో పాటు, సహకార సంఘ సభ్యులకు సైతం మరింత సౌకర్యంగా ఉండనుందని ప్రజలు పేర్కొంటున్నారు.



తహసీల్దార్‌ను సత్కరిస్తున్న ఉద్యోగులు

తహసీల్దార్‌కు సన్మానం

మల్యాల : స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా చీఫ్‌విప్ కొప్పుల ఈశ్వర్, జల్లా కలెక్టర్ శరత్‌లచే ప్రతిభా పురస్కారం అందుకున్న మల్యాల తహసీల్దార్ శ్రీహరిరెడ్డిని బుధవారం కార్యాలయ ఉద్యోగులు, రేషన్ డీలర్లు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో డిటీ ఖాదర్, ఆర్ఐ హరీష్‌రావు, సీనియర్ అసిస్టెంట్ రాజారం, సిబ్బంది, వీఆర్‌వోలు, రేషన్‌డీలర్లు సామల దేవరాజం, సూర రమేష్ పాల్గొన్నారు.

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు తదితర కార్యక్రమాల వివరాలను మాకు తెలపండి.

WhatsApp

విలేకరుల ఫోన్ నంబర్లు

మెట్‌పల్లి	9985411297
మెట్‌పల్లి టౌన్	9908077733
ఇబ్రహీంపట్నం	9963596478
మల్లాపూర్	9949062917

ఆకుపచ్చ తెలంగాణ సాధనకు కృషి

● మున్సిపల్ చైర్‌పర్సన్ మర్రి ఉమారాణి

మెట్‌పల్లి: ఆకుపచ్చ తెలంగాణ సాధనకు అన్ని వర్గాలు కృషి చేయాలని మెట్‌పల్లి మున్సిపల్ చైర్ పర్సన్ మర్రి ఉమారాణి - సహదేవ్ అన్నారు. బుధ వారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో మూడో విడత హరిత హారం కార్యక్రమంలో భాగంగా పలువురు కాలనీ వాసులకు మామిడి, ఉసిరి, దాని మ్మ, జామ, నిమ్మ మొక్కలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ మర్రి ఉమారాణి - సహదేవ్ మాట్లాడారు. ఇంటింటికి ఆరు మొక్కల చొప్పున పంపిణీ చేస్తున్నామన్నారు ప్రతీ ఒక్కరూ మొక్కలు నాటాలన్నారు. సంరక్షణకు అవసర మైన బాధ్య తలను నిర్వర్తించాలన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆలోచన మేరకు కోరుట్ల నియోజకవర్గంలో అత్యధికంగా మొక్కలు నాటడానికి ఎమ్మెల్యే కల్వ కుంట్ల విద్యాసాగర్‌రావు చేస్తున్న కృషికి సమాజంలోని అన్ని వర్గాలు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గజం రవికాంత్, యామ రాజయ్య, గంగ నర్సయ్య, మున్సిపల్ సిబ్బంది నాగేశ్, ముజీబ్ తదితరులు పాల్గొన్నారు.


మొక్కలు పంపిణీ చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ ఉమారాణి

గోదూర్‌లో అధికారుల తనిఖీలు


ఈజీఎస్ పనులను పరిశీలిస్తున్న అధికారులు

ఇబ్రహీంపట్నం: మండలంలోని గోదూర్ గ్రామంలో బుధవారం అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. గ్రామంలో జరు గుతున్న పలు అభివృద్ధి పనులు, ప్రజాసంక్షేమ కార్యక్రమాలను పరి శీలించారు. గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రం, రేషన్ దుకాణాలను సోదా చేశారు. హరితహారం, డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సుజాత, ఎంపీడీఓ శశికుమార్ తదితరులు పాల్గొన్నారు.

బీసీలకు చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించాలి

మెట్‌పల్లి టౌన్: బీసీలకు చట్టసభల్లో 50 రిజర్వేషన్లు కల్పించాలని తెలంగాణ బీసీ యువజన వెల్ఫేర్ జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మిట్టపల్లి కృష్ణమూర్తి అన్నారు. బుధ వారం స్థానిక విలేకరులతో మాట్లాడారు. ఇందుకు పాలకులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో నాయకులు మనోజ్, సునిల్, కృష్ణ, రాజుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

జయంతి వేడుకలను విజయవంతం చేయాలి

మెట్‌పల్లి: జిల్లాలోని నలుమూలల్లో ఈనెల 18వ తేదిన సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలను విజయవంతంగా నిర్వర్తించా లని సర్దార్ పాపన్న గీతా కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు గొల్లపల్లి చంద్ర శేఖర్ గౌడ్ అన్నారు. బుధవారం పట్టణంలో పోస్టర్ల ఆవిష్క రణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలను గీతా కార్మికులు ఘనంగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయ కులు చెట్లపల్లి సత్యనారాయణ గౌడ్, మామిడిపల్లి లింగాగౌడ్, శ్రీనివాస్‌గౌడ్, పల్లి శేఖర్, కుంట శ్రీనివాస్, కోటగిరి ఆనంద్, జిల్లా శ్రీనివాస్, బండి రవి తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సమస్యల పరిష్కార వేదికను సద్వినియోగం చేసుకోవాలి

– ఇబ్రహీంపట్నం ఏఈ దివాకర్ రావు

ఇబ్రహీంపట్నం: వినియోగదారుల విద్యుత్ సమస్యల పరిష్కారం నిర్వహిస్తున్న పరిష్కార వేదికను వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని ఇబ్రహీంపట్నం ట్రాన్స్‌కో ఏఈ దివాకర్ రావు తెలిపారు. బుధవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లా డారు. మెట్‌పల్లి డివిజన్ పరిధిలో గల మెట్‌పల్లి, ఇబ్రహీంపట్నం, మల్లాపూర్ మండలాల్లో గల మెట్‌పల్లి టౌన్-1, మెట్‌పల్లి టౌన్-2, మెట్‌పల్లి రూరల్, ఇబ్రహీంపట్నం, మేడిపల్లి(పశ్చిమ), మల్లాపూర్ ప్రాంతాలకు చెందిన విద్యుత్ సమస్యలను పరిష్కరించడానికి ఈ నెల 17న పరిష్కార వేదికను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. డివిజనల్ కార్యాలయంలో ఏర్పాటు చేస్తే పరిష్కార వేదికను వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.

స్థల వివాదాన్ని పరిష్కరించాలి...

మెట్‌పల్లి: మండలంలోని చౌలమద్ది అనుబంధ గ్రామమైన మారుతీనగర్‌లో నెలకొన్న స్థల వివాదాన్ని పరిష్కరించాలని కోరు తూ బుధవారం తహసీల్దార్ సుగుణాకర్‌కు పలువురు గ్రామస్థులు వినతిపత్రం అందించారు. గ్రామంలో పరిశీలన జరిపి సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మారుతీనగర్‌కు చెందిన పలువురు మహిళా సంఘ సభ్యులు, అనుసూర్య, సత్తమ్మ, ఉమ తదితరులు పాల్గొన్నారు.

పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి

మెట్‌పల్లి: పాత పెన్షన్ విధానాన్ని ప్రభుత్వం పునరు ద్ధరించాలని టీపీస్ యూటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు తులసి ఆగమ య్య అన్నారు. బుధవారం పట్టణంలో జరిగిన టీపీస్ యూటీఎఫ్ ముఖ్య నాయకుల సమావేశానికి ఆయన హాజ రయ్యారు. పాత పెన్షన్ విధానం అమలు కోసం సంఘం ఆధ్వర్యంలో ఉద్యమాన్ని ఉధృతం చేయడానికి ప్రణాళిక రచించామన్నారు. సెప్టెంబర్ ఒకటిని జిల్లా కలెక్టరేట్‌ల వద్ద చేపట్టనున్న ధర్నాలో ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయ వంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్యామ్ సుందర్, అనిల్‌శంకర్, రాజేందర్, విజయ్, అంజ య్య, మురళీధర్, శ్రీధర్‌రెడ్డి, శ్రీనివాస్, అశోక్, నాగయ్య, మోహన్, వేణు, నరేశ్ పాల్గొన్నారు.

అప్రమత్తతోనే వ్యాధుల నివారణ సాధ్యం


మెట్‌పల్లిలో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు


వేంపేటలో...

మెట్‌పల్లి: అప్రమత్తతోనే వ్యాధుల నివారణ సాధ్యమ వుతుందని మెట్‌పల్లి ఎంఈఓ కొండ కనకతార అన్నారు. బుధవారం పట్టణంలోని పలు కాలనీల్లో, మండలంలోని వేంపేట గ్రామంలో విద్యార్థులు నిర్వహిం చిన అవగాహణ ర్యాలీ కార్యక్రమాల్లో ఆమే పాల్గొన్నారు. తట్టు రుబెల్లా వ్యా. ధుల నివారణకు విద్యార్థులచే విస్తృతంగా అవగాహన ర్యాలీలు నిర్వహిస్తు న్నామన్నారు. ముందు జాగ్రత్తలు పాటిస్తే ఎటువంటి వ్యాధులనైనా నివారించవచ్చన్నారు. ఈ కార్య క్రమంలో జాతీయ క్రీడాకారుడు ఏలేటి ముత్యంరెడ్డి, వేంపేట మార్గదర్శి పాఠశాల కరస్పాండెంట్ ఏలేటి లక్ష్మి, ఎఎన్ ఎం విజయలక్ష్మి, ఆశా వర్కర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

‘డబుల్’ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలి


ఇళ్ల నిర్మాణాలను పరిశీలిస్తున్న అధికారులు

మెట్‌పల్లి: డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలని డీఎంఅండ్ హెచ్ఓ డాక్టర్ సుగంధిని, మెట్‌పల్లి తహసీ ల్దార్ సుగుణాకర్, ఎంపీడీఓ వెంకటేశ్ జాదవ్‌లు అన్నారు. బుధ వారం మండలంలోని కొండ్రికర్ల గ్రామంలో అధికారుల బృందం పర్య టించింది. ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి పనుల అమలును పరిశీ లించారు. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణాలను పరిశీలిం చారు. అంగ న్‌వాడీ కేంద్రం, ప్రభుత్వ పాఠశాల, రేషన్ దుకాణాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాటా డారు. ప్రభుత్వ కార్యాక్రమాలు క్షేత్రస్థాయిలో పూర్తయిన ప్పుడే లక్ష్యాలు నెరవేరుతాయన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

ఉత్తమ అధికారులకు సన్మానం

మెట్‌పల్లి: స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉత్తమ ఉద్యోగులుగా అవార్డులను అందుకున్న ముగ్గురు అధికారులను బుధవారం పలువురు నాయకులు ఘనంగా సన్మానించారు. పట్టణం లోని రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ సుగుణాకర్, ప్రభుత్వ ఆసుపత్రి సూప రింటెండెంట్ డాక్టర్ అమరేశ్వర్, ఎక్సైజ్ ఎస్ఐ రాము లులను పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. ఈ కార్య క్రమంలో కోరుట్ల టీఆర్ఎస్ యువజన విభాగం నియో జకవర్గ నాయకులు ఒజ్జెల శ్రీనివాస్, నర్సయ్య, వినోద్, గంగాధర్, భరత్, చరణ్, విశాల్ తదితరులు పాల్గొన్నారు.


అధికారులను సన్మానిస్తున్న టీఆర్ఎస్ నాయకులు

మొగిలిపేటలో అధికారుల తనిఖీ

మల్లాపూర్: మండలంలోని మొగిలిపేట గ్రామంలో బుధవారం అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. గ్రామంలో జరుగు తున్న పలు అభివృద్ధి పనులు, ప్రజా సంక్షే మ కార్యక్రమాలను పరిశీలించారు. గ్రామం లోని ప్రభుత్వ పాఠశాల, అంగన్ వాడీ కేంద్రం, రేషన్ దుకాణాలను సోదా చేశారు. హరితహారం, డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మా ణ పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమం లో తహసీల్దార్ రాజేశ్వర్, ఎంపీడీఓ స్వరూప పాల్గొన్నారు.

పోస్టర్ల ఆవిష్కరణ

ఇబ్రహీంపట్నం: 18న నిర్వహించను న్న సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకల సందర్భంగా రూపొందించిన వాల్ పోస్టర్లను బుధవారం ఇబ్రహీంపట్నంలో పలువురు నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాటా డారు. సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలను గీతా కార్మికులు ఘనంగా నిర్వ హించాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ మండలాధ్యక్షుడు రాజేశ్వర్‌గౌడ్, నాయకులు లింగాగౌడ్, జిల్లా శ్రీనివాస్ పాల్గొన్నారు.

సన్మానం

మల్లాపూర్: స్వాతంత్ర్య దినోత్సవ సంద ర్భంగా ఉత్తమ అధికారిగా అవార్డు అందు కున్న డిప్యూటీ తహసీల్దార్ వకీలును బుధ వారం పలువురు ప్రజాప్రతినిధులు, నాయ కులు, ఉద్యోగులు ఘనంగా సన్మానించారు. మండల కేంద్రంలోని రెవెన్యూ కార్యాల యంలో పూలమాలలు, శాలువలతో వకీలు ను సత్కరించారు. ఈ కార్యక్రమంలో పలు వురు రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

కార్యవర్గం ఎన్నిక

మెట్‌పల్లి: పట్టణంలోని మనుమయ సంఘ భవనంలో గురువారం కార్పెంటర్ అసోసియేషన్ పాలకవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నికున్నారు. సంఘం జిల్లా అధ్యక్షుడిగా వనతడపుల నర్సయ్య, ఉపాధ్యక్షుడిగా వేములవాడ భాస్కరాచారి, అధ్యక్షుడిగా వనతడపుల నర్సయ్య, కార్యదర్శిగా శ్రీధర్, కోశాధికారిగా నూనేదామ్, గౌరవాధ్యక్షుడిగా చంద్రయ్య, నూనె గోవర్ధన్, మాలెపు ము త్యాలు, కార్యవర్గ సభ్యులుగా శ్రీనివాస్, చంద్రశేఖర్, రవీందర్, రాములులు ఏక గ్రీవంగా ఎన్నికున్నారు. వీరిని పలువురు నాయకులు పూలమాలలు, శాలువలతో సత్కరించారు.

విలేకరుల ఫోన్ నంబర్లు
జగిత్యాల స్టాఫర్, 9985411284, జగిత్యాల టౌన్, 9618670108
జగిత్యాల అగ్రికల్చర్, 9440231172 బీర్‌పూర్, 9394881518
జగిత్యాల రూరల్, 9949111531 సారంగాపూర్, 9949323638
రాయికల్, 9440023248 మేడిపల్లి, 9849011819

ఉత్సవాలకు ముస్తాబైన ఆలయం

● రేపటి నుంచి లోకమాత పోచమ్మతల్లి ఆలయ వార్షికోత్సవం
● నాలుగు రోజుల పాటు కార్యక్రమాలు

జగిత్యాల టౌన్: జగిత్యాల వాసుల ఆరాధ్యదైవంగా పిలవబడుతున్న లోకమాత పోచమ్మతల్లి ఆలయం 55వ వార్షికోత్సవానికి ముస్తాబైంది. జిల్లా కేంద్రంలోని పురాణిపేటలో ఉన్న లోకమాత పోచమ్మతల్లి ఆలయంలో శుక్రవారం నుంచి 21వ తేదీ వరకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించేందుకు పాలకమండలి ఏర్పాట్లు చేసింది. కొలిచిన వారికి కొంగు బంగారమై, నిష్కల్మశ మనసుతో ఆరాధించిన వారిని అక్కున చేర్చుకునే చల్లని తల్లిగా విరాజిల్లుతోంది. 1961లో జగిత్యాలలో కలరా వ్యాధి ప్రబలి గ్రామస్తులు మృత్యువాత పడ్డారు. విపత్కర సమయంలో స్వయంభుగా వెలసిన పోచమ్మతల్లి అనాటి నుంచి నేటి వరకు ప్రజలను కాపాడుతూ వస్తోంది. ప్రతీ సంవత్సరం పొలాల అమావాస్యకు మూడు రోజుల ముందు నుంచి పోచమ్మతల్లి ఉత్సవాలను ప్రారంభిస్తారు. మొదటి రోజు నిరంతర భజన కార్యక్రమాలు, అమ్మవారి విశేషార్చనలు, భోగములు, సాంస్కృత కార్యక్రమాలు నిర్వహిస్తారు. దూప, దీప నైవేద్యాలతో అమ్మవారిని భక్తులు శ్రద్ధతో కొలుస్తారు. చివరగా పొలాల అమావాస్య రోజున గోపాల కాలువలు నిర్వహించి చిన్ని కృష్ణుని వేషధారణతో ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని చేపడతారు. ప్రతీ రోజు అమ్మవారి ప్రసాదంగా అన్నదానం చేపట్టేందుకు చర్యలు తీసుకున్నారు. ప్రత్యేక భజనలతో పాటు సామూహిక కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. భక్తులు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరై అమ్మవారి కృపకు పాత్రులు కావాలని ఆలయ కమిటీ సభ్యులు కోరుతున్నారు.



లోకమాత పోచమ్మతల్లి ఆలయం


ఆలయంలో అమ్మవారు

ప్రత్యేక పూజా కార్యక్రమాలు



అంగడిమఠం సదాశివు, పూజారి, లోకమాత పోచమ్మతల్లి ఆలయం

55వ వార్షికోత్సవం సందర్భంగా ఆలయంలో నాలుగు రోజుల పాటు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించేలా చర్యలు చేపడుతున్నాం. ప్రతీ రోజు సామూహిక కుంకుమ పూజలు నిర్వహించనున్నాం.

అన్ని ఏర్పాట్లు పూర్తి

ములస్తం చిన్న శంకరయ్య, గౌరవ సలహాదారు, లోకమాత పోచమ్మతల్లి ఆలయం



లోకమాత పోచమ్మ తల్లి ఆలయంలో జరుగనున్న వేడుకలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం. భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టేలా చర్యలు చేపడుతున్నాం. ప్రతిరోజు భజన కార్యక్రమాలు నిర్వహించనున్నాం.

పుస్తె మట్టెలు అందజేత


పుస్తె మట్టెలు అందజేస్తున్న సభ్యులు

రాయికల్: మండలంలోని కొత్తపేటకు చెందిన కొప్పెల గంగారెడ్డి కూతురు వందన వివాహానికి కరీంనగర్ డెయిరీ ఆధ్వర్యంలో బుధవారం పుస్తె, మట్టెలు అందజేశారు. గంగరెడ్డి కరీంనగర్ డెయిరీ సభ్యుడిగా ఉన్నాడు. కార్యక్రమంలో అధ్యక్షుడు గంగారెడ్డి, సూపర్‌వైజర్ రాజేష్, ఇన్‌చార్జి రాధాకృష్ణ, కార్యదర్శి జగన్ తదితరులు పాల్గొన్నారు.

భూమిపూజ

జగిత్యాల రూరల్: జగిత్యాల రూరల్ మండలం కల్లెడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సరస్వతిదేవి విగ్రహ ఏర్పాటుకు భూమిపూజ నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ మంజులసత్యనారాయణ రావు, ఎంపీటీసీ సువర్ణరాజన్న, హెచ్‌ఎం జిల్లా రాజమౌళి, శ్రీనివాస్, శ్రావణ్ పాల్గొన్నారు.

ఎన్‌టీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడిగా రాజురెడ్డి

జగిత్యాల రూరల్: నవతెలంగాణ స్టూడెంట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడిగా జగిత్యాల మండలం హస్నాబాద్‌కు చెందిన సామడి రాజురావును నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. నవతెలంగాణ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు బుర్ర సంజయ్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా రాజురావును పలువురు అభినందించారు.

వృద్ధాశ్రమంలో చీరల పంపిణీ

జగిత్యాల రూరల్: అంతర్జాతీయంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఇంటర్ నేషనల్ వైశ్య ఫెడరేషన్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో బుధవారం తారకరామనగర్‌లోని వృద్ధాశ్రమంలో చీరలు, దోవతులు, పండ్లు, బిస్కట్లు, మజ్జిగ పంపిణీ చేశారు. కార్యక్రమంలో పిప్పరి అనిత, పబ్బ శ్రీనివాస్, నాగభూషణం, కోట చంద్రశేఖర్, పాల్తెపు అరుణ, సునీ త, రవీందర్, పిప్పరి శ్రీనివాస్, నీలి కిషన్, బీరెల్లి వసంత, కె. పద్మ, కోట వసంత, రమేష్, ఐవీఎస్ సభ్యులు పాల్గొన్నారు.

బాధితునికి ఆర్థిక సాయం

జగిత్యాల టౌన్: కృష్ణాష్టమి వేడుకల్లో ప్రమాదవశాత్తు విద్యుదాఘాతానికి గురై ప్రభుత్వ ప్రధానాస్పత్రిలో చికిత్స పొందుతున్న జిల్లా కేంద్రంలోని వాణినగర్‌కు చెందిన శ్రీనివాస్‌ను బుధవారం టీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి సంజయ్ కుమార్ పరామర్శించారు. వైద్య ఖర్చుల కోసం రూ. 10వేల నగదు అందజేశారు. పృథ్వీధర్ రావు, నవీన్, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

22 నుంచి క్రీడోత్సవాలు

జగిత్యాల అర్బన్: జగిత్యాల అర్బన్ స్థాయి క్రీడోత్సవాలను ఈ నెల 22, 23, 24 తేదీల్లో జిల్లా కేంద్రంలోని మినీ స్టేడియంలో నిర్వహించనున్నట్లు ఎంఈవో నారాయణ పేర్కొన్నారు. 14 నుంచి 15 సంవత్సరాల బాలబాలికలు అర్హులని తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల పీడీ, పీఈటీలతో సమావేశాన్ని నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

● డీఆర్డీఏ పీడీ అరుణశ్రీ ● చింతలూరులో గ్రామ తనిఖీ

రాయికల్: ప్రభుత్వం అందిస్తున్న వివిధ పథకాలను గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని డీఆర్డీఏ పీడీ అరుణశ్రీ సూచించారు. గ్రామతనిఖీలో భాగంగా బుధవారం మండలంలోని చింతలూరులో పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రం, మధ్యాహ్నభోజనాన్ని పరిశీలించారు. పాఠశాల ఆవరణలో విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. హరితహారంలో భాగంగా నాటిన మొక్కలను సంరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిదన్నారు. అంతకుముందు అనంతరం హరితహారంలో భాగంగా అటవీ అధికారులు నాటిన మొక్కలను పరిశీలించారు. మండల ప్రత్యేకాధికారి, డీఈవో వెంకటేశ్వర్లు, తహసీల్దార్ చంద్రప్రకాశ్, ఎంపీడీవో శివాజీ, ఏపీవో కొంరయ్య, మండల వ్యవసాయాధికారి అనిల్, సర్పంచ్ కదుర్ల లక్ష్మీ, మండల విద్యాధికారి శ్యాంసుందరాచారి తదితరులు ఉన్నారు.


మొక్క నాటుతున్న డీఆర్డీఏ పీడీ

బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగితే చర్యలు

జగిత్యాల రూరల్: బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగితే కఠిన చర్యలు తీసుకుంటామని జగిత్యాల రూరల్ ఎస్సై కిరణ్ కుమార్ హెచ్చరించారు. బుధవారం జగిత్యాల మండలంలోని పలు గ్రామాల్లో గస్తీ నిర్వహిస్తున్న రూరల్ పోలీసు బృందం మండలంలోని ధరూర్ శివారులో బహిరంగంగా మద్యం తాగుతున్న నలుగురిని పట్టుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఇబ్బందులు కలిగే పనులు చేపట్టవద్దని పేర్కొన్నారు.

కమ్మునూర్‌లో గ్రామ సందర్శన

బీర్‌పూర్: కమ్మునూర్‌లో బుధవారం తహసీల్దార్ రాజేందర్ ఆధ్వర్యంలో గ్రామ సందర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని ఆయా శాఖల అధికారులు గ్రామంలో పాఠశాలలు, రేషన్ దుకాణాలను తనిఖీ చేశారు. ఎంఈవో అశోక్, పీఆర్ఏఈ రాజమల్లయ్య, వీఆర్‌వోలు పాల్గొన్నారు.

పాఠశాలలో హరితహారం


మొక్క నాటుతున్న డీఎఫ్‌వో రమేష్

సారంగాపూర్: హరితహారంలో భాగంగా బుధవారం పోతారం గ్రామంలోని గణేష్‌పల్లి ప్రాథమిక పాఠశాలలో అటవీశాఖ అధికారి రమేష్ మొక్కలు నాటారు. సర్పంచ్ బైరి మల్లేశం, ఎంపీటీసీ మల్యాల సత్తమ్మజలపతి, సూపరింటెండెంట్ వేణుగోపాల్, ఎఫ్ఆర్‌వో సదానందం, సెక్షన్ అధికారి కనకయ్య, ఏపీవో శ్రీనివాస్, ఏపీఎం గంగాధర్, బీట్ అధికారి అనిత, కార్యదర్శి శ్రీకాంత్, సీసీ శ్రీనివాస్ పాల్గొన్నారు.

చలో ఢిల్లీ కరపత్రాల ఆవిష్కరణ


కరపత్రాలు ఆవిష్కరిస్తున్న నాయకులు

సారంగాపూర్: ఈ నెల 23న ఢిల్లీలో మాల మహానాడు ఆధ్వర్యంలో నిర్వహించనున్న మహాధర్నా సందర్భంగా మండల కేంద్రంలో బుధవారం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు మేడి అంజయ్య ఆధ్వర్యంలో చలో ఢిల్లీ కరపత్రాలను ఆవిష్కరించారు. జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ మెంబర్ ఎండబెట్ల ప్రసాద్, బండ శంకర్, ఎండబెట్ల వరుణ్, కొండ ప్రభాకర్, సత్యం, తోట గంగాధర్, ఎండబెట్ల దీప్తి, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

దుబ్బరాజన్న ఆలయంలో ఓఎస్డీ పూజలు


స్వామి వారి చిత్రపటం అందజేస్తున్న ఆలయ సభ్యులు

సారంగాపూర్: దుబ్బరాజరాజేశ్వరస్వామివారిని ఆర్థికమంత్రి ఈటల రాజేందర్ ఓఎస్డీ దంపతులు బుధవారం దర్శించుకున్నారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారి చిత్రపటాలను అందజేశారు. అంతకుముందు ఆలయం ఆధ్వర్యంలో వారికి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు తోడేటి శేఖర్ గౌడ్, గుర్నాథం లక్ష్మీమల్లారెడ్డి, ఈవో కాంతరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పోతారంలో అధికారుల ఆకస్మిక సందర్శన


మొక్కలకు నీరు పోస్తున్న అధికారులు

కథలాపూర్: మండలంలోని పోతారం గ్రామంలో బుధవారం ఆకస్మిక సందర్శన నిర్వహించారు. గ్రామంలో మూడో విడత హరితహారం కార్యక్రమంలో భాగంగా నాటిన మొక్కలను పరిశీలించారు. మొక్కలకు నీరు పోశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి రాజన్న, ఎంపీపీ తొట్ల నర్సు, ఏపీఓ రాజేందర్, సర్పంచ్ కవిత తదితరులు పాల్గొన్నారు.

మాదాపూర్ కాలనీలో వైద్యశిబిరం

కోరుట్ల: పట్టణంలోని మాదాపూర్ కాలనీలో బుధవారం కరీంనగర్ మాక్స్యక్యూర్ ఆసుపత్రి నిర్వాహకులు ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వార్డు కౌన్సిలర్ వాహెబ్ తదితరులు శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం వైద్యులు కాలనీ వాసులకు పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంపీ అసోసియేషన్ సభ్యులు అబ్దుల్లా, కృష్ణ, కాలనీ పెద్ద మనుషులు సోగ్రాబి, సులేమాన్, అర్షద్, వాజిద్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీడీఓ సంతోష్‌కు సన్మానం


ఎంపీడీవో సంతోష్‌ను సన్మానిస్తున్న నాయకులు

కోరుట్ల రూరల్: స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా ఉత్తమ గ్రూప్ - 2 అధికారిగా అవార్డు అందుకున్న ఎంపీడీఓ గంగుల సంతోష్‌ను బుధవారం కోరుట్లలో పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, ఉద్యోగులు ఘనంగా సన్మానించారు. పట్టణంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో పూలమాలలు, శాలువలతో సంతోష్‌ను సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల సర్పంచ్‌ల ఫోరం నాయకులు దారిశెట్టి రాజేశ్‌తో పాటు పలువురు ప్రజా ప్రతి నిధులు, నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు

పథకాలను విజయవంతం చేయాలి

● పైడిమడుగులో అధికారుల బృందం పర్యటన

కోరుట్ల రూరల్: క్షేత్ర స్థాయిలో ప్రభుత్వ పథకాలను విజయవంతం చేయాలి ఈజీఎస్ ఏపీడీ దొంతుల వరదరాజన్, తహసీల్దార్ సత్యనారాయణ, ఎంపీడీఓ గంగుల సంతోష్‌లు అన్నారు. బుధవారం మండలంలోని పైడిమడుగు గ్రామంలో అధికారుల బృందం పర్యటించింది. ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి పనుల అమలును పరిశీలించారు. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించారు. అంగన్‌వాడీ కేంద్రం, ప్రభుత్వ పాఠశాల, రేషన్ దుకాణాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ప్రభుత్వ కార్యాక్రమాలు క్షేత్రస్థాయిలో పూర్తయినప్పుడే లక్ష్యాలు నెరవేరుతాయన్నారు. కాగా హరిత హారం కార్యక్రమంలో భాగంగా నాటిన మొక్కలకు నీరు పోశారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.


ఇళ్ల నిర్మాణాలను పరిశీలిస్తున్న అధికారులు


ప్రభుత్వ పాఠశాలను తనిఖీ చేస్తున్న అధికారులు

పాఠశాల అభివృద్ధికి చేయూత



అంబారిపేట పాఠశాలకు ఇచ్చిన ప్లాస్టిక్ వాటర్ ట్యాంక్

కథలాపూర్: మండలంలోని పలు పాఠశాలల అబివృద్ధి కోసం పలువురు చేయూతనందించి ఉదారతను చాటుకున్నారు. అంబారిపేట ఉన్నత పాఠశాలకు గోపు శ్రీనివాస్, నేతికుంట రఘులు రూపాయలు ఎనిమిది వేలు వాటర్ ట్యాంక్‌కు అందించగా, కథలాపూర్‌కు చెందిన మామిడి నారాయణరేడ్డి మెరిట్ విద్యార్థులకు రు.5వేలు, తక్కళ్లపల్లి పాఠశాలకు ఆర్‌వో ప్లాంట్ ఏర్పాటుకు బైండ్ల ఆశోక్ అనే గల్ఫ్ ప్రవాసి రు 30వేలు, పోచంపల్లి సాయాబు మైక్‌సెట్ తిరుక్కోవెల లక్ష్మణ స్వామి రూ.50 వేల డిపాజిట్ చేసి విద్యార్థులను ప్రోత్సాహించాలని నిర్ణయించారు.

హరితహారం వేగవంతం చేయాలి

కథలాపూర్: హరితహారం వేగవంతం చేయాలని జిల్లా పంచాయతీ అధికారి రాజన్న అన్నారు. బుధవారం మండల పరి షత్ కార్యాలయంలో గ్రామ నోడల్ అధికా రులు, సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. మండలంలోని 7.20 లక్షల మొక్కలు లక్ష్యం కాగా ఇప్పటివరకు 2.80 లక్షల మొక్కలు నాటడం జరిగిందన్నారు. లక్ష్యం మేరకు మొక్కలు నాటాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, బీట్ అధికారి, టెక్నికల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

ఎన్‌డీఎస్ఎల్‌ను సర్కారు టేకోవర్ చేసుకోవాలి

మెట్‌పల్లి: బోధన్, ముత్యంపేట, ముంబోజిపల్లి ఎన్‌డీఎస్ఎల్ కర్మాగారాలను ప్రభుత్వం వెంటనే టేకోవర్ చేసుకోవాలని మెట్‌పల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు బెజ్జారపు శ్రీనివాస్ డిమాండ్ చేశారు. బుధవారం 201వ రోజు పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే కొమిరెడ్డి రాములు నివాసం వద్ద కాంగ్రెస్ రిలే నిరాహార దీక్ష శిబిరం కొనసాగింది. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడారు. ఎన్‌డీఎస్ఎల్ కర్మాగారాలను సర్కారు టేకోవర్ చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మెట్‌పల్లి కాంగ్రెస్ నాయకులు పొట్ట రాజేశ్వర్, చిదుగు కృష్ణ గౌడ్, రాజం, వెంకయ్య, నరసింహచారీ, లక్ష్మణ్, అంజన్న, రాజేందర్, హన్మాండ్లుతో పాటు పలువురు కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



మెట్‌పల్లిలో దీక్ష చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

ఇంటర్వ్యూ



మెళకువలు పాటిస్తే అధిక దిగుబడులు

లావణ్య, వ్యవసాయాధికారి, కోరుట్ల మండలం

ప్ర: సాగులో మెళకువలు అందించడానికి చర్యలు చేపడుతున్నారా..?

జ: మండలంలోని అన్ని గ్రామాల్లో రైతులకు ఎప్పటికప్పుడు సాగులో మెళకువలను అందిస్తున్నాం. అవసరమైన సందర్భాల్లో వ్యవసాయ క్షేత్రాలను సందర్శించి అంశాలపై వివరిస్తున్నాం.

ప్ర: గ్రామాల్లో సభలు నిర్వహిస్తున్నారా..?

జ: అన్ని గ్రామాల్లో రైతులను మరింత చైతన్యపరిచే విధంగా ప్రత్యేక గ్రామసభలను నిర్వహిస్తున్నాం. ప్రభుత్వం అందిస్తున్న పథకాలను వివరిస్తున్నాం. వాటిని అర్హులైన వారికి అందించేందుకు చర్యలు తీసుకుంటున్నాం.

ప్ర: తెగుళ్ల నివారణపై ఎలాంటి అవగాహన కల్పిస్తున్నారు..?

జ: రైతులు సాగు చేసిన పంటల్లో వచ్చే ఆయా తెగుళ్లపై వివరిస్తున్నాం. వాటి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరిస్తున్నాం. సేంద్రియ ఎరువులను వినియోగించాలని ప్రోత్సాహిస్తున్నాం.

- కోరుట్లరూరల్

వార్డు సందర్శనతో సమస్యల సత్వర పరిష్కారం

● మున్సిపల్ కమిషనర్ వాణిరెడ్డి

కోరుట్ల: వార్డు సందర్శనతో సమస్యల సత్వర పరిష్కారం సాధ్యమవుతుందని కోరుట్ల మున్సిపల్ కమిషనర్ వాణిరెడ్డి అన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు బుధవారం పట్టణంలోని 5, 6వ వార్డుల్లో ఒక రోజు వార్డు సందర్శన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీలోని అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలలను ఆమె తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు అందిస్తున్న పౌష్టికా హారం, పాఠశాలలో అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. వార్డులో స్వచ్ఛ భారత్ కార్యక్రమంపై ఆరా తీశారు. ప్రతీ ఇంటికి వ్యక్తిగత మరుగుదొడ్లను నిర్మించు కోవా లని, బహిరంగ మలవిసర్జన చేయవద్దని సూ చించారు. ఈ కార్యక్రమంలో ఆయా వార్డుల కౌన్సిలర్లు రెంజర్ల కల్యాణి, ఆడెపు కమల, మున్సిపల్ సానిటరీ ఇన్స్‌పెక్టర్ రాజయ్య, సీనియర్ అసిస్టెంట్ శ్రీహరి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.


ప్రభుత్వ పాఠశాలను తనిఖీ చేస్తున్న కమిషనర్ వాణిరెడ్డి


అంగన్‌వాడీ క్రేంద్రాన్ని తనిఖీ చేస్తున్న కమిషనర్

● **పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి**

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకున్నప్పుడే రోగాలు దరిచేరవని కోరుట్ల మున్సిపల్ కమిషనర్ వాణిరెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని డ్రైరిసోర్స్ సెంటర్‌ను ఆమె పరిశీలించారు. మున్సిపల్ వాహనాల నుంచి సెగ్రిగ్రేషన్ చేసిన చెత్తను కంపోస్టు ఎరువుగా తయారు చేస్తున్న విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయా కాలనీల్లో గృహ యజమానులకు పలు సలహాలు, సూచనలు అందించారు. తడి చెత్త, పొడి చెత్తను వేర్వేరుగా మున్సిపల్ సిబ్బందికి అందించాలని సూచించారు. వర్షాకాలంలో ప్రజలు అప్ర మత్తంగా ఉండాలని సూచించారు. చెత్తచెదారం ఇళ్ల పరిసరాల్లో వేయడం వల్ల అనారోగ్య సమస్యలు ఎదురయ్యే అవకాశముందని తెలిపారు. మురికి నీరు నిలువ ఉండకుండా చూసుకోవాలని, కుండీలు, టైర్లలో, కూలర్లలో నీరు నిలువ ఉంచకుండా చూసుకోవాలని సూచించారు. మున్సిపల్ డీఈ ప్రభాకర్‌రెడ్డి, సానిటరీ ఇన్స్‌పెక్టర్‌లు రాజ య్య, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రవేశాలకు స్పాట్ కౌన్సెలింగ్

జగిత్యాల అర్బన్: వేములవాడలోని తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల డిగ్రీ మహిళా కళాశాలలో ప్రథమ సంవత్సరం ప్రవేశాలకు మహిళా అభ్యర్థులకు స్పాట్ కౌన్సెలింగ్ నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ అశోక్ బుధవారం ఒక ప్రకటనలో కోరారు. స్పాట్ కౌన్సిలింగ్ 17, 18 తేదీల్లో ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పెద్దపల్లి, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన మహిళా అభ్యర్థు హాజరు కావాలని కోరారు. పూర్తి వివరాలకు 9490864547 నంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

తట్టు, రుబెల్లా టీకాలపై అవగాహన ర్యాలీ

జగిత్యాల టౌన్: తొమ్మిది నెలల నుంచి 15 సంవత్సరాల వయస్సు ఉన్న వారికి తప్పని సరిగా రుబెల్లా, తట్టు టీకా వేయించాలని బల్దియా చైర్‌పర్సన్ విజయలక్ష్మి సూచించారు. బుధవారం వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో తట్టు, రుబెల్లా టీకా కార్యక్రమంపై నర్సింగ్ కళాశాల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. అంతకుముందు చైర్‌పర్సన్ జెండా ఊపి ర్యాలీ ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా ఉపవైద్యాధికారి జైపాల్ రెడ్డి, జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి సమియోద్దీన్, డీటీసీవో శ్రీనివాస్, వైద్య సిబ్బంది రాజేశం, శ్రీదర్, రమేష్, వేణుగోపాల్, మాధురి, మధుకర్, అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న నర్సింగ్ విద్యార్థులు



రాయికల్‌లో..

రాయికల్‌లో...

రాయికల్: పదిహేనేళ్లలోపు బాల బలికలందరికి ఎంఆర్‌టీకా వేయించాలని రాయికల్ మండల కేంద్రంలో బుధవారం వైద్యులు, సిబ్బంది, ఆశాకార్యకర్తలు ర్యాలీ నిర్వహించారు. తల్లిదండ్రులు పిల్లలకు ఈటీకా వేయించాలని సూచించారు. వైద్యులు చైతన్యసుధ, ప్రవీణ్‌చంద్ర, వెంకన్న, సూపర్‌వైజర్‌లు శ్రీదర్, సలీం, కమలకుమారి పాల్గొన్నారు.

న్యాయవాదుల విధుల బహిష్కరణ

జగిత్యాల టౌన్: ఫస్ట్ అడిషనల్ మున్సిఫ్ కోర్టు జడ్జి మధును జగిత్యాల పట్టణానికి చెందిన తాటిపర్తి పరీక్షిత్ రెడ్డి అనే వ్యక్తి దూషించినందుకు నిరసనగా న్యాయవాదులు బుధవారం విధులు బహిష్కరించారు. మూడు రోజుల పాటు విధులు బహిష్కరిస్తామని పేర్కొన్నారు. బార్ అసోషియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

అవగాహన సదస్సు

జగిత్యాల అర్బన్: జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో బుధవారం జాతీయ స్వదేశి సురక్షా ఉద్యమంపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రిన్సిపాల్ కిషన్ పాల్గొన్నారు.

జాతీయ స్థాయి కిక్ బాక్సింగ్‌కు ధర్మపురి విద్యార్థి

జగిత్యాల టౌన్(ధర్మపురి): హైదరాబాదల్‌లో ఈ నెల 13న నిర్వహించిన రాష్ట్రస్థాయి కిక్‌బాక్సింగ్ పోటీలో ధర్మపురి పట్టణంలోని శ్రీచైతన్య డిగ్రీ కళాశాలకు చెందిన మామిడిపల్లి గణేష్ అండర్-22లోని 50కేజీల విభాగంలో పాయింట్ ఫైట్‌లో గోల్డ్ మెడల్ సాధించాడు. సెప్టెంబరు 6నుంచి 13వ తేదీ వరకు ఛత్తీస్‌గఢ్‌లో నిర్వహించనున్న జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొననున్నాడు. ఈ సందర్భంగా గణేష్‌ను కళాశాల ప్రిన్సిపాల్ లింగమూర్తి, అధ్యాపకులు వొజ్జల రమేష్, మహేష్, రాంబాబు, గణేష్, రాజ్‌కుమార్ అభినందించారు.

వైద్యశాఖ రాష్ట్ర పరిశీలకుడి పర్యటన

జగిత్యాల టౌన్: జిల్లాలో బుధవారం వైద్య ఆరోగ్యశాఖ రాష్ట్రస్థాయి మీజిల్స్ రుబెల్లా టీకా ప్రత్యేక పరిశీలకులు రవికుమార్ జిల్లాలో పర్యటించారు. మీజిల్స్ రుబెల్లా టీకా కార్యక్రమంపై పూర్తి వివరాలను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి సుగంధినిని అడిగి తెలుసుకున్నారు.డీఐవో సమియోద్దీన్, శ్రీనివాస్, ఉపవైద్యాధికారి జైపాల్ రెడ్డి పాల్గొన్నారు.

జిల్లా ఫిషరీస్ అధికారిగా రాణా ప్రతాప్

జగిత్యాల అగ్రికల్చర్: జిల్లా ఫిషరీస్ అధికారిగా రాణా ప్రతాప్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు ఫిషరీస్ అధికారిగా ఉన్న అంజయ్య సిరిసిల్లకు బదిలీపై వెళ్లారు. కరీంనగర్‌లో విధులు నిర్వహించిన రాణా ప్రతాప్ జగిత్యాలకు బదిలీపై వచ్చారు.

మృతి చెందిన సబ్సిడీ గొర్రెలు

సారంగాపూర్: సబ్సిడీపై అందజేసిన ఐదు గొర్రెలు మృతి చెందినట్లు లబ్దిదారులు తెలిపారు. మండల కేంద్రంలో గొర్రె యూనిట్లకు ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరు జిల్లా నుంచి 23 యూనిట్లను తీసుకువచ్చారు. అందులో నుంచి పంపిణీ చేసిన గొర్రెలు మృతి చెందాయి.

లింగంపేటలో మెట్‌పల్లి సబ్‌కలెక్టర్ తనిఖీ

మేడిపల్లి: మేడిపల్లి మండలంలోని లింగంపేట గ్రామాన్ని మెట్‌పల్లి సబ్ కలెక్టర్ ముషారఫ్ అలీ ఫారూఖీ తనిఖీ చేశారు. హరితహారం కార్యక్రమంలో భాగంగా నాటిన మొక్కలను పరిశీలించారు. మొక్కలను సంరక్షించాలని, తప్పని సరిగా నీరు పోయాలని ఆదేశించారు. మొక్కల సంరక్షణ బాధ్యతగా చేపట్టాలన్నారు. అనంతరం ప్రభుత్వ ఉన్నత, ప్రాథమిక పాఠశాలలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. తప్పని సరిగా మెనూ పాటించాలన్నారు. పాఠశాలలో ఇబ్బందులపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థుల హాజరు పట్టికను పరిశీలించారు. బడి మానేసిన పిల్లలుంటే గుర్తించాలని, పాఠశాలల్లో చేర్పించాలని ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు. తహసీల్దారు వెంకటేష్, ఆర్ఐ రహూఫ్ తదితరులు పాల్గొన్నారు.



భోజనం పరిశీలిస్తున్న సబ్‌కలెక్టర్

రోళ్లవాగు నిర్మాణానికి ప్రభుత్వ భూమి పత్రాలు అందజేత

బీర్‌పూర్: రోళ్లవాగు ఆధునికీకరణ పనుల కోసం రెవెన్యూ భూములకు సంబంధించిన 38ఎకరాల పత్రాలను తహసీల్దార్ రాజేందర్ బుధవారం ఎస్సారెస్పీ డీఈ చెక్రునాయక్‌కు అందజేశారు. ఎస్సై ఆరోగ్యం, ఆర్ఐ ముక్తార్‌లీ, సీనియర్ అసిస్టెంట్ సురేందర్ రావు, పీఆర్ఏఈ రాజమల్లయ్య, వీఆర్వో నచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఎన్నిక ఏకగ్రీవం



ఎన్నికైన కార్యవర్గంతో నాయకులు

జగిత్యాల టౌన్: హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ అసోసియేషన్ జిల్లా శాఖను బుధవారం జిల్లా కేంద్రంలోని వెనకబడిన తరగతుల వసతి గృహంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఎం.వెంకటరెడ్డి, అసోసియేట్ అధ్యక్షుడిగా ఆర్. భాస్కర్, ప్రధాన కార్యదర్శిగా కె. శ్రీనివాస్ నాయక్, ఉపాధ్యక్షులు-1గా సిహెచ్.పద్మావతి, ఉపాధ్యక్షులు-2గా ఆర్. మహేందర్, కోశాధికారిగా ఎం.భద్రయ్య, సంయుక్త కార్యదర్శి-1గా కె. శారద, సంయుక్త కార్యదర్శి-2గా టి.శ్రీలత, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా ఎస్.వేణుగోపాల్, ప్రచార కార్యదర్శి జి.మహేందర్ రెడ్డి, కార్యవర్గ సభ్యులుగా 1. ఎ.ప్రవీణ్ కుమార్, 2.వి. రమేష్ ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి టీఎన్జీవోల జిల్లా కో కన్వీనర్, భోగ శశిధర్, ఎన్నికల పరిశీలకులు టీ ఉద్యోగ ఐకాస గౌరవాధ్యక్షులు హరి అశోక్ కుమార్ తెలిపారు.

తెలంగాణ జాగృతి జిల్లా కమిటీ

జగిత్యాల అర్బన్: తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత ఆదేశాల మేరకు జిల్లాకు పూర్తి స్థాయి కమిటీని నియమించినట్లు జిల్లా కన్వీనర్ చర్లపల్లి అమర్‌దీప్ గౌడ్ బుధవారం తెలిపారు. జిల్లా కోకన్వీనర్లుగా వెల్మల శ్రీనివాస్ రావు, తాటిపాముల రాజేందర్‌లను నియమించారు. జిల్లా అధికార ప్రతినిధిగా భైరం హరికిరణ్, కోశాధికారిగా మిసాక్ అహ్మద్, ఆరోగ్య విభాగం జిల్లా కన్వీనర్‌గా రేవతి, రైతు జాగృతి జిల్లా కన్వీనర్‌గా ఏలేటి సత్యనారాయణ రెడ్డి, జిల్లా పీఆర్వోగా మేకల ప్రవీణ్‌ను నియమించారు. నియోజకవర్గ కన్వీనర్‌లుగా నీలగిరి రాజేందర్‌రావు, ఎండీ జావిద్, సిరంగి సంతోష్‌ను నియమించారు.

రేపు బీడీ కార్మికుల సదస్సు

జగిత్యాల టౌన్: బీడీ కార్మికుల సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కేంద్రంలోని నిజామాబాద్ రోడ్‌లో ఉన్న రాయల్ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించనున్న సదస్సును విజయవంతం చేయాలని ఉమ్మడి కరీంనగర్ జిల్లా కార్యదర్శి సుదీర్ కుమార్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని బీడీ కార్మిక భవన్‌లో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో నామని లక్ష్మీ, గంగం స్వామి, ముత్యాం, దేవదాసు, రాజు, విజయ్ కుమార్, రాము, లత, రాజన్న తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడిగా కలెక్టర్

సారంగాపూర్: తనిఖీల్లో భాగంగా మండల కేంద్రంలోని కస్తూర్బాపాఠశాలను బుధవారం పరిశీలించిన కలెక్టర్ డాక్టర్ శరత్ పాఠాలు బోధించారు. భవిష్యత్తులో ఏమి కావాలనుకుంటున్నారని విద్యార్థులను ప్రశ్నించారు. కలెక్టర్, ఐపీఎస్, డాక్టర్, టీచర్, పోలీస్ అవుతామని విద్యార్థులు సమాధానం చెప్పారు. కలెక్టర్ కావాలంటే ఇలా చదవాలని సుదీర్ఘంగా పిల్లలతో మాట్లాడారు. ఈ సందర్భంగా విద్యార్థులు కలెక్టర్‌ను ప్రశ్నలు అడుగుతూ అనేక విషయాలు తెలుసుకున్నారు.

వివాదాస్పద భూమి పరిశీలన



వివాదస్పద భూమిని పరిశీలిస్తున్న ఆర్డీవో

బీర్‌పూర్: కొల్వాయి పరిధిలోని హామ్లెట్ గ్రామం చిన్నకొల్వాయి సమీపంలో సర్వే నంబర్ 306ను బుధవారం జగిత్యాల ఆర్డీవో నరేందర్ పరిశీలించారు. ధర్మపురి మండలంలోని ఆరవెల్లి, బీర్‌పూర్ మండలంలోని చిన్నకొల్వాయి గ్రామాలకు చెందిన వారు కొన్నేళ్లుగా 306 సర్వే నంబర్ తమకే చెందుతుందని పంటలు వేయడం మరోవర్గం వేసిన పంటలలను పెరికి వేయడం సంఘటనలు తరచూ జరుగుతున్నాయి. సమస్య శాశ్వత పరిష్కారం కోసం రెండు వర్గాలతో చర్చించారు. తహసీల్దార్ రాజేందర్, ఆర్ఐ ముక్తార్‌లీ, వీఆర్వో సంజీవ్ పాల్గొన్నారు.

ఊరూరా ఉత్సవాలు నిర్వహించాలి



పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

జగిత్యాల టౌన్: సర్దార్ సర్వాయి పాపన్న 367వ జయంతి ఉత్సవాలను జగిత్యాల జిల్లాలో ఊరూరా గౌడ కులస్థులు ఘనంగా నిర్వహించాలని జగిత్యాల జిల్లా గౌడ సంఘం అధ్యక్షుడు గొల్లపల్లి చంద్రశేఖర్ గౌడ్ పిలుపునిచ్చారు. బుధవారం జిల్లా గౌడ సంఘం కార్యాలయంలో ముఖ్య నాయకుల సమావేశాన్ని నిర్వహించారు. శుక్రవారం నిర్వహించనున్న జయంతి ఉత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల పట్టణ అధ్యక్షుడు నాగుల కిషన్ గౌడ్, కార్యదర్శి భూసారపు శ్రీనివాస్ గౌడ్, గౌడ సంఘం సలహాదారుడు నేరెళ్ల మల్లేశం గౌడ్, సభ్యులు పాల్గొన్నారు.

సినిమా గైడ్

జగిత్యాల

బాలాజీ - పిదా
దుర్గరాజ కళా మందిర్ - దండుపాళ్యం-2
నటరాజ్ - జయ జానకి నాయక
శ్రీ శ్రీనివాస - లై
శ్రీరామ- నేనే రాజు..నేనే మంత్రి

రాయికల్

రాజశ్రీ - పటేల్ సర్..
మహేశ్వరి - శమంతకమణి

జమ్మికుంటలో టాస్క్‌ఫోర్స్ దాడులు

● 600లీటర్ల పల్లి నూనె సీజ్ చేసిన అధికారులు ● రూ.10లక్షల విలువ చేసే కాలం చెల్లిన సరుకులు స్వాధీనం

● రూ.లక్ష విలువ చేసే గుట్కా ప్యాకెట్లు పట్టివేత

జమ్మికుంట: పట్టణంలో జరుగుతున్న కల్తీ దందాలపై టాస్క్‌ఫోర్స్ అధికారులు బుధవారం దాడులు నిర్వహించారు. బచ్చు వీరుమల్లు ఆయిల్ మిల్లులో తనిఖీలు నిర్వహించిన అధికారులకు పల్లి నూనె తయారీలో పటిక ఉపయోగించడం చూసి కంగు తిన్నారు. బిల్ బుక్‌లు, పలు రికార్డులు పరిశీలించారు. పల్లి నూనె శాంపిల్స్ సేకరించి, సుమారు 600ల లీటర్ల నూనెను సీజ్ చేశారు. మిల్లు నిర్వాహకుడిపై కేసు నమోదు చేశారు. అనంతరం బొమ్మలగుడి సమీపంలోని గణేష్ ఫ్లోర్ మిల్లులో తనిఖీలు చేపట్టారు. 300ల కిలోల కారం, 20కిలోల పసుపులో కల్తీ జరిగినట్లు ప్రాథమికంగా నిర్ధాణకు వచ్చి స్వాధీనం చేసుకున్నారు. పాత అంబేద్కర్ చౌరస్తా సమీపంలోని రెండు సంపత్ పాన్ షాపుల్లో దాడులు నిర్వహించి రూ.లక్షల విలువ చేసే గుట్కా ప్యాకెట్లు స్వాధీనం చేసుకున్నారు. నిర్వాహకులను అదుపులోకి తీసుకున్నారు. పాత రైల్వే గేట్ సమీపంలోని మహేశ్వర కిరాణంలో 5క్వింటాళ్ల రేషన్ బియ్యం, 18లీటర్ల కిరోసిన్, రూ.5వేల విలువ గల గుట్కా ప్యాకెట్లు, మిర్యాలకారి రాజు అనే వ్యక్తి వద్ద 80 లీటర్ల కిరోసిన్ పట్టుకున్నారు. మండలంలోని రామన్నపల్లి గ్రామంలో కల్తీ ఆయిల్, క్యాన్సర్ కారక కెమికల్స్ ఉపయోగిస్తూ తినుబండరాలు తయారు చేస్తున్న పాండు కన్ఫెక్షనరి షాపులో తనిఖీలు చేపట్టి రూ.లక్ష విలువ చేసే సామగ్రి స్వాధీనం చేసుకున్నారు. పట్టణంలోని కొండి రమేష్‌కు చెందిన ఆర్ఎస్‌కే ఏజెన్సీపై దాడి చేశారు. కాలం చెల్లిన సరుకులు కొనుగోలు చేసి వాటిపై ఉన్న లేబుల్స్‌ను తొలగించి, తాను తయారు చేసుకున్న లేబుల్స్‌ను అంటించడం, కాలం చెల్లిన సరుకులను పెద్ద ఎత్తున నిల్వ చేయడం, వాటిని బయట షాపుల్లో విక్రయిస్తున్నట్లు గుర్తించారు. రూ.10లక్షల సరుకులను స్వాధీనం చేసుకున్నారు. ట్రాలీలో పెద్దఎత్తున తీసుకువచ్చిన నకిలి అల్లంను షాపుల్లో విక్రయిస్తున్న సమాచారం అందుకున్న అధికారులు ట్రాలీతో సహా స్వాధీనం చేసుకున్నారు. అనంతరం స్థానిక పోలీస్‌స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో టాస్క్‌ఫోర్స్ సీఐ గౌస్‌బాబా, ఫుడ్ ఇన్స్‌పెక్టర్ అమృత శ్రీలు మాట్లాడుతూ జమ్మికుంటలో పెద్దఎత్తున కల్తీ దందా సాగుతుందన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆర్ఎస్‌కె ఏజెన్సీస్‌లో పెద్దఎత్తున కాలం చెల్లిన సరుకులు లభ్యమైనట్లు తెలిపారు. వాటి అన్నింటిని దగ్ధం చేయనున్నట్లు తెలిపారు. బచ్చు వీరమల్లయ్య ఆయిల్ మిల్లులో పటిక ఉపయోగించి ఆయిల్ తయారు చేయడం దారుణమన్నారు. సేకరించిన శాంపిల్స్‌లను ల్యాబ్‌కు పంపిస్తామని, రిపోర్ట్ వచ్చిన వెంటనే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. దాడుల్లో ఎస్ఐలు కిరణ్, నాగరాజు, సిబ్బంది బండి రవి, తదితరులు పాల్గొన్నారు.



ఆయిల్ మిల్లులో తనిఖీలు నిర్వహిస్తున్న అధికారులు

● స్థానిక అధికారుల ఉత్తుత్తి తనిఖీలు

పట్టణంలోని టాస్క్‌ఫోర్స్ అధికారుల తనిఖీల్లో రూ.లక్ష విలువ చేసే గుట్కా ప్యాకెట్లు పట్టుబడడంతో స్థానిక అధికారుల తనిఖీలు ఏ మేర ఉన్నాయో తేటతెల్లం అవుతున్నాయి. కేవలం రెండు పాన్ షాపుల్లో దాడులు చేస్తేనే గుట్కా, అంబర్ లాంటి ప్యాకెట్లు ఇంత పెద్దఎత్తున పట్టుబడ్డాయంటే, మిగితా కొన్ని పాన్ షాపులు, హోల్‌సెల్ కిరాణ షాపుల్లో తనిఖీలు చేస్తే గుట్కాలు ఏ మేర పట్టుబడుతాయో తెలుస్తుందన్నారు.

శాతవాహన యూనివర్సిటీకి వైస్‌చాన్స్‌లర్‌ను నియమించాలి

రాష్ట్ర బీసీ యుజవన సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ తంగెళ్లపల్లి రాజ్‌కుమార్ డిమాండ్

టవర్‌సర్కిల్: నగరంలోని శాతవాహన యూనివర్సిటీకి వెంటనే వైస్ చాన్స్‌లర్‌ను నియమించాలని రాష్ట్ర బీసీ యువజన సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ తంగెళ్లపల్లి రాజ్‌కుమార్ డిమాండ్ చేశారు. బుధవారం నగరంలోని జిల్లా బీసీ యువజన సంఘం అధ్యక్షుడు సర్దార్ రణధీర్‌సింగ్ ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తంగెళ్లపల్లి రాజ్‌కుమార్ హజరై మాట్లాడుతూ శాతవాహన యూనివర్సిటీకి రెండు సంవత్సరాల నుంచి రెగ్యులర్ వైస్‌చాన్స్‌లర్ లేనందున పరిపాలన అస్తవ్యస్తంగా మారిందని, సకాలంలో పరీక్షల నిర్వహణ జరగడం లేదన్నారు. సకాలంలో పరీక్ష ఫలితాలు విడుదల చేయడం లేదని, శాతవాహన యూనివర్సిటీ పరిధిలోని గత కళాశాలల్లో ఉన్న సమస్యలు పరిష్కరించడంలో అధికారులు చొరవ చూపడం లేదని, యూనివర్సిటీలో నూతన కోర్సులు ప్రవేశ పెట్టడంలో అధికారులు చొరవ చూపడం లేదన్నారు.

అదే విధంగా యూనివర్సిటీకి రెగ్యులర్ వైస్ చాన్స్‌లర్‌ను నియమించినట్లయితే యూనివర్సిటీలో ఉన్న సమస్యలకు పరిష్కారం లభిస్తుందన్నారు. రెగ్యులర్ చాన్స్‌లర్, పాలక మండలిని నియామకం వల్ల కళాశాలలు అభివృద్ధి చెందగలవన్నారు. 200 మంది ఉండాల్సిన బోధన సిబ్బంది రెగ్యులర్, అవుట్ సోర్సింగ్, దినసరి సిబ్బందితో కలిపి బోధనేతర సిబ్బంది ఉండాల్సి ఉండగా కేవలం 129 మంది సిబ్బంది మాత్రమే ఉన్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం చొరవ తీసుకొని సిబ్బందిని భర్తీ చేయాలని, అదే విధంగా వైస్ చాన్స్‌లర్‌ను నియామకం చేయాలని బీసీ యువజన సంఘం డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ యువజన సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీరాముల శ్రీకాంత్, నగర ప్రధాన కార్యదర్శి అన్నారపు సాయికుమార్, నగర ఉపాధ్యక్షుడు హరిరామకృష్ణ, శివ, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

అత్యాచారయత్నం కేసులో జైలుశిక్ష

కరీంనగర్ లీగల్: అత్యాచారయత్నం కేసులో స్థానిక కోతిరాంపూర్‌కు చెందిన భల్లు వెంకటేశ్(30)కు రెండేళ్ల జైలుశిక్షతోపాటు 1500 రూపాయల జరిమానా విధిస్తూ కరీంనగర్ అసిస్టెంట్ సెషన్స్ జడ్జి కుషా తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ కథనం మేరకు... స్థానిక సుభాష్‌నగర్‌కు చెందిన యువతి(26) జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ల్యాబ్ టెక్నిషియన్‌గా విధులు నిర్వర్తిస్తుంది. 2016 ఆగస్టు 13 రోజున మధ్యాహ్నం సదరు యువతి యదావిధిగా విధుల్లో ఉండగా స్థానిక కోతిరాంపూర్‌కు చెందిన భల్లు వెంకటేశ్(30) రూంలోకి చొరబడి అత్యాచారయత్నానికి పాల్పడ్డాడు. యువతి కేకలు వేయగా రూం నుంచి పారిపోయాడు. ఈ విషయమై కరీంనగర్ టుటౌన్ పోలీసులకు ఫిర్యాదు చేయగా అప్పటి ఎస్ఐ చంద్రశేఖర్ నిందితుడు భల్లు వెంకటేశ్‌పై సెక్షన్లు 448, 342, 354 ఐపీసీ కింద కేసు నమోదు చేసి అరెస్టు చేసి కేసు దర్యాప్తు చేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కేవీ వేణుగోపాల్‌రావు సాక్షులను విచారించారు. కేసు పూర్వాపరాలు పరిశీలించిన న్యాయమూర్తి నిందితుడికి రెండేళ్ల జైలుశిక్ష, జరిమానా విధించారు.

ద్విచక్రవాహనాలు ఢీకొని యువకుడి మృతి

యైటింక్లయిన్‌కాలనీ: టూటౌన్ పోలీస్‌స్టేషన్ పరిధి కాలనీలో బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మందల రాకేష్(24) అనే యువకుడు మృతిచెందాడు. పోస్టాఫీస్ ఏరియాలో తన స్నేహితులైన మాదాసు మల్లేష్, సార్ల నరేష్‌లతో కలసి ఒకే బైక్‌పై చిల్డ్రన్స్ పార్క్‌వైపు వెళ్తూ ఎదురుగా వస్తున్న మరో ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టారు. ఈక్రమంలో బైక్ పక్కన చెత్తకుండీకి తగలడంతో రాకేష్ తలకు తీవ్ర గాయమై రక్తస్రావమైంది. రాకేష్‌తో సహా బైక్‌పై ఉన్న మల్లేష్, నరేష్‌లకు స్వల్పగాయాలయ్యాయి.

సిబ్బంది గాయపడ్డవారిని గోదావరిఖని ఏరియా ఆసుపత్రికి తరలించారు. రాకేష్ పరిస్థితి విషమించడంతో కరీంనగర్ తరలించే క్రమంలో బసంత్‌నగర్ వద్ద మృతి చెందాడు.

గూడ్సు రైలు ఢీకొని 27 గొర్రెల మృతి

మెట్‌పల్లి: మండలంలోని చింతలపేట గ్రామశివారులో ఓ గూడ్సు రైలు ఢీకొని బుధవారం 27 గొర్రెలు మృతిచెందాయి. గ్రామానికి చెందిన గాజన వేని ఎర్రమల్లయ్య అను వ్యక్తి ఎప్పటి మాదిరిగానే గొర్రెలను గ్రామ శివారులోకి మేతకు తీసుకెళ్లాడు. కరీంనగర్ నుంచి నిజామాబాద్ వై పునకు వెళుతున్న ఓ గూడ్సు రైలు చింతల పేట శివారులో పట్టాలు దాటుతున్న పలు గొర్రెల ను ప్రమాదవశాత్తు ఢీకొంది. సంఘటనలో 27 గొర్రెలు అక్కడి కక్కడే మృతిచెందాయి.

వీటి విలువ సుమారు రూ. 2 లక్షల వరకు ఉంటుందని బాధితులు తెలిపారు. ప్రభుత్వం స్పందించి పరిహారం ఇప్పించాలని బాధిత కాపరి ఎర్రమల్లయ్య కోరుతున్నాడు.



ఆంధ్రాబ్యాంక్ వద్ద నగదు చోరీ

- మహిళ చేతిలో నుంచి రూ. 18 వేలు అపహరణ

మెట్‌పల్లి: పట్టణంలోని ఖాదీ కాంప్లెక్స్‌లో గల ఆంధ్రాబ్యాంక్‌లో బుధవారం చోరీ ఘటన చోటు చేసుకోంది. ఓ మహిళ చేతిలో నుంచి చాకచక్యంగా ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు రూ. 18 వేల నగదును అపరహరించుకవెళ్లారు. మండలంలోని ఆరపేట గ్రామానికి చెందిన శ్రీరామ్ సమాఖ్య మహిళ మండలి సభ్యురాలైన శ్రీరామ కవిత లక్ష రూపాయలను ఖాతాలో జమచేయడాని కి ఆంధ్రాబ్యాంకుకు వచ్చింది. చేతిలో నగదుతో క్యూలో ఉన్న మహిళను గమనించిన ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు ఆమెతో మాటలు కలిపారు. డబ్బులు తక్కువగా ఉన్నాయని లెక్కించి ఇస్తామని ఆమెను నమ్మించారు. లెక్కపెట్టినట్లుగా నటిస్తూ రూ. 18వేలు చాకచక్యంగా అపహరించుకెవెళ్లారు. కౌంటర్ వద్దకు వెళ్లిన మహిళ నగదులో రూ. 18 వేలు తక్కువగా రావడంతో లబోదిబోమంది. సంఘటనపై మెట్‌పల్లిలో పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయనున్నట్లు బాధిత మహిళ పేర్కొన్నారు.

చోరీలకు పాల్పడుతున్న వ్యక్తి అరెస్ట్



దొంగ అరెస్ట్‌ను చూపుతున్న సీఐ

రాయికల్: రాయికల్ మండలంలో పలు దొంగతనాలకు పాల్పడిన సయ్యద్‌అజామ్‌ను బుధవారం రాయికల్‌లో అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు జగిత్యాల రూరల్ సీఐ శ్రీనివాస్‌చౌదరి తెలిపారు. రాయికల్ పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేక రుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నిజామాబాద్‌జిల్లాకు చెందిన సయ్యద్‌అజామ్‌రాయికల్ మండలంలో ఇటీవల రెండిళ్లలో చోరీకి పాల్పడ్డాడు. చోరీ చేసిన బంగారంను విక్రయించడానికి ప్రయత్నిస్తుండగా పోలీసులకు సమాచారం రావడంతో రాయికల్‌లో పోలీసులు పట్టుకున్నారు. అతని వద్దనుంచి రెండున్నర తులాల బంగారం, ఒక ద్విచక్రవాహనంతోపాటు సెల్‌ఫోన్ స్వాధీనం చేసుకున్నామని వివరించారు. ఈ సమావేశంలో ఎస్ఐ శివకృష్ణ, కానిస్టేబుల్ రాజేంధర్ తదితరులు ఉన్నారు.

ఆటో బోల్తా ఆరుగురికి గాయాలు

మానకొండూర్ : మండలంలో ఆటో అదుపుతప్పి బోల్తా పడడంతో అందులో ప్రయాణిస్తున్న ఆరుగురు ప్రయాణికులకు బుధవారం గాయాల య్యాయి. హుజురాబాద్ నుంచి కరీంనగర్‌కు వెళ్తున్న ఆటో మానకొండూర్ సమీపంలో వరంగల్-రాయపట్నం ప్రధాన రహదారిపై సైకిల్‌ను తప్పించబోయి అదుపుతప్పి ఆ టో బోల్తాపడింది. ఈ ప్రమాదంలో మండలంలోని చెంజర్ల గ్రామానికి చెందిన కొండు స్వర్ణలత, కొండు స్వరూప, కొండు సూరవ్వ, వేగురుపల్లికి చెందిన పత్తెం రమేశ్, తిమ్మాపూర్ మండలం రామకృష్ణాపూర్ గ్రామానికి చెందిన ముఖరం, సైదాపూర్ మండలం గుజ్జులపల్లికి చెందిన జెప్పలకు మారస్వామిలకు గాయాలయ్యాయి. సమాచారం తెలుసుకున్న స్థానిక హెడ్‌కానిస్టేబుల్ తిలక్ సంఘటనా స్థలానికి చేరుకొని క్షతగాత్రులను 108 వాహనం ద్వారా కరీంనగర్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

ఎస్సీ, ఎస్టీ కేసుపై డీఎస్పీ విచారణ

బోయినపల్లి : బోయినపల్లి మండలం నీలోజిపల్లి ఆర్‌అండ్ ఆర్ కాలనీలో కూలీని ఇంటి నిర్మాణదారుడు కులం పేరుతో దూషించినట్లు వచ్చిన ఫిర్యాదుపై వేములవాడ డీఎస్పీ అవధాని చంద్రశేఖర్ బుధవారం విచారణ జరిపారు. నీలోజిపల్లి ఆర్‌అండ్‌ఆర్ కాలనీలో అనుముల బాలకిషన్ ఇంటి నిర్మాణాన్ని చేపట్టాడు. అయితే నెల్లూరు జిల్లా ఆత్మకూరుకు చెందిన శివయ్య అనే వ్యక్తి బాలకిషన్‌తో ఇంటి రంగులను వేసేందుకు ఒప్పందం కుదుర్చుకున్నాడు. ఇద్దరి మధ్య ఘర్షణ జరిగినట్లు శివయ్యను కులం పేరుతో బాలకిషన్ దూషించినట్లు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు డీఎస్పీ విచారణ జరిపారు. డీఎస్పీ వెంట రూరల్ సీఐ మాధవి, ఎస్ఐ సురేందర్‌రెడ్డి ఉన్నారు.

గంజాయి పట్టివేత?

తిమ్మాపూర్: మండలంలోని రామకృష్ణకాలనీ వద్ద బుధవారం రోజున ఇద్దరు వ్యక్తుల నుంచి నాలుగు కిలోల గంజాయిని పోలీసులు పట్టుకున్నట్లు సమాచారం. ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసి ఎల్ఎండీ పోలీస్ స్టేసన్‌కు తరలించినట్లు తెలిసింది. దీనిపై పోలీసులు అధికారికంగా ఎలాంటి వివరాలు వెల్లడించలేదు.

గాయాలు నిజమే...

● నేరెళ్ల బాధితుల కేసులో హైకోర్టు వ్యాఖ్య
● చికిత్స వివరాలు సమర్పించాలి
● రెండ వారాలకు కేసు వాయిదా


ఆసుపత్రిలో నేరెళ్ల బాధితుల పరామర్శిస్తున్న నాయకులు (ఫైల్)

ఆంధ్రజ్యోతి, సిరిసిల్ల: నేరెళ్ల బాధితుల కేసును హైకోర్టు బుధవారం విచారించింది. బాధితులకు వైద్య పరీక్షలు చేసిన డాక్టర్లు అందించిన నివేదికను ప్రభుత్వం హైకోర్టుకు సమర్పించింది. వైద్యుల నివేదికలో గాయాలు బాగా అయినట్లుగా వెల్లడి కావడం చర్చనీయాంశమయింది. కోర్టు అందరికీ ఒకే చోట ఇంతగా గాయాలు ఎందుకయ్యాయని ప్రశ్నించినట్లు న్యాయవాదులు తెలిపారు. ఎస్‌ఐ రవీందర్‌ను ఇప్పటికే సస్పెండ్ చేశామని ప్రభుత్వం తరపు న్యాయవాది వివరించారు. దీనిపై స్పందించిన హైకోర్టు సస్పెండ్ చేసిన దానిపై పూర్తి వివరాలు ఇవ్వాలని కరీంనగర్ డీఐజీని ఆదేశించింది. డీఐజీని సుమోటోగా ఈ కేసులో చేర్చింది. కరీంనగర్ ఆసుపత్రిలో చికిత్స పొందిన పూర్తి మెడికల్ రిపోర్టును కూడా రెండు వారాల్లో ఇవ్వాలని కరీంనగర్ ఆసుపత్రి సూపరింటెండెంట్‌ను ఆదేశించింది. దీంతోపాటు కరీంనగర్ జైలులో వారెంట్ గాయాలకు సంబంధించిన పూర్తి రిపోర్టు ఇచ్చే విధంగా జైలర్‌కు ఆదేశాలు ఇచ్చింది. బాధితుల తరపు న్యాయవాది ఈ ఘటనలో ఎస్పీ విశ్వజిత్ కీలక సూత్రధారని వివరించగా పూర్తి నివేదికలు వచ్చిన తరువాత విచారణ జరుపుతామని హైకోర్టు తెలుపుతూ రెండు వారాలకు కేసును వాయిదా వేసింది.

నేరెళ్ల బాధితుల డిశ్చార్జి

వేములవాడ: వేములవాడలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నేరెళ్ల బాధితులు డిశ్చార్జి అయ్యారు. నేరెళ్ల ఘటనలో జైలుకు వెళ్లివచ్చిన ఎనిమిది మంది వేములవాడను వదిలిపెట్టి వెళ్లరాదని కోర్టు షరతు విధించడంతో ఈ నెల 2వ తేదీన వారు వేములవాడకు చేరుకున్నారు. వారిలో పెంట బానయ్య, కోల హరీష్, పసుల ఈశ్వర్, బత్తుల మహేశ్, గందం గోపాల్, చెప్యాల బాలరాజులు చికిత్స కోసం డాక్టర్ మనోహర్ ఆసుపత్రిలో చేరారు. బాధితుల పరిస్థితి కొంత మెరుగవడంతో బుధవారం వైద్యులు డిశ్చార్జి చేశారు. ఈ మేరకు వీరు బద్దిపోచమ్మ వీధిలోని ఓ ప్రైవేటు లాడ్జీలో ప్రస్తుతం ఆశ్రయం పొందారు.

కోర్టుల్లో నిఘా నేత్రం

కరీంనగర్ లీగల్: కోర్టుల్లో సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రయత్నాలు ప్రారంభమయ్యాయి. కోర్టు లకు నిత్యం వివిధ రకాల కేసులలో ప్రజలు హాజరవుతుంటారు. వారిలో పిక్‌పాకెట్ దొంగల నుంచి హత్య కేసుల్లో నిందితుల వరకు ఉంటారు. ఇలాంటి నేరస్తులపై నిఘాతోపాటు కోర్టుల్లో జరిగే విచారణ, కోర్టు సిబ్బంది గదుల్లో పనితీరుపై పర్యవేక్షణ నిమి త్తం కోర్టు ఆవరణ, కారిడార్, కోర్టు హాళ్లలో సీసీ కెమె రాల ఏర్పాటుకు హైకోర్టు చర్యలు చేపట్టింది. దీనిలో భాగంగా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని కోర్టుల్లో సీసీ కెమెరాలు ఎన్ని అవసరమవుతాయి...? వాటికి సంబంధించి ఎంత డబ్బు అవసరమవుతుంది..? అనే విషయాలపై సీసీ కెమెరాలను సప్లై చేసే సంస్థల ద్వారా తెలుసుకుని వివరాలు పంపించాలని ఇటీవల హైకోర్టు ఆదేశాలు ఇచ్చింది. దీంతో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆయా కోర్టులకు సంబంధించిన వివరాలను హైకోర్టుకు తెలియజేసినట్లు కోర్టు వర్గాలు తెలిపాయి.

డిమాండ్ల సాధనకు సెర్ప్ ఉద్యోగుల నిరవధిక సమ్మె ప్రారంభం

సుభాష్‌నగర్: గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ(సెర్ప్)లో పనిచేస్తున్న ఉద్యోగులు మండల స్థాయి ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో డిమాండ్ల సాధన కోసం బుధవారం కలెక్టరేట్ ఎదుట నిరవధిక సమ్మె ప్రారంభించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షుడు సంపత్ మాట్లాడుతూ తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఈ సమ్మె చేస్తున్నట్లు పేర్కొన్నారు. అకౌంటెంట్లు, కంప్యూటర్ ఆపరేటర్లు, అటెండర్లు మండల స్థాయిలో గత 12 సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. తామందరికి 4 వేల నుంచి 7 వేల రూపాయల జీతం ఇస్తున్నారని, చాలీ చాలని వేతనాలతో శ్రమ దోపిడీకి గురవుతున్నామని వాపోయారు. అందరికీ హెచ్‌ఆర్ పాలసీ కల్పించాలని, ఆరోగ్య భద్రత, బీమా, హెల్త్‌కార్డులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అంతే కాకుండా అకౌంటెంట్లు, ఆపరేటర్లుకు 18,500 రూపాయలు, అటెండర్‌లకు 10,500 రూపాయలు వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. మహిళా ఉద్యోగులకు వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ న్యాయమైన డిమాండ్లను సకాలంలో తీర్చకపోతే సమ్మెను ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి స్రవంతి, కోశాధికారి శివ, ఉపాధ్యక్షులు శ్రీనివాస్, ఉద్యోగులు వేముల కిశోర్, సామ్రాట్, యాకుబ్, కవిత, రమ్య, కృష్ణవేణి, చంద్రమోహన్, జ్యోతి, శ్రీదేవి, భాగ్య, అనిల్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

కరెంట్ వద్దని ధర్నాలు చేయండి..

● దేశమంతా ఫొటోలు చూడాలి ● సీఎం సార్‌కు వినబడాలంటే రోడ్డెక్కాలే..
● రైతులతో పురపాలక, ఐటీశాఖ మంత్రి కేటీఆర్


రైతులతో మాట్లాడుతున్న మంత్రి కేటీఆర్

ఆంధ్రజ్యోతి, సిరిసిల్ల: దయచేసి ఏమనుకోవద్దు.... ఒకపని చేయండి ఇది వరకు కరెంట్ లేదని ధర్నా చేశారు.. ఇప్పుడు కరెంట్ వద్దని ధర్నాలు చేయండి. ఇది ఎవరో అన్న మాటలు కాదు పురపాలక, ఐటీ శాఖ మంత్రి కే తారక రామారావు రైతులకు ఇచ్చిన సలహా ఇది.. మంగళవారం రాజన్న సిరిసిల్ల జిల్లా జిల్లెల్ల గ్రామంలో ఒక శుభకార్యానికి మంత్రి వచ్చారు. ఆ ఊరిలో ఉన్న రైతులందరూ మా ఊరికి మంత్రి వస్తుండు 24 గంటల కరెంట్‌తో బోరుబావుల్లో నీళ్లని కొందరు గుంజేయ్యవట్టిరి.. మంత్రికి చెప్పి కరెంట్ పాత లెక్కల ఇవ్వమని అడుగుదామని వచ్చిండ్రు, మంత్రికి రైతులు వినతిపత్రం ఇవ్వబోతే కాగితాలు వద్దంటూ రైతులతో కాసేపు సంభాషించారు. కరెంట్ వద్దని నా కోసం ధర్నాలు చేయాలని మంత్రి అనడంతో మేము రైతులం ధర్నాలు చేస్తామా సార్ అన్నారు. మంత్రి కేటీఆర్ కల్పించుకొని నేను జెప్పేది ఇనుండ్రి అని మూడేండ్ల కిందట కిరణ్‌కుమార్‌రెడ్డి కరెంట్ రాదని అన్నారు. ఇప్పుడు రైతులే వద్దనే కాడికి వచ్చింది. దేశమంతా ఇది సూడాలే. ఇది నీది నాది పంచాయతీ కాదు. దేశమంతా చూసి ఇదెక్కడి కథ ప్రభుత్వం కరెంట్ ఇస్తామంటే వీళ్లు వద్దనడం ఏమిటని అనుకోవాలే. ఒకప్పుడు రైతులు కరెంట్ సబ్‌స్టేషన్‌లు పగులగొట్టిర్రు కరెంటు కావాలని, ఇవ్వాళ్ల కరెంట్ వద్దనే ఫొటోలు దేశమంతా రావాలే.... నా కోసమే దర్నా చేయాలని అన్నారు. మళ్లీ రైతులు వినతిపత్రం ఇవ్వబోయి ముఖ్యమంత్రికి చెప్పాలని కోరారు. కేటీఆర్ రైతులతో సీఎంకు ఇంతమంది వద్దన్నారని చెపుతా ఇగా కాగితాలతో నడవదు. ధర్నాలు చేయాలే. సీఎం సారు ఏమంటున్నాడంటే నాకు వినబడడం లేదు. నువ్వే అంటున్నావు అన్నారు. ఆయనకు వినబడాలంటే ఎక్కడోల్లు అక్కడ రోడ్డెత్తుకోవాలే అంటూనే ముఖ్యమంత్రికి చెపుతానని వెళుతుండగా రైతులు తెలంగాణ ఉద్యమం లెక్క కరెంట్ ఉద్యమమా సార్ అనడం కొసమెరుపు.

ఇంటికి చేరుకున్న ఒమన్ బాధితులు


హైదరాబాద్ ఎయిర్‌పోర్టుకు చేరుకున్న ఒమన్ బాధితులు

ఆంధ్రజ్యోతి, జగిత్యాల: ఒమన్ దేశంలోని పెట్రో గల్ఫ్ కంపెనీలో మోసపోయిన బాధితులు బుధవారం ఇంటికి చేరుకున్నారు. పెట్రో గల్ఫ్ కంపెనీ కార్మికులకు ఇవ్వాల్సిన గ్రాట్యూటీ ఇవ్వకపోగా, కార్మికులను వెళ్లగొట్టాలనే ఆలోచనతో మూడు, నాలుగు మాసాలుగా వేతనాలు ఇవ్వడం లేదు. దీంతో కార్మికులు చేతిలో డబ్బులు లేక నానా ఇబ్బందులు పడుతున్నారు. కంపెనీ యాజమాన్యంపై మస్కట్‌లోని లెబర్ కోర్టులో కార్మికులు కేసులు వేశారు. ఇండియన్ ఎంబసీ పేరిట పవర్ అఫ్ అటార్నీ ఇచ్చారు. దీంతో మొదటి విడతగా 50 మంది ఇంటిదారి పట్టగా, బుధవారం హైదరాబాద్ ఎయిర్‌పోర్ట్‌కు చేరుకున్నారు. వారిని ప్రవాస మిత్ర నిర్వాహకులు మంద భీంరెడ్డి, ఇండియన్ సోషల్ క్లబ్ సభ్యులు స్వాగతం పలికారు. వారి కష్టాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ గల్ఫ్ వర్కర్స్ అసోషియేషన్ అధ్యక్షుడు నంగి దేవేందర్‌రెడ్డి మాట్లాడుతూ బకాయిలు రాబట్టేందుకు ప్రభుత్వం న్యాయ సాయం అందించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగాలు కోల్పోయిన కార్మికులకు అవకాశం ఉన్న చోట ఉద్యోగాలు కల్పించాలని కోరారు.

ఇండియన్ సోషల్ క్లబ్ కన్వీనర్ గుండెటి గణేష్ బాధితులకు ఖర్చుల కోసం ఒక్కొక్కరికి రూ.వెయ్యి ఇవ్వడంతోపాటు ఒమన్‌లోని భారత రాయబారి ఇంద్రామణి పాండే స్పందించి ఉచితంగా ఫ్లైట్ టికెట్లను ఇచ్చినందుకు అభినందించారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 3, 8


మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధిస్తారు. విద్యా సంస్థలతో పనులు పూర్తవుతాయి. ప్రియతముల నుంచి ఆహ్లాదకరమైన సమాచారం అందుకుంటారు. కాంట్రాక్టులు, అగ్రిమెంట్లకు అనుకూలం.


వృషభరాశి: (ఏప్రిల్21-మే20): ఆర్థిక విషయాల్లో మీ వైఖరిని సమీక్షించుకుంటారు. కుటుంబ సభ్యుల సహకారంతో ఆర్థిక పరమైన లక్ష్యాలు సాధిస్తారు. రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారికి శుభప్రదం.


మిథునరాశి: (మే21-జూన్21): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలు ఫలిస్తాయి. ప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి. రాజకీయ, సినీరంగాల వారికి ప్రోత్సాహకరం. శుభవార్త అందుకుంటారు. రవాణా, బోధన రంగాల వారికి అనుకూలం.


కర్కాటకరాశి: (జూన్22-జూలై23): ఉన్నత విద్యకు అవసరమైన నిధులు సమకూర్చుకుంటారు. రాజకీయ, సినీరంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. దూరప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి. దీర్ఘకాలిక పెట్టుబడులు లాభిస్తాయి.



సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి. సమావేశాల్లో కీలక పాత్ర పోషిస్తారు. పెట్టుబడుల విషయాల్లో కీలక నిర్ణయాలు తీసుకుంటారు.


కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): వృత్తి, వ్యాపారాలకు సంబంధించి కీలక సమాచారం అందుకుంటారు. ఉన్నత పదవులు అందుకుంటారు. పైఅధికారుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. వాయిదా పడుతున్న పనులు పూర్తిచేస్తారు.


తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): మిత్రులు, బంధువులతో ప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి. వేడుకలు, శుభకార్యాల్లో పాల్గొంటారు. సమావేశాల్లో కీలక పాత్ర పోషిస్తారు. వ్యూహాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. సంకల్పం నెరవేరుతుంది.


వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): వృత్తి, వ్యాపారాల్లో ఆర్థికంగా ప్రోత్సాహకరంగా ఉంటుంది. బీమా, గ్రాట్యుటీ, పింఛన్ వ్యవహారాలు పూర్తవుతాయి. ప్రమోషన్లు, ఇంక్రిమెంట్లకు అవకాశం ఉంది. మెడికల్ క్లెయిములు పరిష్కారం అవుతాయి.


ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): శ్రీవారు, శ్రీమతి విషయాల్లో శుభపరిణామాలు సంభవం. బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. నూతన భాగస్వామ్యాలు లాభిస్తాయి. జనసంబంధాలు విస్తరిస్తాయి. సంకల్పం నెరవేరుతుంది.


మకరరాశి(డిసెంబర్22-జనవరి21): వైద్య, పరిశ్రమలు, హోటల్, రిటైల్ రంగాల వారికి అనుకూల సమయం. విందు వినోదాల్లో పాల్గొంటారు. ఆరోగ్యం మెరుగుపడుతుంది. ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి.


కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): డిపాజిట్లపై మంచి ప్రతిఫలాలు అందుకుంటారు. ప్రియతముల కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. ప్రేమలు ఫలిస్తాయి. బ్యాంకుల, ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి.


మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): బదిలీలు, మార్పులకు అనుకూలం. హోటల్, రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారికి పోత్సాహకరం. సేవల రంగాల వారు సత్ఫలితాలు సాధిస్తారు. ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

జిల్లాలో కీలక పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఒక్క అధికారికి రెండు, మూడు శాఖలకు ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించడంతో ఏ శాఖ పని కూడా పూర్తిగా కావడం లేదు. ఏ అధికారి ఎక్కడ ఉంటాడో ప్రజలకు అర్థం కాని పరిస్థితి ఉంది. ప్రభుత్వం నూతన జిల్లాలకు వర్క్‌టూ ఆర్డర్‌పై ఉద్యోగులను పంపింది. పది నెలలు గడిచినా పూర్తిస్థాయి బాధ్యతలు లేక అధికారులు అలాగే కాలం వెల్లదీస్తున్నారు.

అధికారులు కావలెను..



ఆంధ్రజ్యోతి, జగిత్యాల : ప్రజలకు సత్వర సేవలందించాలన్న ఆలోచనతో రాష్ట్ర ప్రభుత్వం నూతన జిల్లాలను ఏర్పాటు చేసి పది మాసాలు గడిచింది. వర్క్‌టూ అర్డర్‌పై రాత్రికి రాత్రే నూతన జిల్లాలకు ఉద్యోగులను పంపి ఏడాది దగ్గర పడుతోంది. పూర్తిస్థాయిలో ఉద్యోగులు లేకపోవడంతో పని ఒత్తిడి పెరిగి సిబ్బంది ఇబ్బందులు పడుతున్నారు. తట్టుకోలేక కొందరు సెలవుపై వెళ్తున్నారు. ఇంకొందరు జిల్లా స్థాయి అధికారులు సరైన సిబ్బంది లేక దీర్ఘకాలిక సెలువులు పెట్టి బదిలీలు చేయించుకుంటున్నారు. దీంతో జగిత్యాల జిల్లాలో కీలక శాఖలకు అధికారులు కరువయ్యారు. మరో నెల గడిస్తే జగిత్యాల జిల్లా ఏర్పడి ఏడాది కావస్తున్నా ముఖ్యమైన పోస్టులు లేకపోవడంతో అధికారులపై ఒత్తిడిపై పెరగడంతో పాటు ప్రజలకు పూర్తిస్థాయిలో సేవలందక ఇబ్బందులు పడుతున్నారు.

కీలక పోస్టులు ఖాళీ....

జగిత్యాల జిల్లాలో కీలక పోస్టులు ఖాళీగా మారియి. ప్రజలకు సత్వర సేవలను అందించాలనే ఆలోచనతో నూతన జిల్లాలను ఏర్పాటు చేసినప్పటికీ ఉద్యోగుల నియామకంపై దృష్టి సారించడం లేదు. దీంతో జగిత్యాల జిల్లాలో ఒక్కో అధికారికి రెండు, మూడు బాధ్యతలు ఉండటంతో పూర్తిస్థాయిలో ప్రజలకు సేవలు అందటం లేదనే విమర్శలు ఉన్నాయి. కొన్ని పోస్టులు రెండు, మూడు మాసాలుగా, మరికొన్ని పోస్టులు 5,6 మాసాలుగా ఖాళీగా ఉంటున్నా ప్రభుత్వం భర్తీ చేయడంలో జాప్యం చేస్తోంది. నూతన జిల్లా ఏర్పాటుతో కరీంనగర్ నుంచి వచ్చిన జాయింట్ కలెక్టర్ నాగేంద్ర జూన్ 30న పదవీ విరమణ పొందారు. అప్పటి నుంచి అ పదవి ఖాళీగా ఉంది. దీంతో మెట్‌పల్లి సబ్ కలెక్టర్ ముషారఫ్ అలీ ఫారూఖి ఇంచార్జి జాయింట్ కలెక్టర్‌గా అదనపు బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. జాయింట్ కలెక్టర్ పదవి కీలకమైనది కాగా, ఓ వైపు ఇక్కడ విధులు నిర్వర్తిస్తునే మెట్‌పల్లి సబ్ కలెక్టర్‌గా బాధ్యతలు చూసుకోవాల్సి రావడంతో పని భారం పెరిగింది. దీనికితోడు ముషారఫ్ అలీ ఫారూఖీ జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ప్రత్యేక అధికారిగా, పౌర సరఫరాల శాఖ ఇన్‌చార్జి అధికారిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి ఇటీవలే పదవి విరమణ పొందగా ఆయన స్థానంలో మరొకరి నియామకం జరుగలేదు. అలాగే బీసీ సంక్షేమ అధికారి ఇటీవలే దీర్ఘకాలిక సెలవు పెట్టడంతో అ సీటు ఖాళీగా ఉంది. దీంతో ఈ రెండు పోస్టులు కీలకమైనవైనప్పటికీ అధికారులు లేకపోవడంతో పర్యవేక్షణ కొరవడింది. ప్రభుత్వం బీసీ, మైనార్టీ గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేసినప్పటికీ జిల్లాలో విద్యా బోధన గాడితప్పిందనే విమర్శలు వినిపిస్తున్నాయి. నిత్యం రెవెన్యూ సమస్యలతో బీజీబీజీగా ఉండే జగిత్యాల ఆర్డీఓ డాక్టర్ జి.నరేందర్‌కు అదనంగా బీసీ, మైనార్టీ సంక్షేమ అధికారిగా అదనపు బాధ్యతలను అప్పగించారు. ఇటీవలే రెవెన్యూ రికార్డుల శుద్ధీకరణకు శ్రీకారం చుట్టగా ఆర్డీఓ నరేందర్ వీటిని పర్యవేక్షిస్తూనే అదనంగా బీసీ మైనార్టీ బాధ్యతలను నిర్వర్తించాల్సి రావడంతో అదనంగా భారం పడుతోంది. అలాగే భూసేకరణకు ప్రత్యేక అధికారి పోస్టు ఖాళీగానే ఉంది. ఆ బాధ్యతలను కూడా ఆర్డీఓ నరేందర్ నిర్వర్తిస్తున్నారు. ఇదిలా ఉంటే జిల్లా ఏర్పాటు అయిననాటి నుంచి జిల్లా రెవెన్యూ అధికారి పోస్టు ఖాళీగానే ఉంటుంది. దీంతో జిల్లాలోని రెవెన్యూ పరమైన సమస్యలు నేరుగా కలెక్టరే చూడాల్సిన పరిస్థితి నెలకొంది. కొద్ది మాసాలపాటు జగిత్యాల ఆర్డీఓనే ఆ బాధ్యతలు కూడా చూసుకోగా ఇటీవలే జిల్లా యువజన సర్వీసులు, క్రీడల అధికారి టి.శ్యాప్రకాష్‌కు అదనపు బాధ్యతలు అప్పగించారు. అటు స్పోర్ట్ అధికారిగా బాధ్యతలు నిర్వర్తిస్తూ ఇటు ఇన్‌చార్జి డీఆర్వోగా పనులు చేస్తుండటంతో ఒత్తిడి పెరిగింది. ఇటీవలే ఈయనకు స్టెప్‌కార్ జిల్లా అధికారిగా అదనపు బాధ్యతలు అప్పగించారు. ఇలా జిల్లా అభివృద్ధిలో కీలకమైన 7 పోస్టులు ఖాళీగా ఉండటంతో ప్రజలకు పూర్తిస్థాయిలో సేవలు అందడం లేదు.

వర్క్ టూ అర్డర్ ఉద్యోగుల ఇబ్బందులు..

నూతన జిల్లా ఏర్పాటుతో జగిత్యాలకు వర్క్ టూ అర్డర్‌పై వచ్చిన ఉద్యోగులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం పరిపాలన సౌలభ్యం కోసం నూతన జిల్లాలు ఏర్పాటు చేసి ఉద్యోగులకు వర్క్ టూ అర్డర్ అంటూ రాత్రికి రాత్రే బదిలీలు చేసింది. జగిత్యాల జిల్లాకు దాదాపు 400 మంది ఉద్యోగులు ఇలాగే వర్క్‌టూ అర్డర్‌పై వచ్చి విధుల్లో చేరారు. నిజానికి వర్క్ టూ అర్డర్ మూడు మాసాలకే వర్తిస్తుందని, ఆ లోపు బదిలీలు చేస్తామని ఆర్డర్‌లో పేర్కొన్నప్పటికీ పది మాసాలు గడుస్తున్నా దానిపైనే కొనసాగుతున్నారు. రేపోమాపో బదిలీలు అవుతాయని ఆలోచనతో కుటుంబ సభ్యులను కరీంనగర్ వంటి ప్రాంతాల్లోనే ఉంచుతూ ఇప్పటికీ అక్కడి నుంచే చాలామంది రాకపోకలు సాగిస్తూ విధులు నిర్వహిస్తున్నారు. వర్క్ టూ ఆర్డర్‌తోపాటు జిల్లా కేంద్రమైనప్పటికీ హెచ్‌ఆర్‌ఏ విషయంలో కూడా స్పష్టత లేకపోవడంతో బయటకు చెప్పులేక తమలోతాము కుమిలిపోతున్నారు. జిల్లా కేంద్రంలో 20 శాతం హెచ్‌ఆర్‌ఏ ఇవ్వాల్సి ఉండగా జగిత్యాలలో పని చేస్తున్న ఉద్యోగులకు 14.5 శాతం హెచ్‌ఆర్‌ఏనే చెల్లిస్తున్నారు. 20 శాతం హెచ్‌ఆర్‌ఏ చెల్లించాలని ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు. దీని వల్ల వర్క్‌టూ అర్డర్‌పై వచ్చి పని చేస్తున్న ఉద్యోగులు అటు కుటుంబాలకు దూరంగా ఉండి ఇబ్బందులు పడుతుంటే, ఇటు హెచ్‌ఆర్‌ఏ వంటి అలవెన్స్‌లను కూడా నష్టపోవాల్సి వస్తోందని ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉంటే బదిలీలపై కూడా ప్రభుత్వం ఇప్పటి వరకు స్పష్టత ఇవ్వడం లేదు.

వేసవి సెలవు ల్లోనే ఉద్యోగుల బదిలీలు ఉంటాయని ప్రకటిం చినప్పటికీ ఇప్పటి వరకు బదిలీలు జరగలేదు. దీంతో ఉద్యోగులంతా నిరాశకు లోనవుతున్నారు.

ఖాళీ పోస్టులు భర్తీ చేయాలి..

ఎన్నమనేని శ్రీనివాసరావు, జేఏసీ సభ్యులు, జగిత్యాల.



జగిత్యాల జిల్లా ఏర్పడ్డప్పటికీ కీలక పోస్టులు ఖాళీగా ఉండటం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఒక్కో అధికారికి 2,3 బాధ్యతలు అప్పగించడం వల్ల పనిఒత్తిడి పెరిగింది. ప్రజలకు సకాలంలో పూర్తి స్థాయి సేవలందక తిప్పలు తప్పడం లేదు.

ఉద్యోగ, ఉపాధ్యాయ బదిలీలను చేపట్టాలి.

భోనగిరి దేవయ్య, ఉపాధ్యాయ సంఘ నాయకులు, జగిత్యాల.



ప్రభుత్వం వెంటనే ఉద్యోగ, ఉపాధ్యాయ బదిలీలను చేపట్టాలి. వర్క్‌టూ అర్డర్‌పై వచ్చిన ఉద్యోగులు పది మాసాలుగా పనిచేయడం వల్ల చాలా వరకు నష్టపోవాల్సి వస్తుంది. జిల్లా కేంద్రం కావడంతో హెచ్‌ఆర్‌ఏ వంటి అలవెన్స్‌లు పూర్తిస్థాయిలో అందడం లేదు. ప్రభుత్వం ఆలోచన చేసి చర్యలు తీసుకోవాలి.

ఒకే టీకాతో రెండు వ్యాధుల నివారణ

జగిత్యాల టౌన్ : తట్టు, రుబెల్లా వ్యాధులను నివారించేందుకు వైద్య ఆరోగ్యశాఖ నడుం బిగించింది. ఒకే టీకాతో రెండు వ్యాధుల రక్షణకు ప్రత్యేక చర్యలు చేపడుతోంది. 9నెలల వయస్సు నుంచి 15సంవత్సరాల వయస్సు గల చిన్నారులకు తట్టు, రుబెల్లా వ్యాధుల నుంచి రక్షించేందుకు టీకా ఇచ్చే కార్యక్రమాన్ని జిల్లాలో గురువారం నుంచి నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఇప్పటికే అన్ని శాఖల ఉద్యోగులకు ఎంఆర్ టీకాపై ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. తల్లిదండ్రులు చిన్నారులకు తప్పనిసరిగా ఎంఆర్ టీకా వేయించాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులు కోరుతున్నారు.

జిల్లాలో 2,52,193 చిన్నారుల గుర్తింపు..

జగిత్యాల జిల్లాలో 10,39,674 జనాభా ఉండగా 2,52,193 చిన్నారులు 9నెలల నుంచి 15సంవత్సరాలలోపు ఉన్నట్లు వైద్య ఆరోగ్యశాఖ అధికారులు గుర్తించారు. జిల్లాలో జగిత్యాల, కోరుట్ల, మెట్‌పల్లి ప్రభుత్వ ప్రధాన వైద్యశాలతో పాటు 22 హెల్త్‌సెంటర్‌లు ఉన్నాయి. వీటితో పాటు ప్రభుత్వ, ప్రైవేట్‌కు చెందిన 1114 పాఠశాలలు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. గురువారం నుంచి ఈ నెల 25వ తేదీ వరకు అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలో ఎంఆర్ టీకాలను వేసేందుకు 24,640 వాయిల్స్‌ను అధికారులు సమకూర్చారు. 323 గ్రామాలతో పాటు 199 హామ్లెట్ గ్రామాలలో టీకా కార్యక్రమాన్ని నిర్వహించాలని కలెక్టర్ శరత్ వైద్య ఆరోగ్యశాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. దీంతో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం కోసం 2,151 టీంలను ఏర్పాటు చేసుకున్నారు. ఒక్కో టీంలో ఏఎన్ఎం, ఆశా, అంగన్‌వాడీ, వలంటర్‌తో కూడిన నలుగురి బృందం ఉంటుంది. జిల్లాలో 285మంది ఏఎన్‌ఎంలు, 1,065 మంది అంగన్‌వాడీలు, 788 మంది ఆశా కార్యకర్తలు అందుబాటులో ఉండి చిన్నారులకు టీకాలు వేస్తారు.

అన్ని ఏర్పాట్లు పూర్తి..

డాక్టర్ సమియోద్దీన్, జిల్లా ప్రోగ్రాం అధికారి



జిల్లాలో గురువారం నుంచి ఈ నెల 25వరకు తట్టు, రుబెల్లా టీకా కార్యక్రమాన్ని నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం. 9నెలల వయస్సు నుంచి 15 సంవత్సరాల వయస్సు గల చిన్నారులకు తల్లిదండ్రులు తప్పనిసరిగా టీకా వేయించేలా చర్యలు తీసుకోవాలి. టీకా వేసుకున్న ప్రతి చిన్నారికి తప్పనిసరిగా ఎడమ చేతి బొటనవేలిపై గుర్తును పెట్టించుకోవాలి.

విజయవంతం చేయాలి..

సుగంధిని, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి



ఎంఆర్ టీకా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి. రెండు వ్యాధులను నివారించేలా తల్లిదండ్రులు సహకరించాలి. గతంలో తట్టు వ్యాధి సోకి ఉన్నప్పటికీ మళ్లీ టీకా తప్పనిసరిగా వేయించుకోవాలి.

రుబెల్లా టీకాను ఎవరెవరు వేయించుకోవాలి..

గొల్లపల్లి : పోషకాహార లోపం కలిగిన చిన్నారులలో అతిసారం, నిమోనియా వంటి ఇబ్బందులు కలిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. వీరికి అధికప్రాధాన్యం ఇచ్చి టీకా వేయాలి. తేలికపాటి శ్వాస సంబంధితమైన ఇబ్బందు లు, అతిసారం, తక్కువ జ్వరం వంటి చిన్నచిన్న అస్వస్థత కల్గిన చిన్నారులకు కూడా ఈ టీకా ఇప్పించవచ్చు.

ఎవరికి వేయించరాదు..

అధిక జ్వరం, ఇతర తీవ్రమైన వ్యాధులు (ఉదా : స్పృహలో లేకపోవటం, అపస్మారక స్థితిలో ఉండటం మొదలైనవి) అసుపత్రిలో వివిధ రుగ్మలతో చేరిన చిన్నారులు, గతంలో ఈ టీకాలతో తీవ్రమైన ఆలర్జీ, ప్రతిచర్యకు లోనైన అనుభవం ఉన్నవారికి ఇవ్వరాదు.

టీకాలను ఎక్కడా వేస్తారు..

టీకా కేంద్రాల్లో వేస్తారు. పల్స్ పోలియో చుక్కల మాదిరిగా ఇంటింటికి తిరిగి వేయరు. అన్ని పాఠశాలలు, పాఠశాలలకు వెళ్లని, మిగిలిపోయిన చిన్నారులకు సంచార కేంద్రాల్లో టీకాలను అందిస్తారు. రుబెల్లా ప్రాణాంతకమైన వ్యాధి. ప్రధానంగా దగ్గడం, తుమ్మటం ద్వారా వచ్చే తుంపరులతో ఒకరి నుంచి మరొకరికి వ్యాపిస్తాయి. గర్భిణిగా ఉన్నప్పుడు కలిగే రుబెల్లా ఇన్‌ఫెక్షన్‌తో గర్భం కోల్పోవటం లేదా మృత శిశువు జన్మించటం జరగవచ్చు.

తల్లీతండ్రి లేని వారికి అండగా...



వివాహం జరిపిస్తున్న నర్సాగౌడ్ దంపతులు



స్వధార్‌హోం యువతి వివాహం

మెట్‌పల్లి: తల్లీతండ్రి లేని బాలికను చేరదీసి వివాహ వయస్సు రాగానే వైభవంగా పెళ్లి చేసిన ఆ దంపతులు పలువురి అభినందనలు అందుకున్నారు. సుమారు పదిహేను సంవత్సరాల క్రితం మహారాష్ట్ర ప్రాంతం నుంచి ఉపాధి నిమిత్తం ఓ కుటుంబం మెట్‌పల్లికి వలస వచ్చింది. అనారోగ్యంతో తల్లి మృతి చెందగా, తండ్రి ఇంటికి దూరం కావడంతో వారి ఆరు సంవత్సరాల కూతురు అనసూయ ఒంటరైంది. ఆ బాలిక దీనస్థితిని గుర్తించిన మెట్‌పల్లికి చెందిన మాజీ సర్పంచ్ పూదరి నర్సాగౌడ్ - లక్ష్మి దంపతులు ఇంటికి తీసుకొచ్చి పెంచి పెద్ద చేశారు. పెళ్లీడుకు వచ్చిన ఆమెను నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ ప్రాంతంలోని మోతెకు చెందిన సాఫ్ట్‌వేర్ ఉద్యోగి రామకృష్ణకు ఇచ్చి వైభవంగా వివాహం జరిపించారు. పట్టణంలోని చైతన్యనగర్ వాసవి గార్డెన్స్‌లో జరిగిన వేడుకకు పెద్ద సంఖ్యలో పట్టణవాసులు హాజరయ్యారు. నర్సాగౌడ్ దంపతులకు ఇద్దరు కొడుకులు, ఒక కూతురు ఉండగా పెంచుకున్న యువతికి వైభవంగా పెళ్లి చేసి స్థానికుల అభినందనలు అందుకున్నారు.

స్వధార్ హోం యువతికి వివాహం

జగిత్యాల టౌన్ : హైదరాబాద్ సిటీ ఉమెన్స్ వెల్ఫేర్ కౌన్సిల్ రామాంతపూర్ స్వధార్ హోంలో ఉన్న ఓ యువతిని జగిత్యాలకు చెందిన ఓ యువకుడు వివాహం చేసుకుని పలువురి అభినందనలు అందుకున్నాడు. జగిత్యాల జిల్లా కేంద్రానికి చెందిన సిరిపురం ఉదయ్‌కుమార్ మెడికల్ రిప్రజెంటేటివ్‌గా పని చేస్తున్నాడు. హైదరాబాద్‌లోని స్వధార్ హోంలో ఉన్న అరుణ అనే యువతిని వివాహం చేసుకునేందుకు నిర్ణయించుకున్నాడు. స్వచ్ఛంద సంస్థ నిర్వాహకుల ఆధ్వర్యంలో బుధవారం జగిత్యాల జిల్లా కేంద్రంలో వివాహం ఘనంగా జరిపించారు. ఈ కార్యక్రమంలో స్వధార్ హోం సభ్యులు అనసూయ, సుజాత, అనురాధ, మల్లేశ్వరరెడ్డి, అనిత, సత్యనారాయణరెడ్డిలు పాల్గొన్నారు.



నాగుల మల్యాలలో నీరు లేక ఎండిపోయిన నాగుల చెరువు

కాలువల పునరుద్ధరణ

❑ ఐదు గ్రామాల చెరువులకు అందనున్న సాగు నీరు ❑ రూ. 40 లక్షలతో ప్రతిపాదనలు

కొత్తపల్లి: కరీంనగర్ ఉమ్మడి మండలంలో ఎక్కువగా ఎస్సారెస్పీ నీటిపైనే ఆధారపడి పంటలను సాగు చేస్తున్నారు. నాగుల మల్యాల చెరువు నింపితే మిగతా చెరువులకు గొలుసు కట్టు ద్వారా నీరు వివిధ చెరువుల్లోకి వెళుతుంది. కొత్తపల్లి మండలం ఆచంపల్లి వద్ద కట్టిన వరద కాలువ ద్వారా నాగుల మల్యాల, కమాన్‌పూర్, కొండాపూర్, బద్దిపెల్లి, బావుపేట, కమాన్‌పూర్, ఎలగందుల గ్రామాల చెరువుల్లోకి నీరు రాకుండా పోయింది. ఈ గ్రామాల్లో చెరువుల కింద దాదాపు 1600 ఎకరాలు సాగు భూమి ఉంది. వర్షాలు కురిస్తే తప్ప పంటలు పండించే పరిస్థితి లేదు. ఇంత వర్షాకాలంలో కూడా ఈ గ్రామాల్లోని చెరువులు ఎండిపోయి కనిపిస్తున్నాయి. గంగాధర మండలం ఆచంపల్లి శివారులో వరద కాలువ నిర్మించడంతో ఎగువ ప్రాంతంలోని వర్షపు వరద నిలిచి పోయి ఆచంపల్లి కాత్రాయిని కుంట ఎండింది. ఈ కుంటపై ఆదార పడ్డ నాగులమల్యాల, కొండాపూర్, ఆసిఫ్‌నగర్, బద్దిపల్లి, కమాన్‌పూర్, ఎలగందుల, గొలుసుకట్టు చెరువులు కూడా ఎండిపోయాయి. దీంతో ఆయా చెరువుల ఆయకట్టు భూములు బీళ్లుగా మారాయి. నాగుల మల్యాల చెరువులోకి వరద కాలువ నుంచి నీటిని మళ్లించి ఆరు గ్రామాలను ఆదుకుందామన్న ప్రయత్నం ఫలించలేదు. 24లక్షలతో నిర్మించిన తూము నిరుపయోగంగా మారింది. దీంతో ఆరు గ్రామాల్లో సాగు, తాగు నీటి సమస్యలు తలెత్తాయి. ఈ సమస్యను ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. ఈ మేరకు వరద కాలువ నుంచి నాగుల మల్యాల చెరువు వరకు కాలువ నిర్మించేందుకు ప్రణాళికలు తయారు చేశారు. 40 లక్షలతో తూము నిర్మాణం చేపట్టెందుకు ప్రణాళిక రూపొందించారు. ఆచంపల్లి శివారులోని వరద కాలువ నుంచి నాగుల మల్యాల చెరువులోకి నీటిని మళ్ళించెందుకు తూము నిర్మాణం చేపట్టనున్నారు. తూము నిర్మాణానికి ప్రభుత్వ పరిపాలన అనుమతులతోపాటు టెండర్ ప్రక్రియ కూడా పూర్తయింది. 2.7కిలో మీటర్ల కాలువ నిర్మాణపనులు ప్రారంభమయ్యేలోపే తూము పనులు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నారు.



కమాన్‌పూర్‌లో నీరు లేక వెలవెల బోతున్న పెద్దచెరువు

యాసంగి వరకు నీరందిస్తాం

● ఎమ్మెల్యే గంగుల కమలాకర్



వచ్చే యాసంగి వరకు ఈ ఐదు గ్రామాలకు నీరందించి తీరుతాం. ఇప్పటికే ఆచంపల్లి నుంచి నాగుల మల్యాల వరకు నీటిని తెచ్చెందుకు ప్రతిపాదనలు కూడా పంపాం. వచ్చిన వెంటనే కాలువలను ఏర్పాటు చేస్తాం. మీటర్ వెడెల్పుతో కాలువ నిర్మాణం చేపట్టి దాదాపు రెండు వందల క్యూసెక్లు నీరువిడుల అవుతుంది. నాగుల మల్యాల, కొండాపూర్, బాబుపేట, బద్దిపెల్లి, కమాన్‌పూర్, ఎలగందుల చెరువులను ఎస్సారెస్పీ నీటితో నింపుతాం. కాలువ నిర్మాణానికి త్వరలోనే నిధులు మంజూరు కానున్నాయి. నీటి మళ్లింపు పనులు చేపడుతాం.

ప్రోత్సాహమేది..?

- ○ పాఠశాలల క్రీడోత్సవాలకు కేటాయించని నిధులు
- ○ చేతులెత్తేసిన విద్యాశాఖ
- ○ దాతలు సహకరిస్తేనే ఎస్‌జీఎఫ్ క్రీడలు
- ○ లేకుంటే సెలెక్షన్స్‌తోనే సరి
- ○ అయోమయంలో మండల, జోన్ స్థాయి క్రీడా నిర్వాహకులు
- ○ ఉమ్మడి జిల్లాలో దయనీయ పరిస్థితిలో క్రీడలు



క్రీడలు అడుతున్న విద్యార్థులు (ఫైల్)

మంథని : క్రీడలకు ప్రాథమిక దశలోనే అడ్డంకులు ఏర్పడుతున్నాయి. అధికారులు, ప్రజాప్రతినిధుల మాటలు నీటిమీది రాతలేనని ఎస్‌జీఎఫ్ క్రీడలు నిరూపిస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు పెద్ద పీఠ వేస్తుందని, క్రీడాకారులకు ప్రోత్సహించేందుకు అన్ని విధాల చర్యలు తీసుకుంటామని చెబుతున్నా హామీలుగానే మిగిలిపోతున్నాయి. శారీరకంగా, మానసికంగా విద్యార్థులు చురుకుగా ఉండటానికి మండల, జోన్ స్థాయిల్లో నిర్వహించాల్సిన క్రీడలకు ప్రభుత్వ పరంగా ప్రోత్సాహం కరువైంది. ప్రతి సంవత్సరం ఆగస్టు చివరి వారం, సెప్టెంబర్ మొదటి వారంలో కబడ్డీ, కోకో, వాలీబాల్, అథ్లెంటిక్స్ పోటీల్లో అండర్-14, అండర్-17 విభాగాల్లో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థుల కోసం నిర్వహించే స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్‌జీఎఫ్) పోటీల నిర్వహణలో ఈయేడు అయోమయం నెలకొంది. మండల, జోన్ స్థాయిల్లో నిర్వహించే క్రీడోత్సవాలకు ప్రభుత్వ పరంగా ఎలాంటి నిధుల కేటాయింపు లేదని ఇప్పటికే జిల్లా విద్యాధికారి ఉత్తర్వులు జారీ చేశారు. మరోవైపు పాఠశాలల్లో 60 రోజుల పాటు కొనసాగుతున్న 3 ఆర్ ప్రోగాం మరో అడ్డంకిగా మారింది. నిధుల కేటాయింపు లేమి, 3 ఆర్ కార్యక్రమంతో ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఎస్‌జీఎఫ్ నిర్వహణ డోలాయమానంలో పడిపోయింది. ఆగస్టు చివరి వారంలో మండల, జోన్ స్థాయిల్లో ఎస్‌జీఎఫ్ క్రీడోత్సవాల నిర్వహణ కోసం ఓ వైపు నిర్వాహకులు సన్నాహాలు చేస్తున్న క్రమంలో ఈ సమస్యలు అడ్డంకిగా మారాయి. ఇప్పటికే వివిధ జోన్‌ల, మండల స్థాయి ఎస్‌జీఎఫ్ కార్యదర్శుల నియామకాన్ని విద్యా శాఖ పూర్తిచేసింది. మండల, జోన్ స్థాయిల్లో క్రీడోత్సవాల నిర్వహణ కోసం త్వరలో వారు ప్రణాళిక రూప కల్పన కోసం సమావేశం కాబోతున్నారు. అయితే ఇప్పటికే తాము మండల, జోన్ స్థాయిల్లో క్రీడా నిర్వహణ కోసం ఎలాంటి నిధులు కేటాయించలేమని డీఈవో కార్యాలయం నుంచి ఆయా జోన్, మండల ఎస్‌జీఎఫ్ కార్యదర్శులకు ఉత్తర్వులు వెలువడ్డాయి. గతంలో కనీసం జోన్ స్థాయిలో క్రీడల నిర్వహణకు రూ. 5 వేలు కేటాయించారు. ప్రస్తుతం అదీ ఎత్తివేశారు. దీంతో రెండు స్థాయిల్లో దాతలు, స్థానిక ప్రజాప్రతినిధుల సహకారంతోనే క్రీడోత్సవాల నిర్వహణ ప్రక్రియను పూర్తి చేయాలని సూచించినట్లు సమాచారం. దీంతో క్రీడల నిర్వహణ కోసం నిర్వాహకులు దాతల కోసం గాలిస్తున్నారు. మరో వైపు ప్రభుత్వ పాఠశాలల్లో 6వ తరగతి నుంచి 9వ తరగతి విద్యార్థుల కోసం కొనసాగుతున్న 3ఆర్స్ (రీడ్, రైటింగ్ అండ్ ఆర్థమెటిక్స్) ప్రోగ్రాం ఎస్‌జీఎఫ్ క్రీడోత్సవాలకు మరో అడ్డంకింగా మారింది. ఈ తరగతుల విద్యార్థులు 3ఆర్ శిక్షణ కార్యక్రమాన్ని విడిచి పెట్టి క్రీడలకు వెళ్లే పరిస్థితి లేదు. దీంతో 4 తరగతుల విద్యార్థులు క్రీడలకు దూరంగా ఉండాల్సి వస్తోంది. మరోవైపు 10వ తరగతి విద్యార్థులకు చాలా విలువైన సమయం కావడంతో వారి భాగస్వామ్యం చాలా తక్కువగా ఉండే అవకాశం ఉంది. పరిస్థితి ఇలా ఉంటే అసలు క్రీడల్లో పాల్గొనే విద్యార్థులే ఉండరు. క్రీడోత్సవాలు జరిగే సమయంలో 6 నుంచి 9వ తరగతి విద్యార్థులు 3 ఆర్స్ ప్రోగాం నుంచి మినహాయింపు ఇస్తే వారు క్రీడల్లో పాల్గొనే అవకాశం ఉంది. లేకుంటే ఎస్‌జీఎస్ క్రీడోత్సవాలు కేవలం పాఠశాలల్లో సెలక్షన్స్‌కు మాత్రమే ఉపయోగ పడే అవకాశం ఉంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ఎస్‌జీఎఫ్ క్రీడోత్సవాల నిర్వహణ సక్రమంగా సాగే విధంగా చర్యలు తీసుకోవాలని క్రీడాకారులు, నిర్వాహకులు కోరుతున్నారు.



క్రీడల నిర్వహణకు నిధులు కేటాయించాలి

● రాజమల్లయ్య, ఎస్‌జీఎఫ్, జోన్ కార్యదర్శి, మంథని



మండల, జోన్ స్థాయిల్లో క్రీడోత్సవాల నిర్వహణకు ప్రభుత్వ పరంగా నిధులు కేటాయించాలి. అప్పుడే క్రీడలు విజయవంతం అవుతాయి. నిధులు కేటాయింపు ఉంటే ఏర్పాట్లు బాగా జరిగి ఎక్కువ సంఖ్యలో క్రీడాకారులు పాల్గొనే అవకాశముంది. ఈయేడు నిధులు కేటాయింపు లేదని ఉత్తర్వులు రావడంతో కొంత నిరుత్సాహానికి గురయ్యాం. దీంతో క్రీడోత్సవాల నిర్వహణకు దాతలు, స్థానిక ప్రజాప్రతినిధుల సహకారం తీసుకుంటాం. నిధుల లేమీ, దాతలు సహకరించకుంటే కేవలం సెలెక్షన్స్‌తోనే సరిపెట్టుకుని అవకాశం ఉంది.

క్రీడల నిర్వహణ ఎంతో కష్టం

● దొమ్మటి రవి, ఎస్‌జీఎఫ్ మండల కార్యదర్శి, మంథని



మండల, జోన్ స్థాయిల్లో పాఠశాలల విద్యార్థులకు వివిధ రకాల క్రీడోత్సవాలు నిర్వహించడం కష్టంతో కూడుకున్న పని. వారం రోజులు పాటు అందరూ సమిష్టిగా సమన్వయంగా పని చేస్తేనే విజయవంతం అవుతాయి. మేమంతా విద్యార్థులు, క్రీడల కోసం కష్ట పడటానికి సిద్ధంగా ఉన్నా ప్రభుత్వ పరంగా నిధుల కేటాయింపు లేక పోవడం క్రీడల నిర్వహణ ఇబ్బందికరంగా మారుతోంది. ఏటా దాతల సహకారం తీసుకుంటున్నాం. నిధుల కేటాయింపు కోసం అధికారులు చర్యలు తీసుకోవాలి.



శరత్ వర్మ



క్రికెట్ మైదానంలో శరత్ వర్మ

గల్లీ నుంచి ఢిల్లీ దాక..

● క్రికెట్‌లో రాణిస్తున్న కల్లెడ యువకుడు ● జాతీయ స్థాయికి ఎంపిక కోసం శిక్షణ

జగిత్యాల రూరల్ : చిన్ననాటి నుంచి క్రికెట్ ఆడుతూ రాణించాలనే కోరిక నిజం చేసుకున్నాడు. పట్టుదలతో శిక్షణ పొంది జాతీయస్థాయికి ఎదిగాడు. జగిత్యాల మండలం కల్లెడకు చెందిన శరత్‌వర్మ క్రికెట్‌లో రాణిస్తున్నాడు. శరత్‌వర్మ తొమ్మిదవ తరగతి చదువుతున్న సమయంలో తల్లి లక్ష్మి అనారోగ్యంతో మృతిచెందింది. ఇంటర్ చదువుతుండగా తండ్రి గడికొప్పుల లక్ష్మీపోచయ్య కూడా మృతి చెందాడు. అయిన వారిని కోల్పోయిన శరత్‌వర్మ బంధువుల సహాయంతో హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్‌లో శిక్షణ పొందుతూ చెన్నై హెచ్‌సీఏలో జరిగిన లీగ్స్‌లో రెండు సార్లు, ఇతర చోట్ల పలు మ్యాచ్‌లు ఆడాడు. రాజస్థాన్‌లోని లాసోట్‌లో ఇండియన్ క్రికెట్ అకాడమీ ఆధ్వర్యంలో అండర్19 ఆల్ ఇండియా ఫెడరేషన్ కప్ టోర్నమెంట్‌లో స్థానం సాధించాడు. మొత్తం మూడు మ్యాచ్‌లు ఆడి 216స్ట్రయిక్ రేట్‌తో ప్రతిభ కనబర్చాడు. కీపర్‌గా, బ్యాట్స్‌మన్‌గా రాణిస్తున్న శరత్‌వర్మ బ్యాటింగ్‌లో యావరేజ్ పరుగులు 50 శాతం, కీపింగ్‌లో క్యాచ్‌లు 80 శాతం యావరేజ్‌లో ఉన్నాడు. తన బంధువుల ప్రోత్సాహంతో జాతీయస్థాయి వరకు ఎదిగానని భవిష్యత్‌లో మరింత పట్టుదలతో ఆడి జాతీయ స్థాయి రంజీ క్రికెట్ టోర్నమెంట్‌లో ఆడటమే తన ముందున్న లక్ష్యమని శరత్‌వర్మ పేర్కొంటున్నాడు.

శరత్‌వర్మ క్రికెట్ ప్రస్థానం..

2011 హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్‌లో చేరాడు. 5 సంవత్సరాలు శిక్షణ తీసుకున్నాడు. 2013 సంవత్సరంలో రాష్ట్రస్థాయి క్రికెట్ జట్టులో పాల్గొన్నాడు. 2014-15 సంవత్సరంలో జాతీయస్థాయి క్రికెట్ జట్టులో ప్రయత్నించి విఫలమయ్యాడు. 2016లో జాతీయస్థాయి క్రికెట్‌లో చోటు సాధించాడు. 2016 రాజస్థాన్‌లోని లాసోట్‌లో జరిగిన క్రికెట్‌మ్యాచ్‌లో తెలంగాణ రాష్ట్రం తరపున జాతీయస్థాయి లో ఆడాడు. 2017 ఆల్ ఇండియా చాంపియన్ షిప్ టోర్నమెంట్‌లో పాల్గొన్నాడు. ప్రస్తుతం హైదరాబాద్‌లోని వీవీఎస్ లక్ష్మణ్ క్రికెట్ అకాడమీలో శిక్షణ పొందుతున్నాడు. జాతీయస్థాయి రంజీ క్రికెట్ టోర్నమెంట్‌లో ఆడటమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నానని శరత్ వర్మ పేర్కొంటున్నాడు.



బ్యాటింగ్‌లో మెళకువలు నేర్చుకుంటున్న శరత్ వర్మ

బోసిపోయిన వరదకాలువ

● ప్రశ్నార్థకంగా మారిన సాగు ● నీటి కోసం ఎదురుచూపు



బోసిపోయిన వరద కాలువ



ముదిరిన వరినారు

బోయినపల్లి : వరదకాలువను నమ్ముకొని సాగు చేసిన పంటల పరిస్థితి ప్రశ్నార్థకంగా మారింది. నెలరోజులుగా వర్షాలు లేకపోవడంతో పోసిన వరినార్లు ముదిరిపోయే దశకు వచ్చాయి. దీంతో రైతన్నల పరిస్థితి దయనీయంగా మారింది. శ్రీరాంసాగర్ మిగులు జలాలతో బీడు భూములను సస్యశ్యామలం చేసేందుకు ప్రభుత్వం 122 కిలోమీటర్ల వరద కాలువ ను తవ్వింది. ఎస్సారెస్పీ సమృద్ధిగా నిండినప్పుడు మిగులు జలాలు వరద కాలువ ద్వారా వచ్చి మిడ్‌మానేరులోకి చేరుతాయి. వరద కాలువ నిర్మాణం పూర్తయి పదేళ్లు అయ్యింది. అయితే మిడ్‌మానేరు డ్యాం మొన్నటి వరకు పూర్తి కాకపోవడంతో ఎస్సారెస్పీ పూర్తిస్థాయిలో నిండిన సందర్భాల్లో వరద కాలువ ద్వారా నీటిని కరీంనగర్ ఎల్ఎమ్‌డీ ప్రాజెక్టుకు తరలించారు. వరద కాలువలో సమృద్ధిగా నీరు పారుతున్న సందర్భాలలో కాలువ మొదటి నుంచి చివరి వరకు 122 కిలోమీటర్ల పొడవున రైతన్నలు వరి పొలాలు, పత్తి పంటలను సాగుచేస్తూ వస్తున్నారు. గత ఏడాది కూడా వరద కాలువ ద్వారా రైతులు రెండు పంటలను సాగుచేశారు. బోయినపల్లి మండలంలోని విలాసాగర్, రత్నంపేట, జగ్గారావుపల్లి, మర్లపేట, దేశాయిపల్లి, రాజన్నపేట గ్రామాల రైతులు వరదకాలువపై ఆధారపడి పంటలను సాగు చేస్తున్నా రు. ఈ ఖరీఫ్‌లో కూడా 500 ఎకరాల వరిపొలాలను సాగు చేసేందుకు నాట్లు పోశారు. అయితే మిడ్‌మానేరులో 10 టటీఎంసీల నీటి నిల్వకు పనులు పూర్తయినా ఎస్సారెస్పీ ఎగువభాగాన వర్షాలు కురవకపోవడంతో ప్రాజెక్టు డెడ్‌స్టోరేజీకి చేరుకుంది. వరదకాలువకు నీరు విడుదల చేసే అవకాశం లేకపోవడంతో పంటల సాగు ప్రశ్నార్థకంగా మారింది. కొంత మంది రైతులు వర్షాలు కురుస్తాయని నమ్మకం తో వరినాట్లు కూడా వేశారు. నెలరోజులుగా వర్షం కురవకపోవడంతో రైతన్నలు వేసిన వరిపొలాలు ఎండిపోతున్నాయి. మరికొంత మంది రైతులు వరద కాలువలో చిన్నచిన్న బావులను తవ్వుతూ నీటి కోసం భగీరథ ప్రయత్నం చేస్తున్నారు.

వరద నీటి కోసం ఎదురుచూపు

● రంగి తిరుపతి యాదవ్, రత్నంపేట, రైతు



వరద కాలువ నీటి కోసం రైతులమంతా ఎదురుచూస్తున్నాం. గత ఏడాది రెండు పంటలు పండించాం. ఈ ఏడాది కూడా వరద కాలువ వస్తుందనే ఆశతో ఏడు ఎకరాల పొలాన్ని సాగు చేశాం. కాలువలో చుక్క నీరు లేకుండా అడుగంటిపోవడంతో సాగు చేసిన పంటల పరిస్థితి ప్రశ్నార్థకంగా మారింది.

నార్లు ముదిరిపోయాయి

● సురేందర్, విలాసాగర్, రైతు



వరద కాలువ మీద ఆధారపడి ఏడేళ్లుగా పంటలను సాగు చేస్తున్నాం. ఈ ఏడాది కూడా ఎస్సారెస్పీ ద్వారా నీరు వస్తుందనే నమ్మకంతో 8 ఎకరాల పొలాన్ని సాగు చేసేందుకు నారు పోశాం. పోసిన నారు 45 రోజులు దాటినా వరద కాలువలో నీరు రాకపోవడంతో నార్లు ముదిరిపోయాయి. ఈ ఖరీఫ్‌లో తాము తీవ్రంగా నష్టపోయాం.

సూక్తి

ఎంత గొప్ప స్థానానికి చేరినా సరే విద్యార్థిగానే ఉండు. అది నిన్ను మరింత ఉన్నత స్థానానికి తీసుకెళుతుంది.

- సర్వేపల్లి రాధాకృష్ణ

నవ్వుల్ నవ్వుల్

టీచర్ : మీ ఇంట్లో దొంగలు పడ్డారట కదా నిజమేనా!

వెంగళప్ప : అవును

టీచర్ : వాళ్లను చూసి నువ్వు భయంతో దాక్కున్నావట కదా.

వెంగళప్ప : నేను భయంతో దాక్కోలేదు.

టీచర్ : మరి!

వెంగళప్ప : మా ఇంట్లో విలువైన వస్తువులు ఏమీ లేకపోవడం మూలంగా దొంగలకు ముఖం చూపించడానికి సిగ్గేసింది.

జంతర్‌మంతర్

ఈ కింది పదాలను సరిచేయండి

1. వియంల ▸ ....
2. ప్రయంళ ▸ ....
3. నయంన ▸ ....

- పత్తిపాక అంకిత, కోరుట్ల

కొంటె ప్రశ్న

సముద్రం మధ్యలో ఏముంటుంది?

చుక్కలు కలపండి





ఇంట్లో ఆమ్లెట్ రుచి చూడటం అందరూ చేసేదే. హోటల్‌కెళ్తే డబల్ ఎగ్ ఆమ్లెట్‌ను ఆర్డర్ చేస్తాం. కానీ ఏకంగా పది వేల కోడిగుడ్లతో ఆమ్లెట్ వేయడం ఎక్కడైనా చూశారా? బెల్జియంలోని మాల్‌మెడి పట్టణంలో నిర్వహించిన ఆమ్లెట్ ఉత్సవంలో అలా ఆమ్లెట్ వేశారు. కోడిగుడ్లలో ఫిప్రోనిల్ అనే విషపదార్థం ఉందంటూ వార్తలు రావడంతో ఆ భయాన్ని పోగొట్టేందుకు ఈ ఆమ్లెట్ ఉత్సవాన్ని నిర్వహించారు.

10,000 ఆమ్లెట్ ఫెస్టివల్



రోజూ గుడ్డు తినండి. ఆరోగ్యంగా ఉండండి అని టీవీల్లో చూస్తుంటాం. డాక్టర్లు సైతం కోడిగుడ్డు ఆరోగ్యానికి మంచిదని చెబుతుంటారు. అయితే యూరప్ దేశాల్లో నిర్వహించిన తనిఖీల్లో కోడిగుడ్లలో ప్రమాదకరమైన ఫిప్రోనిల్ అనే ఇన్‌సెక్టిసైడ్(పురుగులను చంపే రసాయన పదార్థం) ఉన్నట్లు తేలిందని వార్తలు వెలువడ్డాయి. యూరోపియన్ యూనియన్ ఫుడ్ సేఫ్టీ అలర్ట్ సిస్టమ్ ఈ విషయాన్ని ధ్రువీకరించింది. బెల్జియంతో పాటు నెదర్లాండ్, జర్మనీ వంటి దాదాపు 18 దేశాల్లో ఈ రకమైన రసాయనం ఉన్న గుడ్లు ఉన్నట్లు వార్తలు గుప్పుమన్నాయి. ఇది ఆ నోట ఈ నోట జనాల్లోకి పాకిపోయింది. దాంతో ప్రజలు గుడ్లు తినడం మానేశారు. అయితే యూరప్ దేశాల్లో ఉత్పత్తి అయ్యే గుడ్లతో ఎలాంటి ప్రమాదం లేదని, హాంకాంగ్ నుంచి కల్తీ గుడ్లు వచ్చి చేరాయని వ్యాపార వర్గాలు అంటున్నాయి. అయితే అప్పటికే జరగరాని నష్టం జరిగిపోయింది. ప్రజలు కొన్ని లక్షల గుడ్లను నాశనం చేశారు. ఫిప్రోనిల్ ఉండే అవకాశం ఉన్న గుడ్లన్నింటినీ సూపర్‌మార్కెట్లలో నుంచి తొలగించారు. ఈ దెబ్బకు దాదాపు 180 పౌల్ట్రీ పరిశ్రమలు మూతపడ్డాయి.

ఆమ్లెట్ ఫెస్టివల్‌తో మళ్లీ కళకళ

ప్రజల్లో ఉన్న భయాన్ని తొలగించేందుకు ఆమ్లెట్ ఫెస్టివల్‌ను వేదికగా చేసుకోవాలని నిర్ణయించాయి వ్యాపార వర్గాలు. ఆమ్లెట్ ఫెస్టివల్ నిర్వహించడం ఇదే మొదటిసారి కాదు. రెండు దశాబ్దాలుగా ఈ ఉత్సవాన్ని నిర్వహిస్తున్నారు. 'ఆమ్లెట్ ఫెస్టివల్‌ను 22 ఏళ్లుగా నిర్వహిస్తున్నారు. ఇది సంప్రదాయంగా వస్తోంది. ఇప్పుడు కోడిగుడ్లతో ప్రమాదం అని భయపడి ఫెస్టివల్ నిర్వహించకుండా ఉండలేం' అని బెల్జియంకు చెందిన ఒక కుటుంబం అభిప్రాయపడింది. నిర్వాహకులు సైతం వెనకంజ వేయకుండా ఆమ్లెట్ ఫెస్టివల్‌ను నిర్వహించారు.

ఆమ్లెట్ ఎలా వేశారంటే...!

ముందుగా నాణ్యమైన గుడ్లను వ్యాపారస్తుల నుంచి, సరఫరాదారుల దగ్గర నుంచి సేకరించారు. పట్టణంలోని సెంటర్‌లో కట్టెల పొయ్యి ఏర్పాటు చేశారు. 4 మీటర్ల వైశాల్యం ఉన్న ప్యాన్ పెట్టారు. అందులో కోడిగుడ్లను కొడుతూ బాగా కలియబెట్టారు. తరువాత ఆమ్లెట్‌లుగా వేస్తూ ఫెస్టివల్‌కు వచ్చిన వారందరికీ పంచారు. 'మా స్థానిక ఉత్పత్తులపై, మా సరఫరాదారులపై మాకు పూర్తి నమ్మకం ఉంది. మేం నిర్వహించిన ఆమ్లెట్ ఉత్సవానికి ఇంత మంది హాజరుకావడం కూడా ఆనందంగా ఉంది. ప్రజల్లో కొంత భయం మాట ఉన్న నిజం, అయితే ఇక్కడికి వచ్చిన వారి సంఖ్యను చూస్తే ముందున్నవి మంచి రోజులేనని అనిపిస్తోంది' అని కార్యక్రమానికి గ్రాండ్‌మాస్టర్‌గా పనిచేసిన గిల్లిస్ అన్నారు. గతంలోనూ బెల్జియంలో ఇలాంటి రూమర్ వ్యాపించింది. చికెన్, గుడ్లలో కార్సినోజన్‌గా పిలిచే డైఆక్సిన్ అనే విషపదార్థం ఉన్నట్లు వార్తలు వెలువడ్డాయి. అప్పటి నుంచి ఏటా ఫెస్టివల్‌ను నిర్వహిస్తూ వస్తున్నారు.

టంగ్‌ట్విస్టర్స్

1. It's not the cough that carries you off,it's the coffin they carry you off in!
2. I wish you were a fish in my dish
3. Dust is a disk's worst enemy.
4. She said she should sit. , She said she should sit.

రంగులు వేయండి



దారి కనుక్కోండి



జంబ్లింగ్ వర్డ్స్

ఈ కింది పదాలను సరిచేయండి

1. UORF ▸ ....
2. RAGE ▸ ....
3. RWEA ▸ ....

- గుర్రాల సాయిసుధ, మెట్‌పల్లి

జవాబులు

జంతర్‌మంతర్ : 1. విలయం 2. ప్రళయం 3.నయనం
జంబ్లింగ్ వర్డ్స్ : 1.FOUR 2.GEAR 3.WEAR
కొంటె ప్రశ్న : నీళ్లే ఉంటాయి.

HIT.. SUPERHIT.. నేడే చూడండి



ASIAN LAXMIKALA CINEPRIDE - మూసాపేట్ 11.00,2.15,6.00,9.15

ASIAN MULTIPLEX - కూకట్‌పల్లి 10.40,1.40,7.15,10.40

ASIAN అత్తాపూర్ 10.30,1.30,4.30,7.30,10.30

ASIAN RADHIKA కాప్రా 10.40,1.25,4.30,10.30

ASIAN SHIVA GANGA దిల్‌సుఖ్‌నగర్ 11.15,6.00

ASIAN - ఉప్పల్ 10.45,1.25,4.30,7.40,10.25,10.40

PRASADS ఎన్.టి.ఆర్ గార్డెన్స్ - 9.00,11.00, 12.00,5.00,5.15,7.45,10.30,10.45

PVR 10.20,11.25,1.30,4.40,7.50,11.00

PVR ఎ/సి - 10.00,4.10,7.40,11.10

PVR 10.10,1.20,4.20,7.50,11.00

PVR 10.20,11.30,12.40,1.30,4.40,5.15,7.50,10.20,11.00

INOX 10.00,11.00,1.10,4.20,7.30,10.00,10.40

INOX 10.00,1.00,4.05,7.10,10.15

Cinemas AMEERPET 10.00,1.00,4.10,7.15,10.25

Cinemas SHAMEERPET ఎ/సి - 10.00,1.00,7.10,10.20

Cinépolis 10.00,1.05,4.10,5.00,7.15,10.20

Cinépolis 10.00,1.05,4.10,7.15,8.00,10.20

Cinépolis 10.00,11.00,1.05,4.10,7.15,10.20,11.00

TIVOLI ఎ/సి - 10.40,1.50,4.40,10.50

Cine Planet కోంపల్లి 10.20,1.30,4.20,7.15,10.30

MIRAJ CINEMAS 10.50,1.50,8.00,11.00

ఇసిఐఎల్ క్రాస్ రోడ్స్ 2.00,6.15,9.00

MULTIPLEX 10.45,1.45,4.45,10.30

ASIAN - హన్మకొండ 10.30,4.25,10.15

GEETHA ASIAN - నిజామాబాద్ 10.40,1.30,7.40,10.30

- వరంగల్ 9.50,12.55,1.00,4.05,7.15,10.15,10.25

SVC ప్రతిమ - కరీంనగర్ 1.50,4.40

శాంతి 70 - నారాయణగూడ 11.15,2.15,6.00,9.00

అర్జున్ 70 ఎ/సి - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30

రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00

ప్రశాంత్ 70 - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00

SVC **మహాలక్ష్మి** కాంప్లెక్స్ - కొత్తపేట 11.00,2.00

రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15

సంపూర్ణ - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15

శ్రీదేవి - రామచంద్రాపురం 11.15,2.15,6.15,9.15

శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట 11.00,2.00,6.00,9.00

నాగేంద్ర ఎ/సి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00

రాజ్యలక్ష్మి ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00

రంగ ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00

శారద - కాప్రా 11.00,2.00,6.00,9.00

శ్రీరామ - బహదూర్‌పుర 11.30,2.30,6.00,9.00

సంతోష్ - ఆబిడ్స్ 11.30,2.30,6.00,9.15

స్వప్న ఎ/సి - కాటేదాన్ 2.15,9.00

సత్యం ఎ/సి - అమీర్‌పేట 11.45,2.45,6.45,9.45

వైజయంతి - నాచారం 11.00,2.00,6.00,9.00

అలంకార్ - లంగర్‌హౌజ్ 11.00,2.00,6.00,9.00

సాయిరంగ - మియాపూర్ 11.00,2.00,6.00,9.00

విమల్ - బాలానగర్ 11.15,2.15,6.15,9.15

కళ్యాణి - బోయిన్‌పల్లి 11.00,2.00,6.00,9.00

శ్రీదేవి - చిలకలగూడ 11.15,2.15,6.15,9.15

సెన్సేషన్ ఇస్నోమ్నియ - ఖైరతాబాద్ 11.00,2.00

యాదగిరి - సంతోష్‌నగర్ 11.15,2.30,6.00,9.15

శివరంజని డీలక్స్ - ఇస్నాపూర్ 11.00,2.00,6.00,9.00

ముకుంద్ - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00

SUPERHIT.. నేడే చూడండి



PRASADS	9.00,11.45,2.30,5.00,8.15,11.00
PVR INORBIT MALL	10.30,1.35,4.20,7.05,10.10
PVR RK COMPLEX	బంజారాహిల్స్ - 10.25,4.05,11.00
PVR CENTRAL MALL	10.55,2.00,4.25,7.15,10.25
PVR FROUM MALL	10.20,11.35,1.25,4.30,7.35,10.40
INOX GVK One Mall	10.05,1.10,4.10,7.15,10.20
INOX	- 9.50,12.50,4.20,7.20,10.20
BIG Cinemas AMEERPET	- 10.30,4.30,7.40,10.30
BIG Cinemas SHAMEERPET	శామీర్‌పేట్ - 10.20,4.20,10.40
Cinépolis KUKATPALLY	- 10.30,1.30,4.30,7.30,10.30
Cinépolis CCPL - MALKAJGIRI	- 10.30,1.30,4.30,7.30,10.30
Cinépolis ATTAPUR	- 10.10,1.10,4.10,7.10,10.10
ASIAN GPR MULTIPLEX KUKATPALLY	10.25,4.20,7.40,10.20
ASIAN CINEMAS ATTAPUR	10.25,1.20,1.40,4.15,7.15,10.15
ASIAN RADHIKA MOVIEPLEX KAPRA	10.30,4.20,7.20,10.20
ASIAN CINE SQUARE UPPAL	10.40,1.40,1.45,4.40,7.25,10.40
Cine Planet	10.35,1.15,4.30,7.20,10.15
MIRAJ	- దిల్‌సుఖ్‌నగర్ 10.40,1.30,7.30,10.20
T	ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 11.15,2.15,6.00
HVK MULTIPLEX L.B.NAGAR	10.45,4.15,7.15,10.15
ASIAN CINEMAS	10.40,1.40,4.35,4.45,7.30,10.25
GEETHA ASIAN	10.35,1.25,4.20,7.20,10.20
SVC CINEMAS	కరీంనగర్ - 11.15,7.40,10.25
S2 CINEMAS	9.40,10.00,12.40,3.50,6.55,10.00

సంధ్య 70 ఎంఎం ఎ/సి- ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00

SVC CINEMAS మహాలక్ష్మి కాంప్లెక్స్ ఎ/సి - కొత్తపేట 6.00,9.00

తారకరామ ఎ/సి - కాచిగూడ 11.15,2.15,6.00,9.00

భ్రమరాంబ ఎ/సి- కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30

రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15

వెంకటాద్రి 70 ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15

లక్ష్మీకళ ఎ/సి - మూసాపేట 11.15,2.45,6.15,9.45
టివోలి ఎక్స్‌ట్రీమ్ - సికింద్రాబాద్ 10.45,1.30,4.40,7.50,10.50
సినీటౌన్ - మియాపూర్ 11.15,2.15,6.15,9.15
గంగ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.15,6.15,9.00
షా 70 ఎ/సి - చింతల్ 11.15,2.30,6.15,9.30
కుమార్ 70 - కాచిగూడ 11.00,2.00,6.00,9.00
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 11.152.15,6.15,9.15
గోకుల్ - ఎర్రగడ్డ 11.15,2.15,6.15,9.15
శ్రీలత - రామచంద్రాపురం 11.15,2.15,6.15,9.15
శ్రీనివాస - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00
అంబ - మెహిదీపట్నం 11.30,2.30,6.30,9.30
సూపర్ - బాలాపూర్ 11.00,2.00,6.00,9.00
ఆరాధన - తార్నాక 11.00,2.00,6.00,9.00

స్వప్న - ఆబిడ్స్ 11.15,2.15,6.15,9.15
రుక్మిణి - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00
శ్రీసాయిపూజ - సూరారం 11.30,2.30,6.30,9.30
స్వప్న 35 ఎ/సి - కాటేదాన్ 11.15,2.15,6.00
సంతోష్ ఎ/సి - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00
వెంకటసాయి - కీసర 12.00,3.00,7.00,10.00
లక్ష్మి - శంషాబాద్ 11.00,2.00,6.00,9.00

రేపటి నుండి:
జగదాంబ - ఘట్‌కేసర్
కృష్ణ సినిమా - నాగారం
శ్రీప్రేమ - తుక్కుగూడ
సెలక్ట్ - మచ్చబొల్లారం
జ్యోతి - ఐడిఎ బొల్లారం
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్
విమల్ - బాలానగర్
శ్రీదేవి - చిలకలగూడ
లక్ష్మి కళామందిర్ - అల్వాల్
కృష్ణ సినిమా - అలియాబాద్
ముకుంద్ - మేడ్చల్

BLOCKBUSTER నేడే చూడండి



సంధ్య 35 ఎ/సి -ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00

Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

మల్లిఖార్జున - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30

SVC **మహాలక్ష్మి** కాంప్లెక్స్ - కొత్తపేట 11.00AM,2.00PM

SVC **సంగీత** - రామచంద్రాపురం 11.30,2.30,6.30,9.30

కోణార్క్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00

PRASADS 10.15,1.15,4.15,7.15,10.15
PVR INORBIT MALL 10.05,12.50,4.00,7.10,10.20
PVR RK COMPLEX బంజారాహిల్స్ - 10.20,1.20,7.45
PVR CENTRAL MALL ఎ/సి - 10.00,4.10,7.20,10.30
PVR FORUM MALL 10.00,11.15,1.10,4.20,7.30,10.40
INOX GVK One Mall 10.10,1.10,4.10,7.10,10.15
INOX M.P. Mall Kachiguda ఎ/సి - 10.10,4.05,10.00
BIG Cinemas AMEERPET 10.50,1.30,7.50,10.50
BIG Cinemas SHAMEERPET ఎ/సి - 10.10,4.20,7.20
Cinépolis KUKATPALLY కూకట్‌పల్లి 11.00,1.30,7.55
Cinépolis CCPL - MALKAJGIRI మల్కాజ్‌గిరి 11.00,1.15,7.35
Cinépolis ATTAPUR అత్తాపూర్ 11.00,4.30,7.35,10.40
ASIAN GPR MULTIPLEX KUKATPALLY ఎ/సి - 10.30,1.20,4.30,7.30
ASIAN ATTAPUR 10.45,1.40,4.25,7.25,10.40
ASIAN RADHIKA MULTIPLEX 10.50,1.35,7.30,10.40
ASIAN CINE SQUARE UPPAL 10.25,1.35,4.25,7.25,7.35,10.20
Cine Planet 10.30,1.20,4.15,7.30,10.20
MIRAJ - దిల్‌సుఖ్‌నగర్ 10.30,4.30,7.40,10.40
T ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 11.00,6.15,9.15
HVK MULTIPLEX L.B.NAGAR 11.00,1.30,4.30,7.00,10.00
ASIAN CINEMAS 10.40,1.30,7.20,10.35
GEETHA ASIAN 10.30,1.40,4.30,7.30
SVC - కరీంనగర్ 11.00,7.45,10.40
S2 CINEMAS - వరంగల్ 9.30,10.25,1.25,4.30,7.35,10.40

పద్మావతి కాంప్లెక్స్ ఎ/సి - కాచిగూడ 11.30,2.30
శివపార్వతి - కూకట్‌పల్లి 11.30,2.15,6.30,9.15
శ్రీరాములు - మూసాపేట 11.30,2.30,6.30,9.30
లక్ష్మీకళ - మూసాపేట 11.30,6.20,9.30
సినీటౌన్ - మియాపూర్ 11.00,2.30,6.00,9.30
శివ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 2.15,9.15
షా ఎ/సి - చింతల్ 11.30,2.15,6.30,9.15
రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15
మంజు - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00
SVR శివశక్తి - కాప్రా 11.00,2.00,6.00,9.00
భుజంగ - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
ఇంద్ర - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00
లక్ష్మీకళ - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 11.00,2.00,6.00,9.00
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట 11.00,2.00,6.00,9.00
శ్రీకృష్ణ ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00
సెలెక్ట్ - మచ్చబొల్లారం 12.00,3.00,7.00,10.00
విష్ణు - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15
గెలాక్సీ - టోలిచౌకి 11.00,2.00,6.00,9.00
విజేత - బోరబండ 11.00,2.00,6.00,9.00

BR హైటెక్ - మాదాపూర్ 11.00,2.00,6.00,9.00
రామకృష్ణ - ఆబిడ్స్ 11.30,2.30,6.00,9.00
SV సినీప్లెక్స్ - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00
సాయిరాజా - ముషీరాబాద్ 11.30,2.30,6.00,9.00
మెట్రో - బహదూర్‌పుర 11.00,2.00,6.00,9.00
శ్రీప్రేమ - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00
కృష్ణ సినిమా - నాగారం 11.00,2.00,6.00,9.00
స్వప్న ఎ/సి - కాటేదాన్ 11.15,6.00,9.00
జగదాంబ - ఘట్‌కేసర్ 11.30,2.30,6.30,9.30
జ్యోతి - ఐడిఎ బొల్లారం 11.00,2.00,6.00,9.00
కృష్ణ సినిమా - ఆలియాబాద్ 11.15,2.15,6.15,9.15
మహేశ్వరి - మహేశ్వరం 11.00,2.00,6.00,9.00
వెంకటేశ్వర - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00

రేపటి నుండి:
కళ్యాణి - బోయిన్‌పల్లి
సత్యం - అమీర్‌పేట్
వైజయంతి - నాచారం
శివరంజని డీలక్స్ - ఇస్నాపూర్
లక్ష్మి 70 ఎ/సి - శంషాబాద్
సాయిపూజ - సూరారం
వెంకటసాయి - కీసర

రేపే బ్రహ్మాండమైన విడుదల



దేవి 70 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.15,5.45,9.15

Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

మహాలక్ష్మి 70 ఎంఎం ఎ/సి - కొత్తపేట్ 11.00,2.00
శివపార్వతి 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి 11.15,2.15,6.15,9.15
వెంకటాద్రి 70 ఎంఎం ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15

లక్ష్మీకళా సినీప్రైడ్ - మూసాపేట్ 11.15,2.30,9.30
టివోలి ఎక్స్‌ట్రీమ్ - సికింద్రాబాద్ 1.50,4.30,7.10
సినీటౌన్ - మియాపూర్ 11.30,6.30,9.30
శివగంగా మల్టీప్లెక్స్ ఎ/సి - గడ్డిఅన్నారం
షెహన్ షా - హెచ్ఎంటి చింతల్ 11.30 AM
స్వప్న ఎ/సి - అబిడ్స్ 11.30,2.30,6.00,9.00
గోకుల్ - ఎర్రగడ్డ 11.15,2.15,6.15,9.15
సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 11.00,2.00,6.00,9.00

PRASADS ఎన్.టి.ఆర్ గార్డెన్ 1.00,3.30,8.15,10.45
PVR - మాదాపూర్ 11.35,2.20,7.35,10.20
PVR - బంజారాహిల్స్ 1.50,7.45,11.00
PVR ఎ/సి - పంజాగుట్ట 4.55,7.40,10.20
PVR - కూకట్‌పల్లి 11.10,1.50,5.00,7.35,10.50
INOX జి.వి.కె. మాల్ - బంజారాహిల్స్
INOX ఎం.పి మాల్ ఎ/సి - కాచిగూడ
Cinemax ఎ/సి - అమీర్‌పేట్ 11.00,1.50,7.40
Cinemax ఎ/సి - శామీర్‌పేట్ 1.50,7.40
Cinépolis ఎ/సి - కూకట్‌పల్లి 11.40,2.15,7.50
Cinépolis - మల్కాజ్‌గిరి 11.00,2.20,7.55,10.45
Cinépolis - అత్తాపూర్ 11.10,2.00,7.35
Cine Planet ఎ/సి - కొంపల్లి 10.50,4.00,7.40
మీరజ్ - దిల్‌సుఖ్‌నగర్ 11.40,2.20,7.40
ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 11.15,2.15,9.15
ASIAN సినీస్క్వేర్ - ఉప్పల్ 11.00,4.50,7.50
ASIAN జిపిఆర్ - కూకట్‌పల్లి 10.50,4.50
ASIAN ఎంక్యూబ్ - అత్తాపూర్ 4.40,10.40
ASIAN రాధిక ఎ/సి - కాప్రా 1.50,7.40
MULTIPLEX విజయలక్ష్మి ఎ/సి - ఎల్.బి.నగర్
ASIAN శ్రీదేవిమాల్ ఎ/సి - హన్మకొండ
GEETHA ASIAN ఉషాప్రసాద్ ఎ/సి - నిజామాబాద్
SVC ప్రతిమ ఎ/సి - కరీంనగర్

జెమిని కాంప్లెక్స్ ఎ/సి - వరంగల్
ఆదిత్యా 70 ఎంఎం ఎ/సి - ఖమ్మం
సాయికృష్ణ ఎ/సి - కరీంగనగర్
శ్రీనివాస - మహబూబ్‌నగర్
దేవి 70 ఎంఎం ఎ/సి - నిజామాబాద్
కృష్ణప్రియ 70 ఎ/సి - కోదాడ
దుర్గా కళామందిర్ - జగిత్యాల
విశ్వరూప ఎ/సి - కొత్తగూడెం

రేపే బ్రహ్మాండమైన విడుదల



శ్రీమయూరి

70 - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00
అంజలి - సికింద్రాబాద్ 11.15,2.15,6.15,9.15
జ్యోతి 70 ఎంఎం ఎ/సి - ఐడిఎ బొల్లారం

లక్ష్మీకళా - మూసాపేట్
ASIAN సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్
Cine Planet సినీప్లానెట్ ఎ/సి - కొంపల్లి
ASIAN ఎంక్యూబ్ - అత్తాపూర్

వెంకట్రామా - వరంగల్
రాజా డీలక్స్ - కరీంనగర్
బృందావన్ - వనపర్తి
మహేశ్వరి - మహబూబ్‌నగర్
కృష్ణ ఎ/సి - సత్తుపల్లి
పవన్ ఎ/సి - నిజామాబాద్
సాయికృష్ణ - కోదాడ
అలంకార్ - సూర్యాపేట
శ్రీనివాస - ఆమనగల్
లక్ష్మీ ఎ/సి - శంకర్‌పల్లి
భువనేశ్వరి - ఐజా
కిన్నెరసాని - ఖమ్మం
శ్రీనివాస - తాండూర్

Contact Nos. 9391013613 / 9849051354


రేపే బ్రహ్మాండమైన విడుదల



స్వప్న 35 ఎ/సి - అబిడ్స్ 11.30,2.30,6.00,9.15
అంజలి - సికింద్రాబాద్ 11.15,2.15,6.15,9.15
LAXMIKALA CINEPRIDE లక్ష్మీకళ సినీప్రైడ్ మల్టీప్లెక్స్ - మూసాపేట్
రాఘవేంద్ర కాంప్లెక్స్ ఎ/సి - మల్కాజ్‌గిరి

PRASADS PVR INOX Cinemax AMEERPET Cinemax SHAMEERPET Cinépolis Cinépolis Cinépolis Cine Planet ASIAN ASIAN Cinetown MULTIPLEX ASIAN ASIAN GEETHA ASIAN

Contact - 9296509333



అంజలి - సికింద్రాబాద్

PVR ఎ/సి - కూకట్‌పల్లి
Cinemax ఎ/సి - కూకట్‌పల్లి
Cinemax ఎ/సి - అమీర్‌పేట్
Cine Planet ఎ/సి - కొంపల్లి
అలంకార్ - సూర్యాపేట
లక్ష్మి ఎ/సి - శంకరంపేట్
తిరుమల ఎ/సి - గజ్వేల్
శ్రీనివాస - ఆమన్‌గల్
విశ్వరూప - కొత్తగూడెం
రాజా డీలక్స్ - కరీంనగర్
ASIAN శ్రీదేవి - హన్మకొండ
GEETHA ASIAN గీతా - నిజామాబాద్

త్వరలో:

వెంకటేశ్వర ఎ/సి - మర్రిపెడ
వెంకటేశ్వర - తిరుమలగిరి



సప్తగిరి - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00
సెన్సేషన్ ఇన్‌సోమ్నియా- ఖైరతాబాద్ 7.00,10.00
షమా సినిమా - జహనుమా 11.45,2.45,6.00,9.00
ప్రియా - మల్లేపల్లి 12.00,3.00,6.30,9.30
యాకుత్ మహల్ - యాకుత్‌పుర 12.00,3.00,6.30,9.30

Cinépolis 10.10,2.05,4.35,7.25,11.00
Cinépolis 10.00,1.15,4.20,7.30,10.45
Cinépolis 9.45,3.30,5.10,7.40,9.50,10.50
1.45,7.45,10.45
Cine Planet 1.40,10.35
మీరజ్ - దిల్‌సుఖ్‌నగర్
- ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్
ASIAN 10.35,4.35,10.35
ఎ/సి - 2.30,9.20
ASIAN ఎ/సి - 4.20
ASIAN ఎ/సి - 1.40,7.40
ASIAN RADHIKA - కాప్రా 4.20PM

MUKTA A2 రామకృష్ణ

35 - అబిడ్స్ 11.30,2.30,6.00,9.15

వెంకటరమణ

మెగాప్లెక్స్ - కాచిగూడ 11.30,2.30,6.00,9.15


PRASADS 10.30,1.30,4.30,7.30,10.45
PVR 10.40,1.00,4.10,7.30,10.50
PVR 10.10,7.20,11.10
PVR 10.05,1.00,4.30,7.30,11.00
PVR 10.05,11.20,1.00,4.20,7.40,11.00
INOX 10.10,2.10,3.40,6.55,10.10
INOX 10.10,1.10,3.50,7.00,10.10
10.10,1.15,7.20,10.40
10.10,4.20,7.30
Cinetown ఎ/సి - 11.30,6.30
S2 సినిమాస్ - వరంగల్ 1.15,615
శ్రీకృష్ణ - మహబూబ్‌నగర్
తిరుమల - నిజామాబాద్

'ఆజీవక గ్రామీణ ఎక్స్‌ప్రెస్ యోజన' ముఖ్య ఉద్దేశం?



ఎస్.మహిపాల్‌రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

జి.కె. అండ్ కరెంట్ అఫైర్స్



1. **2020, 2024, 2028 ఒలింపిక్స్‌ల్లో భారత ప్రమాణాల మెరుగుదలకు కావాల్సిన సూచనల నివేదికను కేంద్ర క్రీడల శాఖకు సమర్పించిన ఎనిమిది మంది సభ్యుల కమిటీలో లేనివారు?**
ఎ) పుల్లెల గోపిచంద్ బి) వీరేన్ రస్కిన్హా
సి) మిల్కాసింగ్ డి) అభినవ్ బింద్రా

2. **భారత సుప్రీంకోర్టు తదుపరి, 45వ ప్రధాన న్యాయమూర్తిగా ఎవరు ఎంపికయ్యారు?**
ఎ) జస్టిస్ ఎన్.వి.రమణ బి) జస్టిస్ దీపక్ మిశ్రా
సి) జస్టిస్ రంజన్ గగోయ్
డి) జస్టిస్ సంజన్ కిషన్ కాలే

3. **కెన్యా అధ్యక్షుడిగా ఇటీవల తిరిగి ఎవరు ఎన్నికయ్యారు?**
ఎ) ఊహూరు కెన్యాట్ట బి) డేనియల్ అరప్ మాయి
సి) జోమ్ కెన్యాట్ట డి) మవాయి కిబాకి

4. **2017 ఆగస్టు 11న ముప్పవరపు వెంకయ్య నాయుడు భారతదేశానికి ఎన్నో ఉపరాష్ట్రపతిగా ప్రమాణస్వీకారం చేశారు?**
ఎ) 15 బి) 14 సి) 16 డి) 13

5. **కేంద్ర సెన్సార్ బోర్డు నూతన చైర్మన్?**
ఎ) ప్రసూన్ జోషి బి) విద్యాబాలన్
సి) పహలాజ్ నిహాలని డి) అదూర్ గోపాలకృష్ణన్

6. **2017లో లండన్ వేదికగా జరిగిన 'ప్రపంచ అథ్లెటిక్ చాంపియన్‌షిప్' జావెలిన్ త్రో విభాగంలో ఫైనల్‌కి చేరిన తొలి భారతీయుడు?**
ఎ) నీరజ్ చోప్రా బి) దవింద్‌సింగ్ ఖాంగ్
సి) వికాస్‌గౌడ్ డి) అనిల్‌కుమార్

7. **ప్రపంచ జీవ ఇంధన దినోత్సవం?**
ఎ) ఆగస్టు 12 బి) ఆగస్టు 10
సి) ఆగస్టు 15 డి) ఆగస్టు 9

8. **పర్యావరణ హానికరమైన 50 మైక్రాన్లలోపు ప్లాస్టిక్ బ్యాగ్‌లను 'నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్' ఇటీవల ఏ ప్రాంతంలో నిషేధించింది?**
ఎ) చెన్నై బి) బెంగళూరు సి) కోల్‌కతా డి) ఢిల్లీ

9. **పేదలకు అతి తక్కువ ధరకు మందులను విక్రయించే 'ప్రధానమంత్రి భారతీయ జనౌషధి పరియోజన(పిఎంబిజెపై)' కేంద్రాలను 1000కి పైగా ఏర్పాటు చేయడానికి కేంద్రంతో ఇటీవల ఒప్పందం కుదుర్చుకొన్న రాష్ట్రం?**
ఎ) బీహార్ బి) ఉత్తరాఖండ్
సి) ఉత్తరప్రదేశ్ డి) హర్యాన

10. **2017 నవంబరు 28న జరిగే 'ప్రపంచ భాగస్వామ్య సదస్సు'కు ఆతిథ్యమిస్తున్న నగరం?**
ఎ) అహ్మదాబాద్ బి) కాన్పూర్
సి) మద్రాస్ డి) హైదరాబాద్

11. **మసూమా ఎబ్టేకర్, మౌలావర్ధి అనే మహిళలు ఏ దేశానికి ఉపాధ్యక్షులుగా ఇటీవల నియమితులయ్యారు?**
ఎ) ఇరాన్ బి) పాకిస్థాన్ సి) ఇరాక్ డి) జోర్డాన్

12. **పాకిస్థాన్ క్రికెట్ బోర్డు నూతన చైర్మన్?**
ఎ) షహర్యార్‌ఖాన్ బి) నజమ్ సేథి
సి) జహీర్ అబ్బాస్ డి) జావెద్ మియందాద్

13. **కేంద్ర స్వయం సహాయక సంఘాల కార్యక్రమాల డిజిటలైజేషన్ కోసం 'ఈ-శక్తి' అనే కార్యక్రమం నిర్వహిస్తున్న సంస్థ?**
ఎ) స్మాల్ ఇండస్ట్రీస్ డెవలప్‌మెంట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
బి) ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
సి) రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా
డి) నేషనల్ బ్యాంక్ ఫర్ రూరల్ అండ్ అగ్రికల్చర్ డెవలప్‌మెంట్

14. **'BIMSTEC' కి సంబంధించి సరైనది?**
ఎ) బే ఆఫ్ బెంగాల్ ఇనిషియేటివ్ ఫర్ మల్టీ సెక్టోరల్ టెక్నికల్ అండ్ ఎకనమిక్ కోఆపరేషన్
బి) 1997 జూన్ 6న ప్రారంభం
సి) సభ్యదేశాలు - బంగ్లాదేశ్, ఇండియా, మయన్మార్, థాయ్‌లాండ్, భూటాన్, నేపాల్, శ్రీలంక డి) పైవన్నీ

15. **2017 ఆగస్టు 8న 'BIMSTEC' దేశాలు తమ తొలి విపత్తు నిర్వహణ విన్యాసాలను ఏ నగరంలో ప్రారంభించాయి?**
ఎ) థింపు(భూటాన్)
బి) జయవర్ధనపుర కొట్టె(శ్రీలంక)
సి) న్యేపిడా(మయన్మార్)
డి) న్యూఢిల్లీ(ఇండియా)

16. **అయోధ్య వివాదానికి సంబంధించి అన్ని కేసుల పరిశీలనకు సుప్రీం కోర్టు ఇటీవల నియమించిన ముగ్గురు జడ్జీల కమిటీకి నేతృత్వం వహిస్తున్నది?**
ఎ) జస్టిస్ జాస్తి చలమేశ్వర్
బి) జస్టిస్ దీపక్ మిశ్రా
సి) జస్టిస్ కురియన్ జోసఫ్
డి) జస్టిస్ రోహింటన్ ఫాలి నారిమన్

17. **2017కి గాను UEFA సూపర్ కప్ ఫుట్‌బాల్ టోర్నీ విజేత?**
ఎ) రియల్ మాడ్రిడ్ క్లబ్
బి) యునైటెడ్ మాంచెస్టర్స్ క్లబ్
సి) బార్సిలోన క్లబ్ డి) మిలాన్ క్లబ్

18. **2017 ఆగస్టులో కేంద్ర పర్యావరణ మంత్రిత్వ శాఖ 'ప్రపంచ ఏనుగుల దినోత్సవం' సందర్భంగా 'గజయాత్ర' ప్రచార కార్యక్రమం ప్రారంభించింది. 'ఏనుగుల దినోత్సవం' ఎప్పుడు?**
ఎ) ఆగస్టు 16 బి) ఆగస్టు 9
సి) ఆగస్టు 8 డి) ఆగస్టు 12

19. **అంగారక గ్రహంపై మేఘాల దృశ్యాలను చిత్రీకరించిన 'క్యూరియాసిటీ' రోవర్ ఏ దేశానికి చెందింది?**
ఎ) జపాన్ బి) రష్యా సి) ఇండియా డి) అమెరికా

20. **2017 అక్టోబరు 19 నుంచి 29 వరకు రష్యా, భారత్ సంయుక్తంగా నిర్వహించనున్న సైనిక విన్యాసాలు?**
ఎ) వరుణ బి) గరుడ సి) ఇంద్ర డి) మిత్రశక్తి

21. **పదవికి రాజీనామా చేసిన గురుదీప్‌సింగ్ సప్పాల్ స్థానంలో నియమితులైన రాజ్యసభ టి.వి. నూతన సిఇఒ?**
ఎ) సూర్యప్రకాశ్ బి) వెంపటి శశిశేఖర్
సి) శోభాసేన్ డి) మృదులాసిన్హా

22. **2017 ఆగస్టు 9, 10 తేదీల్లో 'ఇండియన్ టెక్నాలజీ కాంగ్రెస్'ను నిర్వహించిన నగరం?**
ఎ) బెంగళూరు బి) హైదరాబాద్
సి) అలహాబాద్ డి) కోల్‌కతా

23. **'భారత్-ఆసియాన్ దేశాల యువసదస్సు'కి ఆతిథ్యం ఇచ్చిన నగరం?**
ఎ) భోపాల్(మధ్యప్రదేశ్)
బి) మాండలే(మయన్మార్)
సి) కంపాంగ్ చామ్(కంబోడియ)
డి) సిసిలి(ఇండోనేషియా)

24. **కేంద్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ ఇటీవల రూపొందించిన మూకీ(సంజ్ఞలు) భాషలో 'జనగణమన'కు దర్శకత్వం వహించింది?**
ఎ) మధుర్ బండార్కర్ బి) అభిషేక్ చాబే
సి) గోవింద్ నిహలాని డి) అలంక్రిత్ శ్రీవాస్తవ్

25. **2017 ఆగస్టులో భారత కోస్ట్‌గార్డ్ దళం ప్రవేశపెట్టిన తీరగస్తీ నౌక?**
ఎ) ఐఎన్ఎస్ మిత్ర బి) ఐఎన్ఎస్ మౌర్య
సి) ఐఎన్ఎస్ శౌర్య డి) ఐఎన్ఎస్ సుచిత్ర

26. **2017కి గాను 'ద హ్యూగో అవార్డు' పొందిన నవల 'ద ఒబిలిస్క్ గేట్' రచయిత?**
ఎ) ఎన్.పి.ఉల్లేఖ్ బి) నోరా.కె.జెమిసిన్
సి) జేవియర్ మోరో డి) అనురాధ రాయ్

27. **2017 నవంబరులో జరగాల్సిన అండర్ 19 క్రికెట్ ఆసియా కప్ ఆతిథ్య వేదికను బెంగళూరు నుంచి ఎక్కడికి మార్చారు?**
ఎ) శ్రీలంక బి) మలేషియా
సి) బంగ్లాదేశ్ డి) పాకిస్థాన్

28. **కుష్ఠు వ్యాధి నివారణ కోసం పోరాడి ఇటీవల మరణించిన 'రూత్‌పౌ'ని ఏ దేశంలో మరో 'మదర్ థెరిసా'గా వ్యవహరిస్తున్నారు?**
ఎ) పాకిస్థాన్ బి) కజకిస్థాన్
సి) శ్రీలంక డి) నేపాల్

29. **కజకిస్థాన్ రాజధాని ఆస్తానా వేదికగా ముగిసిన ఆసియా చాంపియన్‌షిప్‌లో కాంస్యం సాధించిన మహేశ్వరి చౌహాన్ ఏ క్రీడకు చెందిన వ్యక్తి?**
ఎ) ఆర్చరీ బి) బాక్సింగ్ సి) టెన్నిస్ డి) షూటింగ్

30. **'దీన్‌దయాళ్ అంత్యోదయ యోజన'లో భాగంగా కేంద్రం ప్రారంభించిన 'ఆజీవక గ్రామీణ ఎక్స్‌ప్రెస్ యోజన' ముఖ్య ఉద్దేశం?**
ఎ) అసహాయ వర్గాలకు పెన్షన్ అందించడం
బి) వ్యవసాయ రంగంలో ఉచిత ట్రాక్టర్లు అందించడం
సి) గ్రామీణ ప్రాంతాల్లో రవాణా స్వయం సహాయక సంఘాలు నిర్వహించడం
డి) బ్యాంకింగ్ రంగంలో గ్రామీణ పరపతిని పెంచడం

31. **ఎడిస్ ఈజిప్ట్ ద్వారా సంక్రమించే జికా వైరస్ క్యూలెక్స్ దోమల ద్వారా సంక్రమిస్తుందని ఏ దేశ శాస్త్రవేత్తల పరిశోధనలు వెల్లడించాయి?**
ఎ) కెనడా బి) సెనెగల్ సి) పెరూ డి) బ్రెజిల్

32. **SATH(సస్టైనయిబుల్ యాక్షన్ ఫర్ ట్రాన్స్‌ఫార్మింగ్ హ్యూమన్ క్యాపిటల్) కార్యక్రమంలో భాగంగా 'నీతి ఆయోగ్' ఆరోగ్య కార్యక్రమాలు అమలుచేస్తున్న మూడు రాష్ట్రాల్లో లేనిది?**
ఎ) కర్ణాటక బి) అస్సోం సి) హర్యాన డి) ఉత్తరప్రదేశ్

33. **SATH కార్యక్రమంలో భాగంగా 'నీతి ఆయోగ్' విద్య కార్యక్రమాలు అమలు చేస్తున్న మూడు రాష్ట్రాల్లో లేనిది?**
ఎ) బీహార్ బి) ఒడిశా సి) జార్ఖండ్ డి) మధ్యప్రదేశ్

34. **ఏ కార్యక్రమం 75 సంవత్సరాల ఉత్సవాల సందర్భంగా మోదీ నూతన భారత నిర్మాణం కోసం 'సంకల్ప్ సె సిద్ధి' అనే ప్రచారానికి పిలుపునిచ్చారు?**
ఎ) చంపారన్ ఉద్యమం
బి) క్విట్ ఇండియా ఉద్యమం
సి) సహాయ నిరాకరణ ఉద్యమం
డి) శాసన ఉల్లంఘన ఉద్యమం

35. **ఇటీవల గుజరాత్ నుంచి రాజ్యసభకు ఎన్నికైన ముగ్గురిలో లేనివారు?**
ఎ) స్మృతి ఇరాని బి) అహ్మద్ పటేల్
సి) శంకర్ సింఘ్ వాఘేలా డి) అమిత్‌షా

36. **ఇటీవల మరణించిన కేంద్ర మాజీ మంత్రి, ప్రస్తుత అజ్మీర్ ఎం.పి. సన్వర్‌లాల్ జాట్ ఏ పార్టీకి చెందినవారు?**
ఎ) నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ(ఎన్‌సిపి)
బి) భారతీయ జనతాపార్టీ(బిజెపి)
సి) ఇండియన్ నేషనల్ లోక్‌దళ్(ఐఎన్ఎల్‌డి)
డి) ఇండియన్ నేషనల్ కాంగ్రెస్(ఐఎన్‌సి)

37. **ఆసియా సొసైటీ నుంచి 2017కి గాను 'ఆసియా గేమ్ చేంజర్స్ అవార్డు'కి ఎంపికైనది?**
ఎ) నరేంద్ర మోదీ బి) రవీంద్ర జడేజా
సి) జాక్ మా డి) దేవ్ పటేల్

38. **17 దేశాలు పాల్గొన్న 'హార్ట్ ఆఫ్ ఆసియా' 8వ సమావేశానికి 2017 ఆగస్టులో ఆతిథ్యం ఇచ్చిన నగరం?**
ఎ) ఆస్తానా(కజకిస్థాన్) బి) ఇస్తాంబుల్(టర్కీ)
సి) బాకు(అజర్‌బైజాన్) డి) న్యూఢిల్లీ(ఇండియా)

39. **ప్రపంచ యువజన దినోత్సవంగా ఆగస్టు 12ని ఐక్యరాజ్య సమితి ఎప్పటి నుంచి నిర్వహిస్తుంది?**
ఎ) 2000 బి) 1975 సి) 2002 డి) 1989

40. **భారత్‌లో తొలిసారి 'విపత్తు నిర్వహణ సంస్థ'ను రైల్వే శాఖ ఏ గ్రామంలో ఏర్పాటు చేస్తుంది?**
ఎ) హెజ్జాల(బెంగళూరు) బి) బికనూర్(తెలంగాణ)
సి) యలమంచలి(ఆంధ్రప్రదేశ్)
డి) గుర్‌గామ్(హర్యాన)

41. **2016 గణాంకాల ప్రకారం ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ వెలువరించిన నివేదిక ప్రకారం 2021 నాటికి ఆసియాలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందనున్న నగరం?**
ఎ) ఢిల్లీ(ఇండియా) బి) హనోయ్(వియత్నాం)
సి) టోక్యో(జపాన్) డి) ముంబై(ఇండియా)

42. **యు ట్యూబ్‌కు పోటీగా 2017 ఆగస్టు 10న ఫేస్‌బుక్ ప్రారంభించిన చానల్?**
ఎ) బీ మై ఐస్ బి) విర్గో సి) వాచ్ డి) లిటిల్ వండర్

43. **ఒలింపిక్ పతకం సాధించే సత్తా కలిగిన క్రీడాకారుల సహాయం కోసం ప్రారంభించిన 'టార్గెట్ ఆన్ ఒలింపిక్ పోడియం'లో చోటు పొందిన అతి పిన్న వయస్కుడు(15 ఏళ్లు) శపథ్ భరద్వాజ్ ఏ క్రీడాకారుడు?**
ఎ) బ్యాడ్మింటన్ బి) స్విమ్మింగ్
సి) బాక్సింగ్ డి) షూటింగ్

44. **భారత్‌తో సహా 80 దేశాలకు వీసా రహిత ప్రవేశానుమతి ఇస్తున్నట్లు ప్రకటించిన దేశం?**
ఎ) సౌదీఅరేబియా బి) టర్కీ సి) ఫిజి డి) ఖతార్

సమాధానాలు

		13) డి	21) బి	29) డి	37) డి
		14) డి	22) ఎ	30) సి	38) డి
1) సి	7) బి	15) డి	23) ఎ	31) డి	39) ఎ
2) బి	8) డి	16) బి	24) సి	32) సి	40) ఎ
3) ఎ	9) సి	17) ఎ	25) సి	33) ఎ	41) ఎ
4) డి	10) డి	18) డి	26) బి	34) బి	42) సి
5) ఎ	11) ఎ	19) డి	27) బి	35) సి	43) డి
6) బి	12) బి	20) సి	28) ఎ	36) బి	44) డి

Jobs ఉద్యోగాలు

ఎన్‌హెచ్ఎఐ

నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా(ఎన్‌హెచ్ఎఐ)- కాంట్రాక్ట్ ప్రాతిపదికన సైట్ ఇంజనీర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **ఖాళీలు:** 18
కాంట్రాక్ట్ వ్యవధి: రెండేళ్లు
అర్హత: బిఇ/ బిటెక్(సివిల్) ఉత్తీర్ణతతోపాటు రోడ్ & హైవే వర్క్స్‌లో ఏడాది అనుభవం ఉండాలి.
వయసు: దరఖాస్తు నాటికి 30 ఏళ్లు ఉండాలి.
వేతనం: నెలకు రూ.50,000
దరఖాస్తు చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 4
చిరునామా: Chief General Manager(Tech) & Regional Officer, Chennai
National Highways Authority of India Regional Office - Chennai
SRI Tower, 3rd Floor, DP - 34(SP), Industrial Estate, Guindy, Chennai, Tamil Nadu - 600032 **వెబ్‌సైట్:** www.nhai.org

ఆర్మీ వార్ కాలేజ్

మధ్యప్రదేశ్, మహౌలోని ఆర్మీ వార్ కాలేజ్ - కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **ఖాళీలు:** 10
పోస్టులు: ఎల్‌డిసి 3, సివిలియన్ మోటార్ డ్రైవర్ 2, కుక్ 1, సూపర్‌వైజర్ 3, ఫాటిగ్‌మన్ 1
అర్హత: పోస్టును అనుసరించి మెట్రిక్యులేషన్/ ఇంటర్ ఉత్తీర్ణత + నిమిషానికి 30 పదాల టైపింగ్ వేగం+ ఏడాది అనుభవం ఉండాలి
వయసు: 18 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి
ఎంపిక: రాత పరీక్ష, స్కిల్ టెస్ట్, ఫిజికల్ టెస్ట్, ప్రాక్టికల్ టెస్ట్, టైపింగ్ టెస్ట్ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.50
దరఖాస్తు చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 27
చిరునామా: The Presiding Officer, Civilian Direct Recruitment(Scrutiny of Applications) Board, Junior Command Wing, Army War College, Mhow, Madhya Pradesh - 453441

పప్పు ధాన్యాల ఉత్పత్తిలో భారతదేశ స్థానం?



సందీప్ కంభంపాటి
సీనియర్ ఫ్యాకల్టీ

భారతదేశ వ్యవసాయ రంగం

1. భారతదేశంలో సుమారు ఎంత శాతం జనాభా వ్యవసాయంపై ఆధారపడి ఉంది?
ఎ) 46 బి) 50 సి) 58 డి) 64
2. స్థూల జాతీయోత్పత్తిలో వ్యవసాయ రంగం వాటా ఎంత శాతం?
ఎ) 14 బి) 15 సి) 16.5 డి) 17.5
3. భారతదేశంలో ఎంత శాతం జనాభా పేదరికంలో ఉంది?
ఎ) 24 బి) 25 సి) 26 డి) 27
4. ఒక దేశ అభివృద్ధికి సరైన నిర్వచనం దేనితో తెలుస్తుంది?
ఎ) వ్యవసాయ రంగం బి) రవాణా రంగం
సి) స్థూల ఉత్పత్తి రంగం డి) తలసరి ఆదాయం
5. భారత ఆర్థిక వ్యవస్థ ఎక్కువగా దేనిపై ఆధారపడి ఉంది?
ఎ) తయారీ రంగం బి) కార్పొరేట్ రంగం
సి) ప్రభుత్వ రంగం డి) వ్యవసాయ రంగం
6. 'ఆపరేషన్ ఫ్లడ్'కు పితామహుడు?
ఎ) నార్మన్ బోర్లాగ్ బి) ఎం.ఎస్. స్వామినాథన్
సి) డా. వర్గీస్ కురియన్ డి) విలియం గాండీ
7. భారతదేశంలో నూనె గింజల ఉత్పత్తి పెరగడానికి కారణం
ఎ) వైట్ రెవల్యూషన్ బి) ఎల్లో రెవల్యూషన్
సి) గ్రీన్ రెవల్యూషన్ డి) బ్రౌన్ రెవల్యూషన్
8. భారతదేశంలో అత్యధికంగా తేయాకును ఉత్పత్తి చేసే రాష్ట్రం?
ఎ) ఆంధ్రప్రదేశ్ బి) సిక్కిం
సి) అసోం డి) పశ్చిమ బెంగాల్
9. జాతీయ వ్యవసాయ బీమా పథకం ఎప్పటినుంచి అమల్లోకి వచ్చింది?
ఎ) 1997 అక్టోబరు బి) 1998 అక్టోబరు
సి) 1999 అక్టోబరు డి) 2000 అక్టోబరు
10. కింది వాటిలో ఖరీఫ్ పంట కానిది?
ఎ) జొన్న బి) మొక్క జొన్న
సి) వేరుశనగ డి) గోధుమ
11. కిందివాటిలో భారత జాతీయ ఆదాయాన్ని మదించే సంస్థ?
ఎ) ప్రణాళికా సంఘం
బి) జాతీయ డేటా సెంటర్
సి) జాతీయ గణాంక సంస్థ
డి) ఏదీకాదు
12. నేషనల్ శాంపిల్ సర్వే సంస్థను ఎప్పుడు ప్రారంభించారు?
ఎ) 1947 బి) 1948
సి) 1949 డి) 1950
13. దేశంలో అత్యధికంగా రబ్బరును ఉత్పత్తి చేసే రాష్ట్రం?
ఎ) పశ్చిమ బెంగాల్ బి) గుజరాత్
సి) ఉత్తరప్రదేశ్ డి) కేరళ
14. 'ద ఫ్యూచర్ ఆఫ్ ఇండియా' గ్రంథ రచయిత?
ఎ) అమర్త్యసేన్ బి) బిమల్ జలాన్
సి) అభిషేక్ నాయర్ డి) చేతన్ భగత్
15. కుద్రేముఖ్ ఇనుప ఖనిజ ఫీల్డ్ ఏ రాష్ట్రంలో ఉంది?
ఎ) కేరళ బి) తమిళనాడు
సి) గుజరాత్ డి) కర్ణాటక
16. కూరగాయల ఉత్పత్తిలో భారతదేశ స్థానం?
ఎ) మొదటి బి) రెండు 3) మూడు 4) నాలుగు

జనరల్ స్టడీస్ - ఇండియన్ ఎకానమీ



17. పప్పు ధాన్యాల ఉత్పత్తిలో భారతదేశ స్థానం?
ఎ) మొదటి బి) రెండు
సి) మూడు డి) నాలుగు
18. నాబార్డ్‌ను ఎప్పుడు స్థాపించారు?
ఎ) 1980 బి) 1981 సి) 1982 డి) 1983
19. హరిత విప్లవం ఎప్పుడు ప్రారంభమైంది?
ఎ) 1964 - 65 బి) 1965 - 66
సి) 1966 -67 డి) 1967 - 68
20. ప్రధాన మంత్రి గ్రామోద్యమ యోజన ఎప్పుడు ప్రారంభమైంది?
ఎ) 1999 బి) 2000 సి) 2001 డి) 2002
21. కింది వారిలో నేషనల్ ఫుడ్ సెక్యూరిటీ చట్టాన్ని ఎవరు ప్రకటించారు?
ఎ) ప్రణబ్ ముఖర్జీ బి) మన్మోహన్ సింగ్
సి) చిదంబరం డి) అరుణ్ జైట్లీ
22. ప్రభుత్వ కిసాన్ క్రెడిట్ కార్డ్ పథకాన్ని ఎప్పుడు ప్రారంభించారు?
ఎ) 1953 ఏప్రిల్ బి) 1998 ఆగస్టు
సి) 1991 జూలై డి) 1995 నవంబరు
23. కిసాన్ కాల్ సెంటర్లను ఎప్పుడు ప్రారంభించారు?
ఎ) 2000 జూలై బి) 2002 మార్చి
సి) 2004 మార్చి డి) 2004 జనవరి
24. మైక్రో ఇరిగేషన్ పథకాన్ని ఎప్పుడు ప్రారంభించారు?
ఎ) 2002 మార్చి బి) 2004 మార్చి
సి) 2004 జనవరి డి) 2006 జనవరి
25. 2013- 14 లెక్కల ప్రకారం అత్యధికంగా ఆహార ధాన్యాలను ఉత్పత్తి చేసిన రాష్ట్రం?
ఎ) మధ్యప్రదేశ్ బి) పంజాబ్
సి) ఉత్తరప్రదేశ్ డి) మహారాష్ట్ర
26. 2010 లెక్కల ప్రకారం భారతదేశంలో చెరువుల ద్వారా అత్యధిక భూమి సాగులో ఉన్న రాష్ట్రం?
ఎ) ఆంధ్రప్రదేశ్ బి) కర్ణాటక
సి) తమిళనాడు డి) ఉత్తరప్రదేశ్
27. జాతీయ ఆహార భద్రత పథకాన్ని ఏ కాలంలో ప్రారంభించారు?
ఎ) తొమ్మిదో పంచవర్ష ప్రణాళిక మధ్యలో
బి) పదో పంచవర్ష ప్రణాళిక చివరలో
సి) పదకొండో పంచవర్ష ప్రణాళిక మధ్యలో
డి) పదకొండో పంచవర్ష ప్రణాళిక చివరలో
28. 'రాష్ట్రీయ కృషి వికాస్ యోజన'ను ప్రకటించినవారు?
ఎ) నరేంద్రమోది బి) మన్మోహన్ సింగ్
సి) ఎ.బి. వాజపేయి డి) ఐ.కె. గుజ్రాల్
29. భారత్‌లో జనపనార సాగు, ఏ నదీ పరీవాహక ప్రాంతంలో ఎక్కువగా కేంద్రీకృతమైంది?
ఎ) గంగ బి) మహానది
సి) బ్రహ్మపుత్ర డి) గోదావరి
30. భారత్‌లో అతి పొడవైన సేద్య కాలువ?
ఎ) బకింగ్ హం బి) సర్‌వాంద్
సి) ఇందిరాగాంధీ డి) సట్లెజ్ - యమున
31. అత్యధికంగా పత్తిని ఉత్పత్తి చేసే రాష్ట్రం?
ఎ) మహారాష్ట్ర బి) మధ్యప్రదేశ్
సి) ఆంధ్రప్రదేశ్ డి) గుజరాత్
32. రబీ, ఖరీఫ్‌లే కాక వ్యవసాయ రంగంలోని మరో కాలం?
ఎ) జమాద్ బి) బరేసాతి సి) షరద్ డి) ఝుం
33. నేలకు ఎక్కువ నత్రజనిని అందించాలంటే ఏ పంటను పండించాలి?
ఎ) గోధుమ బి) ఆవాలు
సి) పొద్దు తిరుగుడు డి) చిరుధాన్యాలు
34. కింది వాటిలో ఏ పంటకు నల్ల రేగడి భూమి ఎక్కువగా అనుకూలించదు?
ఎ) పత్తి బి) గోధుమ
సి) వేరుశనగ డి) బంగాళదుంప
35. కింది వాటిలో వాణిజ్య పంట ఏది?
ఎ) వరి బి) గోధుమ
సి) చెరకు డి) జొన్నలు
36. కేరళలో ఎక్కువగా వినియోగించే వరి వంగడాన్ని ఉప్పునేలలో కూడా సాగుచేయవచ్చు. అయితే దాని పేరు?
ఎ) నీవారా బి) పొక్కలి సి) పొన్ని డి) సాంబ
37. పర్వత ప్రాంతాల్లో దేనిని ఎక్కువగా పండిస్తారు?
ఎ) వరి బి) తేయాకు
సి) వేరుశనగ డి) బంగాళదుంప
38. భారత్‌లో ఎక్కువగా ఉత్పత్తయ్యే కాఫీ రకం?
ఎ) ఓల్డ్ చిక్స్ బి) కూర్గే
సి) అరబిక్ డి) కెంట్స్
39. కేంద్రీయ వరి పరిశోధన సంస్థ ఎక్కడ ఉంది?
ఎ) బెంగళూరు బి) కాన్పూరు
సి) కోయంబత్తూరు డి) కటక్
40. ఏ పంచవర్ష ప్రణాళిక కాలంలో వ్యవసాయ రంగంలో రుణాత్మక వృద్ధి నమోదయింది?
ఎ) మూడో బి) రెండో
సి) ఏడో డి) తొమ్మిదో

సమాధానాలు

			19) సి	27) డి	35) సి
			20) బి	28) బి	36) బి
1) సి	7) బి	13) డి	21) ఎ	29) ఎ	37) బి
2) డి	8) సి	14) బి	22) బి	30) సి	38) సి
3) సి	9) సి	15) డి	23) డి	31) డి	39) డి
4) డి	10) డి	16) బి	24) డి	32) ఎ	40) ఎ
5) డి	11) సి	17) ఎ	25) సి	33) డి	
6) సి	12) డి	18) సి	26) సి	34) సి	

ఉద్యోగాలు

గెయిల్ ఇండియా

గెయిల్ ఇండియా లిమిటెడ్ - కింది విభాగాల్లో **ఎస్ 3 & ఎస్ 5** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 151
విభాగాలు: ఎలక్ట్రికల్, ఫైనాన్స్ & అకౌంట్స్, ఇన్‌స్ట్రుమెంటేషన్, లేబొరేటరీ, మార్కెటింగ్, అఫిషియల్ లాంగ్వేజ్, స్టోర్స్ & పర్చేజ్
పూర్తి సమాచారం కోసం వెబ్‌సైట్ చూడవచ్చు.
దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 15
వెబ్‌సైట్: www.gailonline.com

ఇండియన్ ఎయిర్ ఫోర్స్

ఇండియన్ ఎయిర్ ఫోర్స్ (ఐఎఎఫ్)- **సూపరింటెండెంట్, స్టోర్ కీపర్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 95
పోస్టులు - ఖాళీలు: స్టోర్ సూపరింటెండెంట్ 55, స్టోర్ కీపర్ 40
అర్హత: సూపరింటెండెంట్‌కు డిగ్రీ పూర్తిచేసి ఉండాలి. స్టోర్ కీపర్ పోస్టుకు ఇంటర్ ఉత్తీర్ణులై ఉండాలి. రెండు పోస్టులకు స్టోర్ అకౌంట్స్ మెయింటైన్ చేయడంలో అనుభవం ఉండాలి.
వయసు: 18 నుంచి 25 ఏళ్ల మధ్య ఉండాలి
ఎంపిక: రాత పరీక్ష, స్కిల్ టెస్ట్, ప్రాక్టికల్ టెస్ట్ ఆధారంగా
పరీక్ష కేంద్రం: ఢిల్లీ
ఆర్డినరీ పోస్టు ద్వారా దరఖాస్తు చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 9
చిరునామా: Director PC(AHC), Air Head quarter, J Block, New Delhi - 110106
వెబ్‌సైట్: www.indianforce.nic.in

ఎఎహెచ్‌సి

అగ్రికల్చర్ & హార్టికల్చర్ కార్పొరేషన్- కింది పోస్టుల భర్తీకోసం దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 1600
పోస్టులు: డిస్ట్రిక్ట్ ఆఫీసర్(డేటా కలెక్షన్) 1182, డిస్ట్రిక్ట్ మేనేజర్ 197, ఎంఐఎస్ ఆఫీసర్ 197, ఏరియా మేనేజర్ 20, స్టేట్ హెడ్ 4
అర్హత: డిగ్రీ/ పీజీ ఉత్తీర్ణులై ఉండాలి
ఎంపిక: పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.700
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 2
వెబ్‌సైట్: www.aahc.org.in

వెస్ట్రన్ కోల్‌ఫీల్డ్ లిమిటెడ్

వెస్ట్రన్ కోల్‌ఫీల్డ్ లిమిటెడ్- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
మొత్తం ఖాళీలు: 657
పోస్టులు - ఖాళీలు: మైనింగ్ సిర్దార్ 298, స్టాఫ్ నర్స్ 64, టెక్నీషియన్(రేడియోగ్రాఫర్ 1, పాథలాజికల్ 9, రిఫ్రాక్షన్/ ఆప్టోమెట్రీ 1), ఆడియొమెట్రీ టెక్నీషియన్ 4, జూనియర్ టెక్నీషియన్ (ఇసిజి/ ఇఇజి) 4, ఫార్మసిస్ట్ ట్రైనీ 2, ఓవర్సీర్ (సివిల్) 4, జూనియర్ టెక్నీషియన్ ఇన్‌స్పెక్టర్/ జూనియర్ కెమిస్ట్ 48, జూనియర్ డేటా ఎంట్రీ ఆపరేటర్ 32, ట్రాన్స్‌లేటర్ ట్రైనీ 9, క్లర్క్ 139, స్టోర్ ఇష్యూ క్లర్క్ 31, అసిస్టెంట్ లోడింగ్ క్లర్క్ 11
అర్హత: పోస్టును అనుసరించి సంబంధిత విభాగంలో డిప్లొమా/ ఇంటర్/ మెట్రిక్యులేషన్/ డిగ్రీ పాసై ఉండాలి
ఎంపిక: రాత పరీక్ష, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 30
వెబ్‌సైట్: www.westerncoal.nic.in

ఐఐఎం

విశాఖపట్నంలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (ఐఐఎం)- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
పోస్టులు: అకౌంటెంట్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్(జనరల్ అడ్మినిస్ట్రేషన్), జూనియర్ ఇంజనీర్, సీనియర్ లైబ్రరీ& ఇన్ఫో అసిస్టెంట్, స్టోర్ అండ్ పర్చేజ్ ఆఫీసర్
వెబ్‌సైట్: www.iimv.ac.in/careers

ఐజీఎన్‌టీయు

ఇందిరాగాంధీ నేషనల్ ట్రైబల్ యూనివర్సిటీ (ఐజీఎన్‌టీయు)- ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
క్యాంపస్‌లు: అమర్‌కంటక్ క్యాంపస్ (యోగా డిపార్ట్‌మెంట్, కృషి విజ్ఞాన్ కేంద్ర ఐసిఎఆర్ ప్రాజెక్ట్, మోడల్ ట్రైబల్ స్కూల్), రీజనల్ క్యాంపస్ (మణిపూర్)(డిపార్ట్‌మెంట్ ఆఫ్ సోషియాలజీ, సోషల్ ఆంత్రపాలజీ, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్)
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 11
వెబ్‌సైట్: www.igntu.ac.in/recruitment.htm

ఇసిఐఎల్

ఎలక్ట్రానిక్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (ఇసిఐఎల్) - కింది పోస్టుల భర్తీకోసం దరఖాస్తులు కోరుతోంది
పోస్టులు: ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్(న్యూక్లియర్), జనరల్ మేనేజర్(ఆర్&డి), డిప్యూటీ జనరల్ మేనేజర్(కంపెనీ సెక్రటరీ), పర్చేజ్ మేనేజర్, సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్, అకౌంట్స్ ఆఫీసర్, పర్సనల్ ఆఫీసర్
వెబ్‌సైట్: http://careers.ecil.co.in

రైట్స్ లిమిటెడ్

రైట్స్ లిమిటెడ్ - కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
పోస్టులు: అడిషనల్ జనరల్ మేనేజర్ (సివిల్) 2, జాయింట్ జనరల్ మేనేజర్(సివిల్ 2, ఇ&ఎం ఎక్స్‌పర్ట్ 2), మేనేజర్(సోషియాలజీ, సోషల్ వర్క్) 1, అసిస్టెంట్ మేనేజర్(ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీరింగ్ 2, సోషియాలజీ / సోషల్ వర్క్ 2, ట్రాన్స్‌పోర్ట్ ప్లానింగ్ 4), సీనియర్ డిప్యూటీ జనరల్ మేనేజర్ (సివిల్) 1, డిప్యూటీ జనరల్ మేనేజర్(సివిల్) 1
పూర్తి వివరాలకు ఆగస్టు 26 నాటి ఎంప్లాయిమెంట్ న్యూస్ చూడవచ్చు
వెబ్‌సైట్: www.rites.com

రాజన్న సన్నిధిలో భక్తుల రద్దీ



ఆలయ ఆవరణలో భక్తుల సందడి



స్వామివారి దర్శనానికి క్యూలో భక్తులు



మొక్కు చెల్లించుకుంటున్న వధూవరులు

వేములవాడ: వేములవాడ రాజరాజేశ్వర స్వామివారి ఆలయంలో భక్తుల రద్దీ కొనసాగుతోంది. శ్రావణ మాసం సందర్భంగా బుధవారం భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. భక్తులు సంఖ్య పెరగడంతో ఆలయ అధికారులు లఘుదర్శనం అమలు చేశారు. అనేక మంది రాజన్నకు అత్యంతప్రీతిపాత్రమైన కోడె మొక్కును చెల్లించుకున్నారు. భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు.

● నృసింహుని సన్నిధిలో ఎస్పీ దంపతుల పూజలు



ఎస్పీకి ప్రసాదం అందజేస్తున్న ఆలయ చైర్మన్

జగిత్యాల టౌన్(ధర్మపురి): ధర్మపురి లక్ష్మీనృసింహస్వామి సన్నిధిలో బుధవారం ఎస్పీ అనంతశర్మ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారులు ఎస్పీ దంపతులకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా దేవస్థానం చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి ఎస్పీ దంపతులకు స్వామివారి శేషవస్త్రం, ప్రసాదం అంద జేశారు. కార్యక్రమంలో ధర్మకర్త అక్కినపెల్లి సునీల్ కుమార్, ఇందారపు రామయ్య, సీఐ శ్రీనివాస్, ఎస్సై రామకృష్ణ, అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన సేవల కోసమే తనిఖీలు



వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న కలెక్టర్ శరత్

ఆంధ్రజ్యోతి, జగిత్యాల: ప్రజలకు మెరుగైన సేవలందించడానికి ప్రతీ బుధవారం గ్రామాల్లో ప్రభుత్వ సంస్థల తనిఖీ చేపడుతున్నట్లు కలెక్టర్ డాక్టర్ శరత్ అన్నారు. బుధవారం కార్యాలయంలో నిర్వహించిన వీడియోకాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. తహసీల్దార్, మండల పరిషత్ అభివృద్ధి అదికారి, మండల ప్రత్యేకాధికారి బృందంగా ఏర్పడాలని, గ్రామాల్లోని ప్రభుత్వ కార్యాలయాలు, ఆరోగ్య కేంద్రాలు, అంగన్‌వాడీ కేంద్రాలు, పెట్రోల్ బంక్‌లు, చౌక. దరల దుకాణాలు తనిఖీ చేసి నివేదిక సమర్పించాలని ఆదేశించారు. గుర్తించిన సమస్యలపై సంబంధిత అధికారులకు భాగస్వాములను చేసి పరిష్కరించాలన్నారు. మండల ప్రత్యేక అధికారి గుర్తించిన సమస్యలను వాట్సాప్ ద్వారా వెంటనే దృష్టికి తేవాలన్నారు. తనిఖీల సందర్భంలో ప్రజలకు అందుతున్న సేవలు గురించి తెలుసుకోవాలని, సంబంధిత సేవల పెరుగుదలకు చేపట్టాల్సిన విషయాల గురించి చర్చించాలని సూచించారు. గుంతలు తీయడం, మొక్కలు నాటడం నిరంతర ప్రక్రియగా కొనసాగించాలన్నారు. ఒకటి రెండు రోజుల్లో వర్షాలు పడనున్నాయని, పెద్ద ఎత్తున మొక్కలు నాటాలని అన్నారు. రైస్‌మిల్లర్ల అసోసియేషన్ మున్సిపాలి టీలకు ట్రీగార్డ్‌లు పంపిణీ చేసేందుకు ముందు కొచ్చినట్లు చెప్పారు. మున్సిపాలిటీల్లో స్మృతి వనాల ఏర్పాటుకు చర్యలు వేగవంతం చేయాలన్నారు. డంపింగ్ యార్డ్ వైకుంఠదామాల పనులు పూర్తి స్థాయిలో చేపట్టాలన్నారు. ఎక్కడ వర్షం పడితే అక్కడ మొక్కలు నాటాలన్నారు. నాటిన మొక్కల సంరక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. గ్రామపంచాయతీ, మండల ప్రత్యేకాధికారులు లక్ష్యం మేరకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ కాన్ఫరెన్స్‌లో ఇన్‌చార్జి జాయింట్ కలెక్టర్ ముషారఫ్ ఫారూఖీ, డీఆర్‌డీవో పీడీ అరుణశ్రీ, జగిత్యాల ఆర్డీవో డాక్టర్ జి.నరేందర్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

గ్రీన్‌డేలో పాల్గొనని అధికారులపై చర్యలు

హరితహారంలో భాగంగా ప్రతీ బుధవారం చేపట్టే గ్రీన్ డేలో పాల్గొనని అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ డాక్టర్ శరత్ ప్రకటనలో స్పష్టం చేశారు. బుధవారం గ్రీన్‌డేలో పాల్గొనని 15మంది గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు, 120 మంది లొకేషన్ బాధ్యులకు తాకీదులు జారీ చేసినట్లు పేర్కొన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతమైతే తీవ్రమైన చర్యలు తీసుకోనున్నట్లు వివరించారు.

● ఆలయ వార్షికోత్సవం కరపత్రాల ఆవిష్కరణ



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న ఆర్డీవో, తదితరులు

జగిత్యాల టౌన్: పట్టణంలోని పురాణిపేట లోకమాత పోచమ్మతల్లి దేవాలయ 55వ వార్షికోత్సవం కరపత్రాలను బుధవారం ఆర్డీవో నరందర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బల్దియా చైర్‌పర్సన్ విజయలక్ష్మి, కమిషనర్ సంపత్ కుమార్, కౌన్సిలర్ గాజుల రాజేందర్, ఆలయ కమిటీ సభ్యులు మనోహర్, మల్లిఖార్జున్, రాజగోపాలచారి, చంద్రప్రకాశ్, విద్యాసాగర్, రాఘవచారి తదితరులు పాల్గొన్నారు.

● కోరుట్లలో నటుడు శివారెడ్డి సందడి



శివారెడ్డిని సన్మానిస్తున్న పాఠశాల నిర్వాహకులు

కోరుట్ల: మిమిక్రి ఆర్టిస్టు, సినీనటుడు శివారెడ్డి, జబర్దస్త్ ఫ్రేమ్ అభి పట్టణంలో బుధవారం సందడి చేశారు. పట్టణంలో జరిగిన ఓ వివాహ కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అదే విధంగా పట్టణంలోని సరస్వతీ శిశుమందిర్‌లో విద్యార్థులతో శివారెడ్డి, అభి కాసేపు ముచ్చటించారు. ఈ సందర్భంగా పాఠశాలకు వచ్చిన శివారెడ్డి, అభిని నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. పలువురు పాఠశాల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.